

19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

శనివారం 10-01-2026 పేజీలు : 21


# తీరప్రాంత గర్వానికి చిహ్నం
# లైట్ హౌస్



➢ తీరప్రాంత విశిష్ట సంప్రదాయాలు దేశానికే గర్వ కారణం
- మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు




2వ పేజీలో




## ఆహ్లాదకర వాతావరణంలో
# విశాఖ ఉత్సవ్

➪ ఎనిమిది ప్రాంతాలలో ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు ➪ 24 నుంచి ఉత్సవాలు ప్రారంభం ➪ తీర సంప్రదాయాలు ప్రతిబింబం ➪ పటిష్ట ఏర్పాట్లు
- ఇన్చార్జి మంత్రి డీబీవీ స్వామి, హెూం మంత్రి అనిత పిలుపు

## విమానం కన్నా
## వందేభారత్ మిన్న..!!



2 లో

# గ్లోబల్ సిటీగా విశాఖ

● డీఆర్సీ సమావేశంలో కీలక చర్చ ● ఎమ్మెల్యేలు,మంత్రులు,ముఖ్య నేతలు, అధికారులు హాజరు ● విశాఖ అభివృద్ధి పై దిశ నిర్దేశం ● అన్ని వ్యాపారల పై నిఘా ఉంచాలి ● నైట్ పోలీస్ పెట్రోలింగ్ పెంచాలి ప్రభుత్వ భవనాలు, ఆస్తుల సంరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి




6వ పేజీలో




3 లో

## పేదల పోరాట
# గర్జన..!

● ఎక్కడ మురికివాడ ఉంటే అక్కడే అభివృద్ధి కావలంటూ ఛలో జీవీఎంసీ
● నగరాభివృద్ధి పేరుతో పేదల నివాసాలపై దాడులు అన్యాయం

## కృష్ణాపురం చెరువు కబ్జా పై ఎట్టకేలకు స్పందన..




● కృష్ణాపురం సర్వేనెంబర్ 1లో మరొక 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసిన కేటుగాళ్లు ● సుమారు 10కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు ● అక్రమదారులపై ఉక్కు పాదం మోపుతున్న తహశీల్దార్ కాకర ఆనందరావు

(వార్త 2వ పేజీలో )

# తీర ప్రాంత గర్వానికి చిహ్నం లైట్ హౌస్..

➢ ఆర్థిక అభివృద్ధికి లైట్ హౌస్ ఉత్సవాలు ఎంతో దోహదపడతాయి ➢ ఈ ఉత్సవాల ద్వారా తీరప్రాంత సంస్కృతికి మరింత ప్రోత్సాహం లభిస్తుంది
➢ ఇది రాష్ట్ర పర్యాటక రంగానికి లభించిన పెద్ద గౌరవం

**విశాఖపట్నం, జనవరి 9, మేజర్‌న్యూస్:** లైట్ హౌస్ ఉత్సవాలు పర్యాటకానికి కొత్త జవజీవాలను అందించడమే కాకుండా, పర్యాటక రంగంలోని భాగస్వాములందరి మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందని భారత గౌరవ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. కేంద్ర జలరవాణా, ఓడరేవుల మంత్రిత్వ శాఖ, లైట్‌హౌస్‌ల డైరెక్టరేట్ జనరల్ సంయుక్తంగా శుక్రవారం సాయంత్రం విశాఖ తీరంలోని ఎంజీఎం పార్కులో నిర్వహించిన లైట్ హౌస్ ఫెస్టివల్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రాంతీయ సాంస్కృతిక ప్రదర్శనలు, కళలు, హస్తకళల మార్కెట్లు, లైట్‌హౌస్‌ల విద్యుత్ దీపాల అలంకరణ వంటి అంశాలను చేర్చడం అభినందనీయం అన్నారు. ఇది స్థానిక తీరప్రాంత సంస్కృతిని ప్రోత్సహిస్తూ ఆర్థిక అభివృద్ధికి కూడా తోడ్పడుతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అద్భుతమైన తీరప్రాంతం ఉందన్నారు. ఇక్కడి విశిష్ట సంప్రదాయాలు దేశానికే గర్వకారణమని, అటువంటి సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పేలా విశాఖపట్నంలో 'లైట్‌హౌస్ ఫెస్టివల్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఇలాంటి ఉత్సవాల ద్వారా లైట్‌హౌస్ పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన కేవలం మూడేళ్ల కిందే పురుడు పోసుకున్నప్పటికీ, చాలా ప్రాచుర్యం పొందిందన్నారు. ఇది మన సముద్ర తీర వారసత్వాన్ని ప్రోత్సహించడమే కాకుండా, పర్యాటక రంగానికి ఊతాన్నిస్తూ, స్థానిక ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతుందన్నారు. రాష్ట్రంలోని 17 లైట్‌హౌస్‌లలో ఇప్పటికే 10 ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత పర్యాటకానికి కొత్త గుర్తింపు లభించిందని చెప్పారు. ఏపీలోని వంటకాలు, ఆచారాలు, జీవనశైలి పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తాయని పేర్కొన్నారు. 2023లో గోవా, 2024లో పూరీ తర్వాత ఈ ప్రతిష్టాత్మక పండుగకు బంగాళాఖాతపు ముఖద్వారమైన విశాఖపట్నం వేదిక కావడం రాష్ట్ర పర్యాటక రంగానికి లభించిన పెద్ద గౌరవమని ఆయన అభివర్ణించారు. దేశవ్యాప్తంగా లైట్‌హౌస్ పర్యాటక కేంద్రాలు 6 నుండి 75కు పెరగడం, సందర్శకుల సంఖ్య 4 లక్షల నుండి 20 లక్షలకు చేరుకోవడం మంచి విషయమన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న మెగా కార్నివాల్, హస్తకళల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని ఆయన అన్నారు.భారతదేశానికి 11,000 కిలోమీటర్లకు పైగా సుదీర్ఘ తీరప్రాంతం ఉందని,ఈ తీరంలో 205 లైట్‌హౌస్‌లు పర్యాటకులకు అద్భుతమైన అనుభూతిని అందించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. కేంద్ర ఓడరేవులు, జలరవాణా మంత్రిత్వ శాఖ, లైట్‌హౌస్‌ల డైరెక్టరేట్ జనరల్ సంయుక్తంగా 75 లైట్‌హౌస్‌లను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పర్యాటకులను పెద్ద సంఖ్యలో ఆకర్షించడానికి ఇక్కడ మ్యూజియంలు, లైట్ అండ్ సౌండ్ షోలు, యాంఫీ థియేటర్లు, కెఫెటేరియాలు వంటి అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. దీని ఫలితాలు దేశవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. లైట్‌హౌస్ పర్యాటక మౌలిక సదుపాయాలు 6 ప్రాంతాల నుండి 75 ప్రాంతాలకు విస్తరించాయి. అదేవిధంగా, సందర్శకుల సంఖ్య 4 లక్షల నుండి 20 లక్షలకు, అంటే ఐదు రెట్లు పెరగడం మంచి విషయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జలరవాణా, ఓడరేవుల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్, ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకర వాతావరణంలో విశాఖ ఉత్సవాలు





**విశాఖపట్నం, జనవరి 9, మేజర్‌న్యూస్:** ఆహ్లాదకర వాతావరణంలో విశాఖ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని జిల్లా ఇన్ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. శుక్రవారం డీఆర్సీ అయిన తర్వాత కలెక్టరేట్ మీటింగు హాలులో అధికారులతో సమావేశమైన ఇన్ఛార్జి మంత్రి ఏర్పాట్లపై సమీక్షించారు. ఇదే సమావేశంలో వర్చ్యువల్ గా భాగస్వామ్యమైన రాష్ట్ర హెూంమంత్రి పలు అంశాలపై సూచనలు చేశారు. వేడుకలను వైభవంగా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. కొన్నేళ్ల తర్వాత పునః ప్రారంభిస్తున్న విశాఖ ఉత్సవాలను సమష్టిగా విజయవంతంగా నిర్వహిద్దామని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో కూడా వేడుకలు కొనసాగేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఇన్ఛార్జి మంత్రి మాట్లాడుతూ ముందఅబశ్రీశ్రీస్తు షెడ్యూల్ ప్రకారం జనవరి 24 నుంచి ఫిబ్రవరి 01వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నాయని ఆయన తెలిపారు. 24, 25వ తేదీల్లో అనకాపల్లి జిల్లాలో, 26 నుంచి 31వ తేదీ వరకు విశాఖలో, ఏఎస్సార్ జిల్లాలో కూడా ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 1న ఆదివారం కావటంతో ప్రత్యేకంగా అరుకులో ఉత్సవాలను కొనసాగించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లు సమన్వయం వహించి పటిష్ఠ చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. విశాఖపట్టణంలో ఎనిమిది ప్రాంతాల్లో ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, ఎటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సూచించారు. భీమిలి, రుషికొండ, సాగర్ నగర్, ఆర్కే బీచ్ ఇతర ప్రధాన ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. ఫుడ్ స్టాళ్లు పెట్టాలని, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పక్కా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ శ్రీభరత్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఇత ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణపురం చెరువు కబ్జా పై ఎట్టకేలకు స్పందన..

• కృష్ణాపురం సర్వేనెంబర్ 1లో మరొక 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసిన కేటుగాళ్లు • సుమారు 10కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు • అక్రమదారులపై ఉక్కు పాదం మోపుతున్న తహశీల్దార్ కాకర ఆనందరావు

**పద్మనాభం, జనవరి 09, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కృష్ణాపురం సర్వేనెంబర్ 1 లో ఉన్నటువంటి సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా జరిగిందని 2025వ సంవత్సరం,నవంబర్ 7వ తేదీన సూర్య దినపత్రికలో పద్మనాభంలో భూబకాసురులు అనేటటువంటి వార్త ప్రచురించడం జరిగిందని, దానిపై స్పందించిన స్థానిక తహసిల్దార్ కాకర ఆనందరావు ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది మొత్తం భూమిని శుక్రవారం స్వాధీన పరుచుకున్నారు. ఈ 6 ఎకరాల భూమితో పాటు, దానికి ఎదురుగా ఉన్నటువంటి సుమారు 5 ఎకరాల మరొక ప్రభుత్వ భూమి లో వేసినటువంటి ఫెన్సింగ్ ను తొలగించి,




ఆ భూమిని కూడా రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు దాడులపై తహసిల్దార్ ను వివరణ కోరగా, ఆయన స్పందిస్తూ ప్రభుత్వ ఆస్తులను ఆక్రమిించిన వ్యక్తులు ఏ స్థాయి వ్యక్తులైనా ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న ఇటువంటి కేటుగాళ్లకు రెవిన్యూ సిబ్బంది సహకరించినట్లయితే, వారిపై తీవ్రమైన చర్యలు తీసుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఇటువంటి భూ దందా చేసే వారికి స్థానికంగా ఉన్న నేతలు ఎవరూ కూడా సహకరించవద్దని తహశీల్దార్ కోరారు. మరీ ముఖ్యంగా గ్రామ స్థాయిలో పనిచేస్తున్న రెవిన్యూ అధికారులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ భూములను పర్యవేక్షించాలని అధికారులను తహశీల్దార్ ఆదేశించారు. అంతేకాకుండా రీ సర్వేలో దళారుల మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దని, ఎవరికి ఏ సందేహం ఉన్న నేరుగా మండల రెవెన్యూ కార్యాలయానికి వచ్చి తనను సంప్రదించవచ్చని మండలంలో ఉన్న ప్రజలందరికీ తెలిపారు.



# విమానం కన్నా వందేభారత్ మిన్న..!!

• సంచలనం రేపుతున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు వ్యాఖ్యలు..!! • భోగాపురం ఎయిర్ పోర్టు విషయంపై తన అభిప్రాయాన్ని స్పష్టం చేసిన ఎమ్మెల్యే • విశాఖ ఎయిర్ పోర్టు మూసివేత పై తను వ్యతిరేకినని వెల్లడి • విశాఖ నుంచి భోగాపురం ఎయిర్పోర్ట్ కి వెళ్లాలంటే చాలా సమయం వెచ్చించాలని స్పష్టీకరణ • విమానాశ్రయం కంటే అదనంగా రెండు వందే భారత్ రైళ్లు వెయ్యాలని విజ్ఞప్తి • ఏ నిర్ణయం తీసుకున్న ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలని సూచన

**జగదాంబ, జనవరి 9, మేజర్‌న్యూస్:** విశాఖ బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తన వ్యాఖ్యలతో కూటమి ప్రభుత్వంలో మంటలు రేకెత్తిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలను బహిరంగంగా ఆయన వ్యతిరేకిస్తు న్నారు.అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న సరే అక్కడ స్థానిక రాజకీయ నేతలు అలాగే స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ముందుగా వెళ్లాల్సిందేనని ఆయన ఖరాఖండిగా చెబుతున్నారు. ఇటీవల ఆయన రుషికొండ ప్యాలెస్ పై కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఋషికొండ ప్యాలెస్ ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగించాలని ఆయన ప్రభుత్వానికి సూచన చేశారు. అయితే ప్రభుత్వం రుషికొండ ప్యాలెస్ ను ఏ విధంగా వినియోగించుకోవాలనే దానిపై ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్యాలెస్ ను ప్రవేట్ హెూటల్స్ యాజమాన్యాలకు అప్పగిస్తే బాగుంటుందని దాని ద్వారా ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుందని ఆ కమిటీ ఒక అభిప్రాయానికి రావడం జరిగింది. ఈ మేరకు ఒక నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి కూడా అందించడం జరిగింది. దీనిపై బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు స్పందిస్తూ ప్రజాధనంతో నిర్మించిన ఆ ప్యాలెస్ ను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉంచాలని సూచించారు.అంతేగాని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం సరికాదని స్పష్టం చేశారు.ఈ ప్యాలెస్ పై ఏ నిర్ణయం తీసుకున్న స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. కూటమి నాయకులలో ఎవరు కూడా ప్రభుత్వ నిర్ణయానికి అభ్యంతరం చెప్పలేదు. కానీ విష్ణు కుమార్ రాజు మాత్రం తన అభిప్రాయాన్ని స్పష్టం చేశారు.అయితే నేడు ఆయన మరో విషయంపై చేసిన తాజా వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. భోగాపురం ఎయిర్పోర్ట్ విషయంలో కూడా ఆయన గట్టిగానే స్పందించారు. విశాఖ నుంచి భోగాపురం వెళ్లడానికి ప్రస్తుతం రెండున్నర గంటల సమయం పడుతుందన్నారు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కు వెళ్ళే కంటే వందే భారత్ లో విజయవాడ చేరుకోవడం సులభమని విశాఖ లో నిర్వహించిన డిఆర్సి సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎయిర్పోర్టు కనెక్టింగ్ రోడ్లు పూర్తివడానికి చాలా సమయం పడుతుందన్నారు. జంతు విశాఖ నుంచి భోగాపురం ఎయిర్పోర్ట్ వెళ్లడానికి చాలా సమయం వెచ్చించవలసి వస్తుందని అన్నారు. విమానాశ్రయం కంటే అదనంగా రెండు వందే భారత్ రైళ్లు నడపడం ఉత్తమమని ఆయన వ్యాఖ్యానించారు. ఇంటర్నేషనల్ భోగాపురం ఎయిర్పోర్ట్ ఏర్పాటు దృష్ట్యా , విశాఖ ఎయిర్పోర్టు మూసివేత చర్యలకు తాను వ్యతిరేకినని విష్ణుకుమార్ రాజు తెలిపారు వైజాగ్ ఎయిర్పోర్ట్ ను యథవిథిగా కొనసాగించాలని కోరారు. విశాఖ ఎయిర్పోర్ట్ మూసివేత పై ప్రజాభిప్రాయం తీసుకోవాలని సూచించారు. ఇప్పుడు విష్ణుకుమార్ రాజు తాజా వ్యాఖ్యలు పై చర్చ జరుగుతుంది. తన అభిప్రాయాన్ని ఏది చెప్పిన సరే సంబంధిత శాఖ మంత్రులకు లేదా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువస్తే బాగుండేది కానీ అలా కాకుండా బహిరంగంగా ప్రభుత్వం చేపడుతున్న కొన్ని కార్యక్రమాలను వ్యతిరేకిస్తూ విష్ణుకుమార్ రాజు చేసే వ్యాఖ్యలు సరికాదు అంటూ కొందరు కూటమి నేతలు చర్చించుకుంటున్నారు. తాను ఏది మాట్లాడినా దానిలో నిజాయితీ ఉంటుందని, ఒక స్పష్టత కనిపిస్తుందని ఆయన తెలియజేయడం జరుగుతుంది.ప్రజలకు ఉపయోగపడే విషయంలో మాత్రం తాను వెనకడుగు వేసే ప్రసక్తి లేదని ఆయన చేసే వ్యాఖ్యలను బట్టి తెలుస్తుంది. రాత్రి భోగాపురం ఎయిర్పోర్ట్ విశాఖ నుంచి వెళ్లడానికి చాలా సమయం పడుతుంది అనేది విషయం వాస్తవమే.కానీ అంతర్జాతీయ విమానాశ్రయానికి కావలసిన స్థలం మాత్రం భోగాపురం ప్రాంతంలో సరిపడా ఉండటంతో అలాగే ఉత్తరాంధ్ర ప్రజలకు అనుకూలంగా ఉండటంతో అక్కడే ఆ ఎయిర్పోర్ట్ నిర్మించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ ఎయిర్ పోర్ట్ పూర్తి అయిన అనంతరం విశాఖ ఎయిర్ పోర్ట్ ను మూసివేయాలనే ఆలోచనను విరమించుకోవాలని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాత్రమే విశాఖ ప్రజలు కూడా చెబుతున్నారు.ఎలా ఉండగా ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయానికైనా కూటమి నాయకులు తప్పకుండా తమ మద్దతు తెలియజేయాల్సిందే,వ్యతిరేకిస్తే అది ప్రతిపక్షలకు ప్రభుత్వాన్ని విమర్శించేందుకు గల అవకాశాలను కల్పిస్తుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నది నిర్విదాంశం.విష్ణు కుమార్ వ్యాఖ్యలు ఇప్పుడు ప్రభుత్వానికి తలనొప్పిగా మారినట్లు ప్రచారం జరుగుతుంది. ఆయన సీనియర్ రాజకీయ నాయకుడే కాదు బిజెపి ఎమ్మెల్యే కూడా. అందుకే కూటమి లో ఉన్న మిగతా టిడిపి, జనసేన పార్టీలు వ్యాఖ్యలను తప్పు పట్టేందుకు వెనకడుగు వేస్తున్నాయి.ఏదైనా ఉంటే పార్టీ అధిష్టానం లేదా ప్రభుత్వం చూసుకుంటుందని భావిస్తూ ఉండటం జరుగుతుంది.ప్రస్తుతం అయితే భోగాపురం ఎయిర్పోర్ట్ విషయంలో అలాగే విశాఖ ఎయిర్పోర్ట్ మూసివేత విషయంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు చేసిన వ్యాఖ్యలు పలు చర్చలకు దారి తీస్తున్న విషయం స్పష్టంగా కనిపిస్తుంది.

# అభివృద్ధి పై కేంద్ర పోర్టులు నౌకయాన జలరవాణా శాఖ కార్యదర్శి సమీక్ష

**విశాఖపట్నం, జనవరి 9, మేజర్‌న్యూస్:** కేంద్ర పోర్టులు, నౌకాయాన జలమార్గాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విజయ కుమార్, శుక్రవారం విశాఖపట్నం పోర్ట్ అథరిటీను సందర్శించి పోర్టు పనితీరును సమీక్షంచారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ అథరిటీ చైర్‌పర్సన్ ఎం. అంగముత్తు, డిప్యూటీ చైర్‌పర్సన్ రోష్ని అపరాంజి కొరాటి, కార్యదర్శికి ఘన స్వాగతం పలికారు. పోర్ట్ సీఐఎస్ఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో కార్యదర్శి కి గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ ఆనర్) సమర్పించింది. పోర్ట్ చైర్‌పర్సన్ పోర్టు కార్యకలాపాలు ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులను కార్యదర్శికి వివరించారు. సమీక్ష సమావేశంలో కార్యదర్శి విజయ కుమార్ పీపీపీ బెర్త్‌ల పనితీరు, కార్గో హ్యాండ్లింగ్, ఆర్థిక స్థితి, రోడ్డు-రైలు కనెక్టివిటీ, మౌలిక వసతుల ప్రాజెక్టులు, బెర్త్‌ల ఆధునీకరణ మరియు యాంత్రీకరణ, ఫ్లైఓవర్ ల అభివృద్ధి, ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ, గ్రీన్ పోర్ట్ కార్యక్రమాలు తదితర ముఖ్య అంశాలపై సమీక్షంచారు.అనంతరం ఆయన విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ ను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన కంటైనర్ స్కానింగ్ సౌకర్యం పనితీరును పరిశీలించారు.సరుకు రవాణాలో ఇతర పోర్టుల నుంచి ఉన్న తీవ్ర పోటీ పరిస్థితుల మధ్యౌసవాళ్లను సమర్థవంతంగా



ఎదుర్కొంటూ పోర్టు అభివృద్ధి కోసం చేస్తున్న కృషి పట్ల పోర్ట్ చైర్ పర్సన్ మరియు టీమ్ ను కార్యదర్శి అభినందించారు. భవిష్యత్తులో కార్గో నిర్వహణ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అన్ని స్థాయిల్లో సమర్థవంతమైన ప్రణాళిక అవసరమని ఆయన సూచించారు. ప్రతి ఉద్యోగి క్రమశిక్షణను అలవరుచుకొని, సంస్థతో పాటు దేశాభివృద్ధికి తన వంతు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్‌పర్సన్ మరియు పాటు విభాగాధిపతులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి



**ఆరిలోవ, జనవరి 9, మేజర్‌న్యూస్:** స్కిల్ డెవలప్మెంట్ రోడ్ లో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్సై వై. కృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం.. శుక్రవారం ఉదయం మజ్జి రామారావు(66)అనే వ్యక్తి మార్నింగ్ వాకింగ్ నిమిత్తము స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వైపు వెళుతుండగా వాకింగ్ అనంతరం తిరిగి వచ్చి సమయంలో ఏపీ 39 టీ జెడ్ 4402 జీవీఎంసీ వ్యాన్ డ్రైవర్ తూర్పాటి మురళి వాహనాన్ని అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపి మజ్జి రామారావును ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రామారావు తలకు బలమైన గాయం అవడంతో చెవి నుంచి ముక్కు నుంచి రక్తస్రావం జరిగింది. గాయపడిన అతన్ని విమ్స్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతిని7 భార్య మజ్జి రమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్కు తరలించారు. ఆరిలోవ సీఐ. హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేదల పోరాట గర్జన..!

- 25 ఏళ్లుగా మురికివాడల ప్రజలు పోరాటం చేస్తున్న పట్టించుకునే ప్రభుత్వాలు లేవు
- గళం విప్పిన పిఓడబ్ల్యూ



**ఆశీల మెట్ట, జనవరి 9, మేజర్‌న్యూస్:** మురికివాడల్లో నివసిస్తున్న వేలాది పేదలు గళమెత్తారు. "ఎక్కడ మేము జీవిస్తున్నామో అక్కడే అభివృద్ధి చేయాలి..నివాస హక్కు మా ప్రాథమిక హక్కు" అంటూ విశాఖ లో మురికివాడల ప్రజలు కదంతొక్కారు. నివాస హక్కుల పోరాట దినం జనవరి 9 సందర్భంగా మురికివాడ నివాసుల సంక్షమ సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఛలో జీవీఎంసీ కార్యక్రమం ఉద్ధృతంగా నిర్వహించారు. డిఆర్ఎం కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం మహాధర్నాకు దిగారు. ఈ కార్యక్రమానికి మురికివాడల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. పేదలపై వివక్ష తగదు.. పాలకులు, అధికారుల నిర్లక్ష్యం నశించాలి అంటూ నినాదాలు మార్మోగాయి. అరుణోదయ కళాకారులు కళా ప్రదర్శనలతో ర్యాలీకి ముందుండి ప్రజలను చైతన్యపరిచారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే సహచరురాలు ఫాతిమా బీబీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లీడర్ పత్రిక ఎడిటర్ వి.వి. రమణమూర్తి మాట్లాడుతూ నగరాభివృద్ధిలో పేదల పాత్ర కీలకమని పేర్కొన్నారు.మురికివాడల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు నివసిస్తున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం లేదని విమర్శించారు.ధర్నాను ఉద్దేశించి పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం. లక్ష్మి మాట్లాడుతూ మురికివాడ అభివృద్ధి చట్టం--1956 ప్రకారం వాడలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కడి వారికి అక్కడే పట్టాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. 2012లో పేదలు పెద్ద ఎత్తున పోరాడి నివాస హక్కులు సాధించుకున్నారని గుర్తు చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే మరో జనవరి 9 నాటి ఘటనలు పునరావృతమవుతాయని హెచ్చరించారు.మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు ఎం. శరత్ మాట్లాడుతూ పేదల నివాస భూములను లాగేసుకునే కుట్రలో భాగంగానే తరలింపు చర్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు.న్యాయవాది గిరిధర్



మాట్లాడుతూ నగరాభివృద్ధిలో పేదల అభివృద్ధి లేకపోవడం దారుణమన్నారు. రోడ్లు, మంచినీరు, కాలువలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా మురికివాడలను స్లమ్స్‌గా ఎందుకు నోటిఫై చేయడం లేదని ప్రశ్నించారు. భీమ్ సేన వార్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వసంత రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మురికివాడల ప్రజల్లో ఎక్కువ మంది దళిత, బహుజనులేనని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం వారికి కనీస సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు దాటినా ఇప్పటికీ నివాస హక్కు లేకపోవడం సిగ్గుచేటన్నారు. పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు టీ. శ్రీరామ్మూర్తి నివాస హక్కును ప్రాథమిక హక్కుగా




గుర్తించాలని డిమాండ్ చేశారు. పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ జీవీఎంసీ అధికారులు అవినీతిలో కూరుకుపోయి కబ్జాదారులతో కుమ్మక్కై పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల ఇళ్ల స్థలాల హామీ ఏమైందని ప్రశ్నించారు.దళిత విముక్తి రాష్ట్ర కన్వీనర్ సుర్ల వెంకటరమణ మాట్లాడుతూ 25 ఏళ్లుగా మురికివాడల ప్రజలు పోరాడుతున్నా నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉందన్నారు. భారీగా ఛలో జీవీఎంసీ కార్యక్రమం జరిగినప్పటికీ కమిషనర్ అందుబాటులో లేకపోవడం దారుణమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, మురికివాడ నివాసుల సంక్షమ సంఘం పూర్వ అధ్యక్షుడు కె. రవి, న్యూడెమోక్రసీ నాయకుడు వై. కొండయ్య, న్యాయవాదులు పల్లేటి అప్పారావు, కె. పద్మతో పాటు అనేక ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఆర్.సి. నెం: 6/2023, తే 07-01-2026 ది, గ్రామ పంచాయితీ కార్యాలయము, అమీనాసాహేబ్ పేట.

## బహిరంగ వేలములు మరియు టెండర్లు నోటీసు

అనకాపల్లి జిల్లా, కశింకోట మండలము, అమీనాసాహేబ్ పేట, గ్రామపంచాయితీ గొబ్బూరు పాలెం చెరువులో 2025-26, 2026-27, 2027-28 సంవత్సరము వరకు చేపల పెంపకము కొరకు బహిరంగ వేలములు తే 12.01.2026 ది. ఉదయం 11 గంటలకు అమీనాసాహేబ్ పేట, గ్రామపంచాయితీ కార్యాలయం నందు ఈ దిగువ సంతకము దారునిచే శ్రీ డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కశింకోట వారి సమక్షమున నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొను వారు ఈ దిగువ తెల్పిన ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెను. వేలం పాటకు సంభందించి ఇతర వివరములు ఆఫీసు పనివేలల యందు తెలుసుకొనవలెను.

| వ నెం. | పాట వివరములు | 2025-26, 2026-27, 2027-28 సం. నకు ధరావత్తులు రూ. లలో |
|---|---|---|
| 1. | గొబ్బూరు పాలెం చెరువులో 2025-26, 2026-27, 2027-28 సంవత్సరము వరకు చేపల పెంపకము కొరకు | రూ. 1000 /- |

NOTE: వేలం వాయిదా వేయుఅధికారము దిగువ సంతకము దారునకు కలదు. బహిరంగ వేలము గ్రామ పంచాయితీ ఆమోదమునకు లోబడి ఖాయపరచబడును.

సం/- యన్. సత్యారావు
పంచాయితీ కార్యదర్శి
అమీనాసాహేబ్ పేట, గ్రామ పంచాయితీ
కశింకోట మండలం, అనకాపల్లి జిల్లా.

ఆర్.సి. నెం: 2/2024, తే 07-01-2025ది, గ్రామ పంచాయితీ కార్యాలయము, తాళ్లపాలెం.

## బహిరంగ వేలం నోటీసు

అనకాపల్లి జిల్లా, కశింకోట మండలము, తాళ్లపాలెం గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న కోనేరు లో 2025-26, 2026-27, 2027-28 సంవత్సరము వరకు చేపల పెంపకము కొరకు బహిరంగ వేలములు తే 13-01-2026 ది. ఉదయం 11 గంటలకు తాళ్లపాలెం గ్రామపంచాయితీ కార్యాలయం నందు ఈ దిగువ సంతకము దారునిచే శ్రీ డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కశింకోట వారి సమక్షమున నిర్వహించ బడును. వేలం పాటలో పాల్గొను వారు ఈ దిగువ తెల్పిన ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెను. వేలం పాటకు సంభందించి ఇతర వివరములు ఆఫీసు పనివేలల యందు తెలుసుకొనవలెను.

| వ నెం. | పాట వివరములు | 2025-26, 2026-27, 2027-28 సం. నకు ధరావత్తులు రూ. లలో |
|---|---|---|
| 1. | తాళ్లపాలెం గ్రామ పంచాయితీ పరిధి కోనేరు లో 2025-26, 2026-27, 2027-28 సంవత్సరము వరకు చేపల పెంపకము కొరకు | రూ. 1000 /- |

NOTE: వేలం వాయిదా వేయుఅధికారము దిగువ సంతకము దారునకు కలదు. బహిరంగ వేలము గ్రామ పంచాయితీ ఆమోదమునకు లోబడి ఖాయపరచ బడును.

సం/- యన్. సత్యారావు
పంచాయితీ కార్యదర్శి
తాళ్లపాలెం, గ్రామ పంచాయితీ
కశింకోట మండలం, అనకాపల్లి జిల్లా.




## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



**విజయనగరం కార్పొరేషన్ జనవరి 9: మేజర్ న్యూస్ :** పౌర సేవలను మరింత మెరుగుపరిచి సచివాలయాల ఔన్నత్యాన్ని పెంచే దిశగా కృషి చేయాలని సచివాలయ కార్యదర్శులకు నగర పాలక సంస్థ కమిషనర్ కిల్లాన అప్పలరాజు ఆదేశించారు. శుక్రవారం 43,44 నెంబర్ల సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, మూమెంట్ రిజిస్టర్ లను, హాజరు పట్టికలను పరిశీలించారు. కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర సేవలను మెరుగుపరచడంతో పాటు, ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే దిశగా కృషి చేయాలని చెప్పారు.

## ఎంజీఎన్ఆర్జిఎస్ పనుల పరిశీలించిన ఎంపీడీవో రామకృష్ణ



**బాడంగి, జనవరి 9, మేజర్ న్యూస్ :** ఎంజీఎన్ఆర్జిఎస్ పనులలో భాగంగా పిన్నవలస గ్రామపంచాయతీ పరిధిలో పాత విమానాశ్రయం రన్వే చివర నుంచి పిన్నవలస పొలాల వరకు గత నాలుగు వారాలుగా జరుగుతున్న మట్టి రోడ్డు నిర్మాణ పనులను ఎంపీడీఓ ఎస్. రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు. ఈ పనిలో మొత్తం 75 మంది వేతనదారులుకు గాను, 48 మంది వేతనదారులు పాల్గొన్నారు. మరో రెండు నుంచి మూడు వారాల్లో రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేతనదారులతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు. ప్రతి వేతనదారుడికి రోజుకు రూ.307 వేతనం అందేలా మెజర్‌మెంట్ తీసుకొని పనులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

### సంక్రాంతి సందర్భంగా ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేపట్టిన

## కఠిన చర్యలు తప్పవు : పట్టణ ఎస్ఐ రమేష్



**బొబ్బిలి, జనవరి 09, మేజర్ న్యూస్ :** ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం,సంక్రాంతి పండుగను పురస్కరించుకొని,ఎవరైనా చట్ట వ్యతిరేకంగా పేకాట క్లబ్బులను నిర్వహించినా, కోళ్ల పందాలు మరియు పొట్టేళ్ల పందాలు నిర్వహించినా, ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా,వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొని,వారిపై రౌడీ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని,బొబ్బిలి టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ రమేష్ కుమార్ హెచ్చరించడం జరిగింది. మంచి వాతావరణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు జరుపుకోవాలని ప్రజలందరికీ సూచించారు. పండగ సమయంలో పోలీస్ వారి ప్రత్యేక నిఘా ఉంటుందని తెలియజేశారు. ఈ మేరకు ప్రజలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంజనీరింగ్ హార్మోని ట్రస్టు సహకారంతో లైబ్రరీ ప్రారంభం



**బాడంగి, జనవరి9, మేజర్ న్యూస్ :** కాకినాడకు చెందిన ఇంజనీరింగ్ హార్మోని ట్రస్టు సహకారంతో, లెర్న్ అండ్ హెల్ప్ కిడ్స్ వారి సౌజన్యంతో పదివేల రూపాయల విలువ గల పుస్తకాలను శుక్రవారంగజరాయినివలస హైస్కూల్ లైబ్రరీకి అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బొబ్బిలి డీఎస్పీభవ్య రెడ్డి హాజరై లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ భవ్య రెడ్డి మాట్లాడుతూ, పిల్లలు చిన్ననాటి నుంచే పుస్తకాలు చదవడం అలవర్చుకుంటే జ్ఞానం పెరుగుతుందని, నిరంతరం విద్యార్థులు పఠనాన్ని అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ, రోటరీ క్లబ్ చైర్మన్ జేసిరాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ భవనం కూల్చివేత

**– అర్ధరాత్రి సమయంలో దుండగుల పనేనంటున్న గ్రామస్తులు – కూల్చివేత ప్రాంతాన్ని పరిశీలించిన ఆర్ఐ**





**పూసపాటిరేగ, జనవరి 9, మేజర్ న్యూస్ :** భూముల రేట్లకు రెక్కలు రావడంతో భూ బకాసురులు ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనాలను కూడా కూల్చివేసి భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారు. అందులో భాగంగా కోదాడ గ్రామం నడిబొట్టున ఉన్న ప్రభుత్వ నిధులతో నిర్మించిన సామాజిక భవనాన్ని గురువారం అర్ధరాత్రి సమయంలో కూల్చివేతకు గురైంది. తెల్లవారి ఆ ప్రాంతాన్ని చూసిన గ్రామస్తులు ప్రభుత్వ భవనం నేలమట్టం కావడంతో భవనం ఎవరు కూల్చివేశారు అన్నది తెలియ రాలేదు. దీనితో గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, పెద్దలు కలిసి రెవిన్యూ అధికారి సిబ్బందికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. కూల్చివేసిన ఈ భవనాన్ని గత 20 ఏళ్ల కిందట నాటి పార్లమెంటు సభ్యులుగా పనిచేసిన సుబ్బిరామిరెడ్డి నిధులతో (ఎంపీ లాడ్స్) నిర్మించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎదురుగా ఉన్న ఈ సామాజిక భవనం మొదట్లో పాఠశాలకు భవనాల కొరత ఉండడంతో ఈ సామాజిక భవనాన్ని వినియోగించుకునేవారు. తర్వాత పూర్తిస్థాయిలో ఉన్నత పాఠశాలకు గదులు కూడా ఉండడంతో ఖాళీగా ఉన్న ఈ సామాజిక భవనాన్ని నేలమట్టం చేసి ఆక్రమించుకునేందుకు కుట్రలో భాగమై ఈ పని అయి ఉండవచ్చునని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ భవంతి ని అనుకొని వేరొకరు భూమి ఉండడంతో వారి పనే ఉండవచ్చునని స్థానికులు భావిస్తున్నారు. గ్రామస్తులు ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న ఆర్ఐ మాధురి కూల్చి వేసిన భవంతుని పరిశీలించారు. భవంతి కూల్చివేతకు గల కారణాలపై గ్రామ పెద్దలు కిరణ్, భూలోక, ఎల్లాజీలను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఈ భవనాన్ని పోరంబోకు భూలో నిర్మించారని, అలాగని భవనం శిథిలావస్థకు చేరలేదని, భవంతిని ఆనుకొని ఉన్న భూ అసామీ పని అయి గ్రామ పెద్దలు ఆరేకు వివరించారు. కూల్చివేసిన ప్రదేశంలో జెసిబి యంత్రానికి సంబంధించిన టైర్ల ఆనవాళ్ల ముద్రలు కూడా ఉండడంతో స్థల ఆక్రమిత చర్యల్లో భాగంగానే ఈ పనే ఉండవచ్చునని పరిశీలించిన ఆర్ ఐ కూడా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారించి కూల్చివేసిన దుండగులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆరే మాధురి స్పష్టం చేశారు.

# ఎల్ఆర్ఎస్ బీపీఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి




**విజయనగరం కార్పొరేషన్ జనవరి 9: మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్, బిపిఎస్ క్రమబద్ధీకరణ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ చామంతి చెప్పారు. ఈ మేరకు శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన విస్తృత సమావేశంలో ఆమె మాట్లాడారు. లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ,ప్లానింగ్ సిబ్బందితో సమావేశమైన ఆమె ఇప్పటివరకు ఎల్ఆర్ఎస్ పథకం వినియోగించుకునేందుకు 878 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని, అలాగే బిల్డింగ్ పీనలైజేషన్ పథకం కింద కేవలం 374 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని అన్నారు. మరి కొద్ది రోజులలో ఈ పథకం గడువు ముగియనున్న నేపథ్యంలో ప్రజలు మరింత అవగాహన పెంచుకొని భవన క్రమబద్ధీకరణ, లేఔట్ క్రమబద్ధీకరణకు దరఖాస్తులను త్వరితగతిన చేసుకోవాలని చెప్పారు. ఈ విషయమై ప్రజలలో విస్తృత చైతన్యం తీసుకొచ్చేందుకు లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్, ప్రణాళిక సిబ్బంది మరింతగా కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు జివి రమణమూర్తి, హరిబాబు,టిపిఒ అప్పలరాజు, టిపిఎస్ అనిత పాల్గొన్నారు.



# వెలుగు కార్యాలయంలో సంక్రాంతి శోభ

**– కార్యక్రమంలో పాల్గొన్న ఏపీడి సావిత్రి**

**మెరకముడిదాం జనవరి 9 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండల కేంద్రంలో శుక్రవారం వెలుగు సమాఖ్య కార్యాలయంలో జరిగిన సమావేశం నకు డిఆర్డిఎ ఎపిడి కె.సావిత్రి అధ్యక్షత వహించారు. ఈ కార్య క్రమంలో స్త్రీనిధి స్పెషల్ ఆఫీసర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వై.చిట్టిబాబు, ఎపిసి ఎనెఫ్ స్వామినాయుడులు పాల్గొన్నారు. ఈ సమావేశం లో ఎపిడి సావిత్రి మాట్లాడుతూ చిన్న సంఘం, గ్రామ సంఘం సమావేశాలు సక్రమంగా నిర్వహించాలని, పుస్తక నిర్వహణ పూర్తి స్థాయిలో జరగాలని సూచించారు. ఏజీఎం మాట్లాడుతూ స్త్రీనిధి రికవరీ నూరు శాతం ఉండాలని అన్నారు. రుణాల మంజూరీ లక్ష్యం 11 ,66 కోట్లకు గాను 7 కోట్లు పూర్తి చేశారని, బకాయిలు 4,66 కోట్లను త్వరితంగా పూర్తి చేయాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా స్టాల్స్ నిర్వహించి భోగిమంటలు చేపట్టి పండగ వాతావరణంలా, సంక్రాంతి శోభ ఉట్టి పడేలా సమావేశం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వెలుగు ఏపిఎం రాజశేఖర్, సీసీలు, మండల వీఓ అధ్యక్షురాలుతో పాటు మండలం లో గల వివిధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం

**: శాసనసభ్యులు గొండు శంకర్**



**శ్రీకాకుళం, జనవరి 9, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు అండగా ఉంటుందని, ఈ రోజు అది మాటలతో కాకుండా, చేసి చూపించిందని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. స్థానిక విశాఖ కోలనీ టీడీపీ పార్టీ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు, టీచర్ బృందం మర్యాదపూర్వకంగా శాసనసభ్యులు గొండు.శంకర్ ను కలిసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమెల్యే మాట్లాడుతూ అస్తవ్యస్త పాలనను గాడిలో పెట్టడానికి చాలా సమయం పట్టిందని, అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్స్ ను ఒక్కొక్కటిగా తీర్చటం జరుగుతుందని, అంగన్వాడీల కోసం ఎంత చెప్పినా తక్కువేనని, సమాజంలో ముఖ్యభూమిక పోషిస్తున్నారని, బిడ్డ పుట్టునప్పటి నుండి ఆరోగ్యకరమైన జీవితాన్ని బిడ్డతోపాటు తల్లి ఆరోగ్యంలో కూడా ముఖ్యపాత్ర పోషిస్తూ నిరంతర సేవ చేస్తున్నారని కొనియాడారు. పిల్లలకు పౌష్ఠిక ఆహారాన్ని అందిస్తున్న ప్రభుత్వం, అన్ని విధాలుగా సహకరిస్తుందని, ప్రభుత్వం ఎప్పుడూ మీ శ్రేయస్సుకోసం ఆలోచిస్తూ పనిచేస్తుందన్నారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి గతంలో తీసుకువెళ్లామని, ఇంక ఏమైనా సమస్యలు ఉంటె తెలియజేయాలని, ఇదివరకు రూ.7 వేలు ఉంటె, ఇప్పుడు పదకుండు వేలరూపాయలు అందిస్తుందని, అందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలని, కూటమి ప్రభుత్వం అందరి ప్రభుత్వమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షలు పాండ్రంకి.శంకర్, అంగన్వాడీ టీచర్, కార్యకర్తల బృందం, టీడీపీ అధికారులు, మహిళా నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులను తీవ్ర ఒత్తిడికి గురి చేయడం తగదు

**– ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ కూన వెంకట సత్యనారాయణ**



**ఆమదాలవలస, జనవరి 9, మేజర్‌న్యూస్:** సర్వేల పేరుతో పూర్తిస్థాయి సమాచారం, అవగాహన కల్పించకుండానే మరోవైపు బిఎల్ఓ విధులను అప్పగిస్తూ సచివాలయ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం తగదని ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ, జిడబ్ల్యుఎస్ఈఎఫ్ సంఘం ఉత్తరాంధ్ర కన్వీనర్ కూన వెంకట సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సచివాలయ సిబ్బంది సర్వే పనుల నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో కార్యాలయాల్లో ఖాళీ కుర్చీలు చూపిస్తూ పలు రిపోర్టుల పేరుతో తీవ్ర పని ఒత్తిడి కల్పించడం అన్యాయమన్నారు. ఈ ఒత్తిడి కారణంగా డిసెంబర్ నెలలోనే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 మంది సచివాలయ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఆందోళన కలిగిస్తోందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని ఉన్నతాధికారులను కోరారు. ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సచివాలయ ఉద్యోగుల పనితీరును తప్పుబట్టడం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఉద్యోగులకు న్యాయబద్ధంగా రావలసిన నోషనల్ ఇంక్రిమెంట్లు, స్పెషల్ ఇంక్రిమెంట్లు, కరువు భత్యం, వేతన సవరణ కమిటీ ఏర్పాటు వంటి అంశాలపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అలాగే సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ కల్పించి, ఖాళీగా ఉన్న వివిధ ప్రభుత్వ విభాగాల్లో వారిని భర్తీ చేయాలని ఆయన కోరారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు



**టెక్కలి, జనవరి 9, మేజర్‌న్యూస్:** టెక్కలి మండలం చాకిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి.భారతదేశంలో సాంప్రదాయకమైన పండగలు ఒకటి సంక్రాంతి దీనిని ప్రతి పల్లెటూర్లోని సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకుంటారు, ఈ సంక్రాంతి సంబరాలు స్కూల్లో చాకిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.నారాయణ రావు మాస్టర్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాల యొక్క ప్రాముఖ్యత మరియు పూర్వ ఆచారాలు కూడా పాఠశాల విద్యార్థులకు వివరించడం జరిగింది. ముగ్గుల పోటీలు మరియు గాలిపటాలు మరియు భోగిమంట మరియు పిండి వంటలు మరియు కోలాటం మరియు డాన్సులు స్కూల్లో సాంప్రదాయకంగా సంక్రాంతి పండగ చేయడం జరిగింది. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది.సంక్రాంతి సంబరాలు పాల్గొన్న ఉపాధ్యాయులు పి. చిన్నారావు పి.ఋషి,కే.సుధారాణి, సిహెచ్.భారతి, టి.వైకుంఠరావు, బి.నారాయణరావు,ఎస్. రమేష్ మరియు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు

# కొబ్బరి చెట్టు పైనుండి జారిపడి ఒకరి మృతి



**పోలాకి, జనవరి 9, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం కోడూరు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నము స్థానికుడు టెంక సంజీవు(50) ప్రమాదవశాత్తు మృతి చెందాడు. సంజీవు కొబ్బరి బోండాలు చెట్లు నుంచి దించే కూలి పనులు చేసుకుంటున్నాడు. ఎప్పటిలాగే శుక్రవారం కూడా తన గ్రామానికి చెందిన రైతు కొబ్బరి తోటలో బోండాలు దించడానికి వెళ్లి బొండాలు దించి చెట్టు దిగుతుండగా నడుము కట్టుకున్న మోక తాడు ప్రమాదవశాత్తు తెగిపోయి సుమారు 20 అడుగుల ఎత్తు నుండి క్రిందకి జారిపడటం వలన తీవ్రమైన గాయాలపాలయ్యారు. వెంటనే విషయం తెలిసి అతని భార్య ముత్యాలు సంఘటనా స్థలం వద్దకు వెళ్లి అక్కడ కొన ఊపిరితో ఉన్న సంజీవు నీ వారి గ్రామస్తులతో కలిసి 108 వాహనంలో నరసన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకొని వెళ్ళగా వైద్యులు పరీక్షంచి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీనిపై కేసు నమోదు చేశామని ఎస్సై రంజిత్ తెలిపారు.




# గ్రానైట్ క్వారీలపై ప్రత్యేక నిఘా..

**: ఎస్పీ మహేశ్వరరెడ్డి**



**మెలియాపుట్టి, జనవరి 9, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో గ్రానైట్ క్వారీల పై ప్రత్యేక మెగా పెంచి ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ కే .మహేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం మెలియాపుట్టి పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భముగా రికార్డులు ,కేసులో నమోదు, పెండింగ్ కేసుల స్థితిగతులు ,తదితర రికార్డులు పరిశీలించారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.... ఒడిస్సా సరిహద్దు ప్రాంతాలలో పోలీసుల అప్రమత్తంగా గంజాయి ,సారాయి, మత్తు పదార్థాలు అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. డయల్ 112 కాల్స్‌కు తక్షణ స్పందన, మహిళలు,చిన్నారులు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా పోలీసులు పనిచేయాలన్నారు అంతకుముందు మహిళా పోలీసులు వారి విధానాల పై ఎస్పీ ఆరా తీశారు. రానున్న స్థానిక ఎన్నికలు దృష్ట్యా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి నిబద్ధతతో పనిచేయాలన్నారు. గ్రామస్థాయిలో జరుగుతున్న పరిస్థితులను పోలీసులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి డిఎస్పి కె .లక్ష్మణమూర్తి ,సిఐ సన్యాసినాయుడు ,ఎస్సై రమేష్ బాబు ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నేత్రదానం వెలుగుల దానం

**- రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు**



**శ్రీకాకుళం, జనవరి 9, మేజర్‌న్యూస్:** "నేత్రదానం" వెలుగుల దానమని, రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు అన్నారు. శుక్రవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం (అయ్యావారి పేట గ్రామము) నకు చెందిన బైరి. అలివేలు మంగమ్మ 68 సంవత్సరములు (ఏ/శీ లేట్ సూర్యనారాయణ పురోహితులు ) తనువుచాలించారని, వారి నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకోవటం మహెూత్తర ఆలోచనని, కుటుంబ సభ్యులు (కొడుకులు: బైరి. అనిల్ కుమార్, శర్మ మరియు గేదల. చంద్ర శేఖర్, దుబా. వెంకటరావు )ల కు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. నేత్ర సేకరణలో భాగముగా మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి.సుజాత,నంది. ఉమశంకర్ ల ద్వారా ఆమె కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు బి. చిన్మయరావు గారు ( రెడ్ క్రాస్ వీ.జ మెంబర్)మరియు సహకరించిన కుటుంబ సబ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలని, చైర్మన్ జగన్ మోహన రావు, కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, కోశాధికారి కె.దుర్గా శ్రీనివాస్, ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన, చైతన్యం ప్రజల్లో పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేత్ర దానం చేయాలనుకునే వారు 78426 99321 నంబరుకు సంప్రదించాలన్నారు.

# గ్లోబల్ సిటీ గా విశాఖ..

**● పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలి ● పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి ● వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలి**

**- డీఆర్సీ సమావేశంలో ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి**

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. గంజాయి అలాగే మాదక ద్రవ్యాల వినియోగం, వ్యాపారంపై కఠిన నిఘా ఉంచాలని వెల్లడించారు. పూర్తిస్థాయిలో శాంతిభద్రతలు నెలకొల్పేందుకు నైట్ పోలీసులకు పెంచాలని సూచించారు. విశాఖపట్నం కలెక్టరేట్ మీటింగ్ హాలులో శుక్రవారం నిర్వహించిన జిల్లా సమీక్షా మండలి (డీఆర్సీ) సమావేశంలో ఇన్చార్జి మంత్రి పాల్గొని, జిల్లా అభివృద్ధి, ప్రజాసంక్షేమ పథకాల అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ సందర్భంలో అయినా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. ప్రభుత్వ భవనాలు, ఆస్తుల సంరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. విశాఖలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ముఖ్యంగా శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం ఎక్కడ రాజీ పడకుండా పనిచేస్తుందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజల దశబ్దాల కల అయిన భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చే మాస్టర్ ప్లాన్ రోడ్లన్నింటినీ పూర్తి చేయాలని నిర్దేశించారు. స్థానిక ప్రజాప్రతినిధుల అభ్యర్థన మేరకు ఒకేచోట ఉన్న సచివాలయాలను వికేంద్రీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 22-ఎ భూములు, కన్వేయన్సెన్స్ డీడ్ అంశాలపై పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, జీవీఎంసీ పరిధిలో ఎలాంటి యాడ్వెర్స్ న్యూస్ రాని విధంగా, జాతీయ స్థాయిలో అవార్డులు పొందే విధంగా పని చేయాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. విధులకు మద్యం సేవించి హాజరయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టిడ్కో గృహ నిర్మాణాల్లో వేగం పెంచేందుకు ముఖ్యమంత్రి, మంత్రి నారాయణలను కలిసి నివేదిక ఇస్తానని మంత్రి వెల్లడించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాలను కేటాయించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ, పట్టణ పరిధిలో భూముల సర్వే పక్కాగా నిర్వహించి, సంబంధిత స్కెచ్‌లను వెంటనే అందజేయాలన్నారు. వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సచివాలయాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని మంత్రి సూచించారు. ప్రింటర్ల కొనుగోలుకు టెండర్లు పిలిచామని, ఇంటర్నెట్, స్టేషనరీ అవసరాల కోసం ప్రతి సచివాలయానికి నెలకు రూ. 1,000 ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. పోలవరం నీరు అందుబాటులోకి వచ్చే నాటికి నిల్వ సామర్థ్యాలు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. దబ్బందలో పెండింగ్‌లో ఉన్న 120 మీటర్ల అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, కొండవాలు ప్రాంతాల్లో ఐరన్ విద్యుత్ స్తంభాల స్థానంలో సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీపం పథకం అమలులో పారదర్శకత పాటిస్తూ మెరుగైన ఫలితాలు సాధించినట్లు మంత్రి సమావేశంలో గుర్తు చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని, ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాలని సూచించారు. మాతా, శిశు మరణాల సంఖ్య తగ్గేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్యులు కృషి చేయాలని, సిజేరియన్ కేసులు తగ్గించాలని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా ముందుగానే ఇండెంట్లు పెట్టుకోవాలన్నారు. వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని, కాలుష్యం తగ్గించి గాలి నాణ్యత పెంచేలా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. రీ-సర్వే ప్రక్రియను పక్కాగా నిర్వహించి, పూర్తైన గ్రామాల్లో పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. గత సమావేశ అజెండా అంశాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టుపై లోతైన సమీక్ష నిర్వహించి, పలు అంశాలపై మంత్రి ఆరా తీశారు.







## హిజ్రాలకు జీవీఎంసీ శానిటేషన్ విభాగంలో ఉద్యోగాలు..

జీవీఎంసీ పరిధిలో ఇప్పటికే శానిటేషన్ వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్న హిజ్రాలకు అధికారిక అనుమతులు జారీ చేస్తూ జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదం తెలిపారు. గత కొన్ని నెలల నుంచి ఐదుగురు హిజ్రాలు పారిశుద్ధ్య విభాగంలో పని చేస్తున్నారు. వారు అధికారిక అనుమతుల కోసం జీవీఎంసీ సీఎంవో ద్వారా శుక్రవారం మంత్రిని కలిశారు. సానకూల నిర్ణయం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

## కాలుష్య నియంత్రణకు పటిష్ట చర్యలు..

సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ అజెండా అంశాలను, గత సమావేశంలో చర్చించి తీసుకున్న నిర్ణయాలను వివరించారు. జిల్లాలో కాలుష్య నియంత్రణకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఇండస్ట్రీ, పరిశ్రమలు, లేబర్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో కూడిన కమిటీ వేశామని, తనిఖీలు చేపట్టామని వెల్లడించారు. నిబంధనలు అతిక్రమించిన సంస్థలకు రూ. 4 నుంచి రూ. 5 కోట్ల వరకు జరిమానా కూడా విధించామని గుర్తు చేశారు. క్రమం తప్పకుండా తనిఖీలు, జరిమానాల వల్ల సత్ఫలితాలు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. నగరంలో పది చోట్ల ఎయిర్ క్వాలిటీ మానటరింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటి ద్వారా నిత్యం నాణ్యతా ప్రమాణాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. నగరంలో ఉన్న పది కేంద్రాల్లో ద్వారాకనగర్ వద్ద ఉన్న ఒక కేంద్రం మాత్రమే జాతీయ స్థాయి ఎయిర్ క్వాలిటీ కంట్రోల్ కేంద్రంతో అనుసంధానమై ఉండటం.. వారు ఆ ఒక కేంద్రం తాలూక డేటాను మాత్రమే విశ్లేషించటం వల్ల పొల్యూషన్ ఎక్కువగా ఉన్నట్లు చూపిస్తోందని స్పష్టం చేశారు. పెట్రోల్, డీజీల్ బంకుల్లో నాణ్యతా పరీక్షలు చేస్తున్నామని, తార్పాలిన్ లేకుండా బొగ్గు రవాణా చేసే వాహనాలు, కాలం చెల్లిన వాహనాలను తనిఖీ చేసేలా ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టామని పేర్కొన్నారు.

## మాస్టర్ ప్లాన్ రోడ్ల పనుల్లో వేగం పెంచాలి..

ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చేనాటికల్లా నగరంలోని మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేయకపోతే ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ఎంపీ శ్రీభరత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా ప్రాథమిక దశలోని అంశాలపై చర్చ సాగించటం హర్షణీయం కాదని ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. క్రమానుగత నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాలుష్య నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. సిజేరియన్ల కంటే సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, దీని వల్ల తల్లి, బిడ్డా ఆరోగ్యంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.

## పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టాలి..

నగర పరిధిలో ఉన్న కొన్ని పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టాల్సి ఉందని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. ఎన్.ఎ.డి. వద్ద ఆర్వోబీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, మాస్టర్ ప్లాన్ రోడ్ల విషయంలో స్ట్రక్చరల్ కాంపెన్సేషన్ విషయంలో సంప్రదింపులు చేయాలని, తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. గోపాలపట్టణం తహశీల్దారు కార్యాలయానికి ప్రభుత్వ భవనం లేదా, ప్రభుత్వ స్థలం కేటాయించాల్సి ఉందని పేర్కొన్నారు. గాలి నాణ్యత పెంచేలా, కాలుష్యం తగ్గించేలా చర్యలు చేపట్టాలన్నారు.

## కోర్టు కేసుల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలి..

అనుకోని రీతిలో ఎదురైన కోర్టు కేసుల విషయంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. గాజువాక పరిధిలో భూముల క్రమబద్దీకరణకు సంబంధించిన 296 జీవోను పటిష్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు. గతంలో నిర్దేశించిన ప్రకారం మేజర్ మ్యారిడ్ సన్స్ కోసం ఉద్దేశించిన ఇళ్ల స్థలాల పట్టాలను వీలైనంత త్వరగా అందజేయాలని, సమస్యను వేగంగా పరిష్కరించాలని సూచించారు. ఏపీఐఐసీ ద్వారా ఇచ్చిన స్థలాలను సక్రమంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టీల్ ప్లాంట్ పరిధిలో ఉన్న ఆర్&బి రోడ్డు వినియోగంపై స్పష్టతనిస్తూ సూచిక బోర్డులు పెట్టాలని సూచించారు.

## అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవాలి..

ఉత్తర నియోజకవర్గ పరిధిలో ఉండే కొన్ని పాఠశాలలకు ప్రహరీ, విద్యుత్ దీపాలు లేకపోవటం వల్ల కొంతమంది ఆకతాయిలు రాత్రిపూట అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, వాటిని నియంత్రించాలని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సూచించారు. టిడ్కో గృహాల నిర్మాణంలో వేగం పెంచాలని, మాస్టర్ ప్లాన్ రోడ్లను త్వరితగతిన పట్టాలెక్కించాలని పేర్కొన్నారు. ఎయిర్ పోర్టు వచ్చేలోపు వందేభారత్ ట్రైన్లను పెంచాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. విద్యుత్ నగర్ లో వైద్యుల కొరత ఉందని, ఎండాడలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని చర్యలు తీసుకోవాలని సూచించారు. కొండవాలు ప్రాంతాల్లోని ఐరన్ స్తంభాలను మార్చి సిమెంట్ వి వేయాలని చెప్పారు. గిఫ్ట్ డీడ్ పట్టాలకు భేషరతుగా రిజిస్ట్రేషన్లు జరిపించాలని విజ్ఞప్తి చేశారు.

## దక్షిణంలో రైతు బజారు ఏర్పాటు చేయాలి..

దక్షిణ నియోజకవర్గ పరిధిలో రైతు బజారు ఏర్పాటు చేయాల్సి ఉందని, మిగిలిన ప్రాంతాల్లో మాదిరిగా ఎక్కువ స్థలం ఇక్కడ లభ్యమవదని, కావున తక్కువ స్థలంలోనే కార్యకలాపాలు ప్రారంభించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. జ్ఞానాపురం మార్కెట్ కు సమీపంలో ఉన్న అదనపు స్థలాన్ని కేటాయించాలని సూచించారు. ఒన్ టౌన్ ప్రాంతంలో గ్రంథాలయాన్ని నిర్మించాలని చెప్పారు. డీఎం అండ్ హెచ్వో ప్రొటోకాల్ పాటించటం లేదని, అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానం తెలపటం లేదని మంత్రి వద్ద ప్రస్తావించారు.

## కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కోసం స్థలం కేటాయించాలి..

నియోజకవర్గం పరిధిలో కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు విజ్ఞప్తి చేశారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల విషయంలో భూములు కోల్పోయిన రైతులతో అధికారులు మాట్లాడాలని సూచించారు. వారి డిమాండ్లను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో భాగంగా ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, గాదె శ్రీనివాసులు నాయుడు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, ఏపీ గ్రోవర్స్ అండ్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, ఎన్టీర్ వైద్య సేవా ట్రస్టు ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలోపోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి, డీసీపీ మేరీ ప్రశాంతి, జీవీఎంసీ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, విశాఖ, భీమిలి ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.




## స్పీకర్ అయ్యన్న పిన్ని లక్ష్మ మృతి

**- నివాళులర్పించిన అయ్యన్నపాత్రుడు**

**- అంత్యక్రియల్లో పాల్గొన్న స్పీకర్ కుటుంబ సభ్యులు**



**నర్సీపట్నం, జనవరి 09, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిన్ని పెద్దపాత్రుని లక్ష్మ కన్నుమూశారు. ఆమె మృతి పట్ల అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. నర్సీపట్నంలోని ఆమె పార్థివ దేహానికి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో స్పీకర్ స్వయంగా పాల్గొన్నారు. తన పిన్నితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్, ఇతర కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు. ఈ అంతిమ యాత్రలో భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆమెకు ఘన నివాళులు అర్పించారు.

## దొడ్డి శ్రీను తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలి



**- మండల టిడిపి కమిటీ**

**మునగపాక, జనవరి 9, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక తెలుగుదేశం పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించారు, ఇందులో ఇప్పటి వరకూ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు మండల తెలుగుదేశం నాయకుల విషయం లో తీవ్రమైన తప్పులు చేసుకుంటూ పోవడం వలన తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగించాలని .. మండల పార్టీ జనరల్ బాడీ లో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ పప్పల చలపతి రావు,ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ శ్రీమతి లాలం భవాని భాస్కర్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి రాజాన రమేష్ కుమార్,నియోజకవర్గం పార్టీ పరిశీలకులు బోండా జగన్, అచ్చుతాపురం మండల పార్టీ అధ్యక్షులు పీలా తులసీ రాం, మునగపాక మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్, మండల నాయకులు దాడి శివ, కాళ్ల శంకర్, దొడ్డి సాంబశివ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి మాఫియా వారిపై చర్యలు తీసుకునే అధికారులు ఎక్కడ





**అచ్యుతాపురం, జనవరి 9, మేజర్‌న్యూస్:** అక్రమంగా చెరువు నుంచి మట్టిని తరలిస్తుండడంతో చెరువులో గోతులు ఏర్పడి ప్రమాదకరంగా మారుతున్నాయి. మట్టి మాఫియా అర్ధరాత్రి యథేచ్ఛగా ట్రాక్టర్లు, టిప్పర్లతో మట్టిని తరలిస్తుండడంతో చెరువులో భారీ గుంతలు ఏర్పడ్డాయి. ప్రభుత్వం నుంచి తీసుకోవాల్సిన అనుమతి కూడా తీసుకోకుండా ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తూ వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరుకాయలుగా సాగిస్తున్నారు. దీనిని అడ్డుకోవాల్సిన అధికారులు కనీసం అటువైపు కూడా కన్నెత్తి చూడకపోవడంతో వారు మరింత రెచ్చిపోతున్నారనే విమర్శలున్నాయి. మండలంలోని దోసూరు గ్రామ సమీపంలో కుడి చెరువు, చెరువుల్లో రాత్రికి రాత్రి మట్టిని టిప్పర్లతో తరలిస్తూ రూ.4 వేల నుంచి రూ.5 వేలకుపైగా టిప్పర్ అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖ నుంచి కానీ ఎటువంటి అనుమతులు లేకుండానే యథేచ్ఛగా చెరువుల్లో మట్టిని తరలిస్తున్నారనే అరోపణలు ఉన్నాయి. మట్టి మాఫియా టిప్పర్లు పోలీసుస్టేషన్ ముందు నుంచే తిరుగుతున్నప్పటికీ పోలీసు శాఖ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా చెరువుల్లో మట్టిని తరలించకుండా ఆపాలని రైతులు అధికారులను కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ వివరణ కోరగా కుడి చెరువులో మట్టిని తరలించేందుకు ఎవరికీ అనుమతి ఇవ్వలేదని తెలిపారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారి సమాచారం అందిస్తే వారిని పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తలిపారు.

# సంక్రాంతి వేళ చైనీస్ మాంజాపై ఉక్కుపాదం

**- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన క్రిమినల్ చర్యలు - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**అనకాపల్లి, జనవరి 9, మేజర్‌న్యూస్:** రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా చైనీస్ మాంజా (నైలాన్/సింథటిక్ దారం) అమ్మకాలు, నిల్వ, రవాణా, వాడకంపై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం దీనిపై పూర్తి నిషేధం ఉందని, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సింథటిక్ దారం ద్విచక్ర వాహనదారుల మెడకు తగిలి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. గాలిపటాలు ఎగురవేసే క్రమంలో చిన్నారుల వేళ్లు తెగి తీవ్ర రక్తస్రావం అయ్యే ప్రమాదం ఉందని, ఆకాశంలో ఎగిరే పక్షులు, వన్యప్రాణులు ఈ దారంలో చిక్కుకుని విలవిల్లాడి మరణిస్తున్నాయన్నారు. ఈ దారం విద్యుత్ తీగలకు తగిలితే విద్యుత్ షాక్ తగిలే అవకాశం ఉంది, ఇది అగ్నిప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఇది భూమిలో కలిసిపోని పదార్థం కావడం వల్ల పర్యావరణానికి దీర్ఘకాలిక నష్టం కలిగిస్తుందని, ?"చైనీస్ మాంజా అనేది పండుగ ఆటవస్తువు కాదు, అది ఒక ప్రాణాంతక ఆయుధం. మన ఆనందం ఇతరుల ప్రాణాలకు సంకటంగా మారకూడదని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫ్యాన్సీ షాపులు, గాలిపటాల విక్రయ కేంద్రాలపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందన్నారు. బృందాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాం. నిషేధిత మాంజాను విక్రయించినా లేదా నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవన్నారు. ?పిల్లలు కేవలం సాంప్రదాయ నూలు (కాటన్) దారంతో మాత్రమే గాలిపటాలు ఎగురవేసేలా తల్లిదండ్రులకు చూడాలని విజ్ఞప్తి చేశారు. ?పిల్లలు గాలిపటాలు ఎగురవేసే సమయంలో పెద్దలు పర్యవేక్షించడం ఉత్తమంమని,?మీ పరిసరాల్లో ఎవరైనా చైనీస్ మాంజా అక్రమంగా విక్రయిస్తున్నా లేదా నిల్వ చేసినా వెంటనే డైల్ 100/112 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని,. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, మానవ ప్రాణాలకు ముప్పు కలిగించకుండా, ప్రకృతిని ప్రేమిస్తూ బాధ్యతాయుతంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని అనకాపల్లి జిల్లా పోలీసు యంత్రాంగం ఈ సందర్భంగా కోరుతుందన్నారు.

## రాష్ట్రంలో రోడ్లు అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



**- 10వేల కిలోమీటర్లు రోడ్లకు 3వేల కోట్లు కేటాయింపు**

**- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు**

**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 9, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రోడ్లు అభివృద్ధికి మూడువేల కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నట్లు రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. శుక్రవారం ఉదయం జిల్లాలో జరుగుతున్న రోడ్లు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తో కలిసి పాల్గొన్నారు. పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లు అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 10,500 కిలోమీటర్ల రోడ్లు అభివృద్ధికి మూడు వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. పనులకు సంబంధించి అన్ని అనుమతులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అనకాపల్లి జిల్లాలో 113 కోట్ల రూపాయలతో 38 రోడ్ల పనులు మంజారు చేయడమైనదని, వీటిలో 22 పనులకు టెండర్లు పూర్తిచేయడం జరిగిందని, మిగిలిన పనులు టెండర్లు దశలో ఉన్నాయని తెలియజేసారు. ఈ పనులన్నింటిని జూన్ నాటికి పూర్తిచేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమైన అడ్డురోడ్డు-నర్సీపట్నం, భీమిలి-నర్సీపట్నం, వడ్డాది-పాడేరు రోడ్డుపనులు పూర్తిచేయడం జరుగుతుందన్నారు. ఎన్.డి.పి. పథకం క్రింద 130 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన 62 కిలోమీటర్ల రోడ్డు పనులను మార్చినాటికి పూర్తిచేయడం జరుగుతుందన్నారు. ఈ పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లింపులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 60 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని, 70 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లింపులకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించడం జరిగిందని, బకాయిలు, పనులకు సంబంధించిన బిల్లులు చెల్లింపులకు వారికి భరోసా కల్పించడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేయాలని వారికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. గ్రామీణ రోడ్లలో కూడా భారీ వాహనాల రద్దీ పెరిగిన నేపద్యంలో ముఖ్యమైన రహదారులను జాతీయ రహదారుల స్థాయి ప్రమాణాలతో నిర్మించుటకు పి.పి.పి. పద్దతిలో చేపట్టనున్నట్లు, అధిక లోడు వాహనాలను నియంత్రించుటకు ఫిబ్రవరి నెల నుండి టోల్ గేట్ ల వద్ద ఆటోమేటిక్ లోడు పరిశీలన యంత్రాలను ఏర్పాటుచేసి, ఆర్.టి.జి.ఎస్. తో అనుసంధానం చేసి జరిమానాలు విధించుటకు వ్యవస్థను ఏర్పాటుచేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, రోడ్లు భవనాలశాఖ ఎస్.ఇ. కె.జె. ప్రభాకర్, ఇఇ ఎన్. సాంబశివరావు పాల్గొన్నారు.




## వికలాంగ యాత్రికునికి ఎమ్మెల్యే సహాయం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఆపదమొక్కులవాడిని దర్శించుకునేందుకు ఒక వికలాంగ భక్తుడు తన మూడుచక్రాల సైకిల్‌పై వెళుతూ ఉండటం గమనించిన పాలకొండ నియోజక వర్గ శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇచ్ఛాపురం నుండి తిరుపతి వరకు సైకిల్ పై యాత్ర కొనసాగిస్తున్న భక్తుడిని నియోజకవర్గంలోని వీరఘట్టం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయం వద్ద గమనించి వివరాలనుసేకరించారు. ఈసందర్భంగా ఆభక్తుడు, ఆర్థికంగా వెనుకబడి ఉన్నవ్యక్తిగా గమనించి,ఎమ్మెల్యే తనసొంత నిధులను ఆభక్తునికిఅందజేశారు. ప్రయాణంలో తగుజాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆ భక్తునికి సూచిస్తూ, ప్రయాణం సుఖవంతంగాజరగాలని శుభాకాంక్షలు తెలిపారు.

# సైబర్ నేరాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి

– మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫకృద్దీన్ వెల్లడి – సైబర్ నేరాలపై వివోఏలకు అవగాహన సదస్సు

– పాల్గొన్న ఏపిఎం అప్పల నాయుడు,తిరుఫతిరావు, రామినాయ్డుడు




**గరుగుబిల్లి, డిసెంబర్ 10, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫకృద్దీన్ అన్నారు. మండల కేంద్రంలో వెలుగు కార్యాలయంలో వెలుగు సహకారంతో శుక్రవారం వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ ల తో పాటు, వివో ఏలకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ అవగా హన సదస్సులో పాల్గొన్న స్థానిక ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ మాట్లాడారు.ప్రస్తుత ప్రపంచంలో సైబర్ నేరగాలు ప్రజలను మోసం చేయడానికి ఫేక్ లోన్ యాప్‌ల ద్వారా సామాజిక మాధ్య మాలలో లింకులను పంపి ఇన్వె స్ట్మెంట్ చేయాలని నమ్మిస్తున్నారని ఈమేరకు సైబర్ నేరాలపై అప్రమత్తం గా ఉంటూ మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని ఈసంద ర్భంగా అవగాహన సదస్సులో పాల్గొన్న వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు, వివోఏలకు సూచించారు.ప్రజలను సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలియ జేయాలని వెలుగు సిబ్బందితోపాటు వీవోఏలను కోరారు.

ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన ఏమైనా వివరాలు అడిగితే చెప్పవద్దని తెలిపారు. ఏ అధికారులు ఫోన్లో వ్యక్తిగత సమా చారం అడగరని ఎవరైనా గాని బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని వ్యక్తిగత వివరాలు, ఓటిపి తెలప మని అడిగితే అటు వంటి సమా చారం చెప్పవద్దని ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ తెలియజేశారు. ఈకార్యక్ర మంలో మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, వెలుగు సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వి లక్ష్మణ రావు, తోయక చంద్రమోహన్ కోటిపల్లి మరియదాసు,ఉడమల శాంతికుమారి, కొప్పర రమేష్, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలను తూ.చ.తప్పక నిర్వహించాలి

– మండల ప్రత్యేక అధికారి



**సీతానగరం, జనవరి 9 మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కార్యక్రమాలను తూ.చ.తప్పక నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశాలు సూచనల మేరకు అన్ని కార్యక్రమాలు నిర్వహించి మండలానికి పేరు తేవాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో కలిసి పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు, ఆటల పోటీలు, ముస్తాబు కార్యక్రమాలు, పారిశుధ్యం తొలగించే కార్యక్రమాలు, సంక్షమ పథకాలు, అభివృద్ధి పథకాలపై సూచనలు తెలియజేసి నెరవేర్చాల న్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మ, శివ ప్రసాద్, తహశీల్దార్ ప్రసన్న కుమార్, ఏఓ అవినాష్, వైద్యులు ఉషారాణి, పావని, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపురంలో "ఫ్రైడే డ్రైడే"



**పార్వతీపురం జియమ్మవలస, జనవరి 9, మేజర్ న్యూస్ :** మండలంలో గల బీజేపురం గ్రామంలో "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమం శుక్రవారం పంచాయతీ కార్యదర్శి: దత్తి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫ్రైడే డ్రైడే"సందర్భంగా ఎం.పీ.పీ.పాఠశాలలో హెచ్. ఎం: ఎన్. గౌరి, పిల్లల చేతులు పరిశు భ్రంచేసే కార్యక్రమంతోపాటు,పిల్లలకు ముస్తాబు కార్యక్రమం నిర్వహించారు.ఇదే పాఠశాల ఆవరణలో,అంగన్వాడీ 2 కేంద్రంలో కార్యకర్త:జి.సుభద్ర, పిల్లలు, ఆయా,ఆశా వర్కర్,పారిశుధ్య కార్మికులు, కార్యదర్శి:సురేష్ ,మహిళ కానిస్టేబుల్ పాల్గొన్నారు. అలాగే గ్రామంలో పారిశుధ్య కార్యక్రమ నిర్వహణపై,దోమల నివారణపై,తడిచెత్త – పొడిచెత్త నిర్వహణపై, గ్రామంలో కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి, గ్రామ పంచాయతీ ప్రజలకు "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమంపైన,ఆరుబయట మలమూత్ర విసర్జన నివారణపై అవగాహన కల్పించారు.

## సంక్రాంతి వంటకాలు పోటీలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** సంక్రాంతి సంబరాలలో భాగంగా స్థానిక ఏరియా ఆసుపత్రి లో శుక్రవారం సంక్రాంతి వంటకాలు పోటీలను మెడికల్ సూపరింటెండెంట్ డా.కె. చిరంజీవి, ఆర్ఎంఓ డా.రవి కుమార్‌లు ప్రారంభించారు. అన్ని విభాగాలలో ఉన్న మహిళ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, ఈ పోటీలు పర్యవేక్షంచిన సీనియర్ స్త్రీల వైద్య నిపుణులు డా.ఆర్.భారతీ, డా.బి వాగ్దేవి, వీరితో పాటు వైద్యులు, అన్ని విభాగాలలో ఉన్న సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువులలో చేప పిల్లలు విడుదల



**పాలకొండ (మేజర్ న్యూస్) :** మండలంలో తుమరాడ మరియు తంపటపల్లి గ్రామాల లబ్ధిదారులకు వారి చెరువులలో ఐటిడిఏ సౌజన్యంతో పాలకొండ ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఎఫ్ డిఓ శ్రీదేవి ఆధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరిగింది. పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయ కృష్ణ ఆదేశాల మేరకు పాలకొండ మండల పరిషత్ అధ్యక్షులు బొమ్మాలి భానుసుధాకర్ హాజరై ఆయా చెరువు లలో చేప పిల్లలను ఆమె చేతులు మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో పాలకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.వి రంగారావు, తంపటపల్లి ఉప సర్పంచ్ మరియు కూటమి కీలక యువ నాయకులు జాడ శ్రీధర్, తుమరాడ సర్పంచ్ ప్రతినిధి పొట్నూరు గౌర్నాయుడు, ఫిషరీస్ అసిస్టెంట్ ఉమామహేశ్వర రావు, లబ్ధిదారులైన గిరిజనులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీ జీవో సంఘ పాలకొండ తాలూకా యూనిట్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఏపీ ఎన్జీ జీవో సంఘ పాలకొండ తాలూకా యూనిట్ టేబుల్ క్యాలెండర్‌ను ఐటిడిఏ పిఓ, పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ చే ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీ జిఓ సంఘ గౌరవ అధ్యక్షులు లిల్లీ పుష్ప నాదం, అధ్యక్షులు పైల ఈశ్వరరావు,ఉపాధ్యక్షులు ఎన్ లక్ష్మ నాయుడు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సావిత్రి మరియు సంఘ కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఐవీఎఫ్ వైస్ ప్రెసిడెంట్‌గా మమ్ముల



**సీతానగరం, జనవరి 9 మేజర్ న్యూస్ :** జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, వాసవీ రీజనల్ చైర్మన్, సామాజిక సేవకులు మమ్ముల విశ్వేశ్వర రావును రాష్ట్ర ఐవిఎఫ్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించారు. తనకు అవకాశం ఇచ్చిన అధ్యక్షులు కోన శ్రీనివాస రావుకి, ప్రధాన కార్యదర్శి గొంట్లా రామమోహనరావుకి, ఐవిఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె.మహేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఐవిఎఫ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన మమ్ములు విశ్వేశ్వరరావును మండలంలోని ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, వివిధ గ్రామాలకు చెందిన వైశ్యులు మిత్రులు అభినందనలు తెలిపారు.

# మకర సంక్రాంతి సందర్భంగా బీబీజీ గ్రూప్ బంపర్ ఆఫర్..

**– సంక్రాంతి పండగలో భాగంగా, 2026 జనవరిలో బీబీజీ ప్లాట్‌ను కొనుగోలు చేసే ప్రతి పెట్టుబడిదారుడికి ఉచిత రిజిస్ట్రేషన్ సౌకర్యం – లక్కీ డ్రాను కూడా ప్రవేశపెట్టిన బీబీజీ.. ఇందులో విజేతకు ఉచితంగా ఒక ప్లాట్**



**విశాఖపట్నం, జనవరి 9, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని, రియల్ ఎస్టేట్ రంగంలోనే మొట్టమొదటిసారిగా బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (BBG) ఒక చారిత్రక ఆఫర్‌ను ప్రకటించింది. కేవలం జనవరి నెలకు మాత్రమే పరిమితమైన ఈ ఆఫర్ ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు కొత్త నిర్వచనం ఇవ్వనుంది. "ఉచిత రిజిస్ట్రేషన్ నుండి ఉచిత ప్లాట్ వరకు" (From Free Registration To Free Plot) అనే పేరుతో చేపట్టిన ఈ ప్రచారం, కచ్చితమైన పొదుపుతో పాటు అద్భుతమైన బహుమతిని కూడా అందిస్తోంది. ఈ ప్రాంతంలో పండుగ వేళ లభించే అత్యంత ఆకర్షణీయమైన ఆఫర్లలో ఇది ఒకటిగా నిలుస్తోంది.ఈ ప్రత్యేక సంక్రాంతిలో భాగంగా, జనవరి 2026లో BBG ప్లాట్‌లో పెట్టుబడి పెట్టే ప్రతి కొనుగోలుదారుడికి ఉచిత రిజిస్ట్రేషన్ సౌకర్యం లభిస్తుంది. ఈ వేడుకను మరో స్థాయికి తీసుకెళ్తూ, దీదీ+ ఒక లక్కీ డ్రాను కూడా ప్రవేశపెట్టింది. ఇందులో ఒక విజేతకు ఉచిత ప్లాట్ లభిస్తుంది. రియల్ ఎస్టేట్ రంగంలోనే మునుపెన్నడూ లేని అపూర్వమైన ఆఫర్‌గా ఇది నిలుస్తోంది.

# రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం...



**నరసన్నపేట, జనవరి 9, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ 13వ వార్డ్ పరిధిలో గల దేశవానిపేట చివరి ప్రాంతంలో 3లక్షల రూపాయిల నిధులతో సిసి రోడ్డు పనులును కూటమి నాయకులు కొబ్బరికాయ కొట్టి శుక్రవారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రోడ్డు నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు కేటాయించినట్లు కూటమి నాయకులు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణ బాబు, వార్డ్ సభ్యులు గొలివి రామారావు,బోయిన సతీష్, పిఎసిఎస్ డైరెక్టర్ సరిపిల్లి మధు ,పట్టణ అధ్యక్షులు కింజరాపు రామారావు , నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతి రావు ,సభ్యులు గోండు గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహించిన ఎంపీ కలిశెట్టి



**రణస్థలం, జనవరి 9, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం, అర్జునవలస పంచాయితీలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు శుక్రవారం మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ప్రకారం శ్రీకాకుళం, రణస్థలం మండలం, అర్జునవలస పంచాయితీలో ప్రజల సమస్యలపై"ప్రజా దర్బారు నిర్వహించి ప్రజల నుండి వచ్చిన వినతలను స్వీకరించి తక్షణ పరిష్కారం కొరకై సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. గౌరవ సీఎం ఆదేశాలతో ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను త్వరగతిన, నేరుగా పరిష్కారం చేయడానికి వీలు పడుతుందని, ప్రజలు గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రభుత్వం చేస్తున్నటువంటి మంచి పనులపై ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు తెలియజేశారు.

# జ్ఞాన జ్యోతిలో అలరించిన ముందస్తు సంక్రాంతి



**నరసన్నపేట, జనవరి 9, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని జ్ఞాన జ్యోతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల వేసధారణతో సాంప్రదాయాన్ని ఉట్టి పడేటట్టు అలరించారు. రంగురంగుల రంగవల్లికలతో సంక్రాంతి శోభను సంతరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ముందస్తు సంక్రాంతి పర్వదినం సందర్భంగా సందడి చేశారు. ఉపాధ్యాయులు యాజమాన్య ప్రతినిధులు విద్యార్థులపై భోగి పళ్ళు పోసి దీవించారు. భోగిమంటలతో ఈ కార్యక్రమం మొదలై సంక్రాంతి ముగ్గులతో గొబ్బెమ్మలతో విద్యార్థులు సందడి తో ముగిసింది. ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్య ప్రతినిధులు వెలమల భాస్కర రావు, బోర రామారావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మ మరియు ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమాజానికి ఉత్తమ విద్యార్థులను అందించాలి

**– శాసనసభ్యులు గొండు శంకర్**




**శ్రీకాకుళం, జనవరి 9, మేజర్‌న్యూస్:** ప్రతీ పాఠశాల సమాజానికి ఉత్తమ విద్యార్థులను అందించాలని, స్థానిక ఎమ్మెల్యే గొండు.శంకర్ అన్నారు. స్థానిక సూర్యమహల్ వెనుక గల కిడ్డీ పాఠశాలలో ఆహార పండుగను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యంతో కలసి ప్రారంభించి మాట్లాడుతూ పాఠశాల ఆహార పండుగతో పిల్లలకు ఆహార అలవాట్లుపట్ల అవగాహన వస్తుందని, వంటకాలను ప్రదర్శించే, సాంప్రదాయ ఆహారం గురించి నేర్చుకునే ప్రక్రియనే ఈ కార్యక్రమమని, పాఠశాలలు తరచుగా పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం, వాటి ద్వారా సమాజ బంధం గురించి నేర్పడానికి వీటిని నిర్వహిస్తాయన్నారు. పిల్లలకు చదువుతోపాటు చిన్ననాటి నుండే ఆహారపు అలవాట్లను తెలియజేయాలని, వారి వారి రంగాల్లో ప్రోత్సాహిస్తే తప్పకుండా విజయాన్ని సాధిస్తారన్నారు. అనంతరం చిన్న పిల్లల చేష్టలతో, వారి ఆటపాటలు మంత్రముగ్ధులై కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రముఖ వైద్యులు డా.అమ్మన్నాయుడు, బిందుమాధవి, వేదవ్యాస్, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యానికే మొదటి ప్రాధాన్యత

**– శాసనసభ్యులు గొండు.శంకర్**

**– వైభవంగా ప్రారంభమైన సిక్కోలు రథసప్తమి వేడుకలు**



**శ్రీకాకుళం, జనవరి 9, మేజర్‌న్యూస్:** వారం రోజుల రథసప్తమి వేడుకలలో భక్తుల సౌకర్యానికే మొదటి ప్రాధాన్యతనిస్తామని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించనున్న సిక్కోలు రథసప్తమి మహోత్సవాలు ఘనంగా జరగేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. ఇందులో భాగముగా అరసవల్లి క్షేత్రంలో రథసప్తమి వేడుకల అంకురార్పణ (కర్టెన్ రైజర్) కార్యక్రమంలో శుక్రవారం శాసనసభ్యులు గొండు.శంకర్ పాల్గొని, వేడుకల గోడపత్రికని ఆవిష్కరించి, ఆలయ ప్రాంగణంలో దాదాపు 200 మందితో సామూహిక సూర్యనమస్కారాలతో వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ , జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఇతర అధికారులతో కలసి మాట్లాడుతూ ఏడు రోజుల పాటు వైభవంగా సాగనున్న ఈ ఉత్సవాలకు లక్షలాది భక్తులు తరలివస్తారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు సూచనలతో, దేవస్థాన అధికారులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టారని, ఏడు రోజుల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమని, ప్రపంచమొత్తం శ్రీకాకుళం జిల్లా వేడుకల వైపే ఉందని, అందుకు తగ్గట్లుగానే వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. వారం రోజుల వేడుకలలో భాగముగా సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు, ఐదువేల మంది యోగనిపుణులచే సూర్య నమస్కారాలు తదితర అంశాలలతో వేడుకలను సిద్ధంచేశామన్నారు. గతంలో జరిగిన చిన్న చిన్న తప్పులను పునరావృతంకాకుండా చూస్తామని, స్వచ్ఛంద సంస్థల సహకారం, భక్తుల సహకారం, జిల్లా అధికారుల సహకారం ఎంతో అవసరమని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసే బాధ్యత మనందరిదన్నారు. ఏడు రోజుల పాటు సాగనున్న ఈ ఉత్సవాలకు లక్షలాది భక్తులు, ఇతర దేశాలనుండి, రాష్ట్రాల నుండి తరలివస్తారని, వారందరికీ మన వేడుకలతో స్వాగతించి, స్వామి వారి దర్శనం భాగ్యాన్ని కలిగించి, ప్రపంచమంతా మాట్లాడుకునేలా వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఈ వేడుకల ప్రారంభోత్సవంలో అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్విరాజ్ కుమార్, ఆర్డీఓ సాయి ప్రత్యూష, యోగా నిపుణులు, శిక్షకులు, ఆలయ ఈవో, ప్రధానార్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**పోలాకి, జనవరి 9, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదుల వలస ఏపీ మోడల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల ధరించి, సంక్రాంతి శోభను సంతరించారు. ఆధ్యాపకులు ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ విద్యార్థులతో కలిసి భోగి ఉత్సవాలు నిర్వహించి ఆడి పాడి సంక్రాంతి పండుగను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పైడి ప్రవీణ మాట్లాడుతూ రానున్న భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను విద్యార్థుల ఆనందంతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి పండగను నియమి నిష్టలతో పూర్తిచేసి మన పూర్వీకుల ఆశీర్వాదాలు పొందాలని, సత్ సాంప్రదాయంతో ముందుకు సాగాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సి ఎస్ ఆర్ నిధులతో మంగళవరపుపేట లో కాలువ గేట్లు ఏర్పాటు



మునగపాక, జనవరి 9, మేజర్‌న్యూస్: మండలంలో ములపేట రెగ్యులేటర్ నుండి మంగళవారిపేట కాలుఅబ్రశ్రీవ మీద ఆసియన్ పెయింట్స్ మరియు అంబుజా సిమెంట్స్ సంయుక్తంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఎస్ ఆర్ ) నిధుల కింద రూ.19 లక్షలతో 5 ప్రాంతాల్లో గేట్ల ఏర్పాటు చేయడం జరిగింది. 6వ గేట్‌ను కూడా ఏర్పాటు చేయాల్సిందిగా సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు కోరారు,సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు అభ్యర్థన మేరకు ఆసియన్ పెయింట్స్ మరియు అంబుజా సిమెంట్స్ ప్రతినిధులు దేవేందర్ మరియు అనిల్, సానుకూలంగా స్పందించారు. ఈ గేట్ల ఏర్పాటు చేయడం వలన సుమారు 1000 ఎకరాల భూమికి నీటి పారుదల సౌకర్యం కలగడమే కాకుండా వరద ముప్పు నుంచి కూడా రక్షణ లభిస్తోంది.ఈ కార్యక్రమంలో దేవేందర్, అనిల్, ఆడారి త్రిమూర్తులు, కాలుఅబ్రశ్రీవ అధ్యక్షులు ఆడారి ముత్యాల నాయుడు, కోయిలాడ త్రిమూర్తులు, కోయిలాడ సత్యనారాయణ, యెల్లపు పూర్ణ, ఆడారి రాంబాబు, బొడ్డెడ లక్ష్మణరావు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద సూక్తులతో మార్మోగిన రేవుపోలవరంగ్రామం

### - యువకుడు బంగారు చిట్టి ఆధ్వర్యంలో ర్యాలీ



నక్కపల్లి/ఎస్ రాయవరం, జనవరి 09, మేజర్‌న్యూస్: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని రేవుపోలవరం గ్రామంలో యువకుడు బంగారు చిట్టి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం రేవుపోలవరం పాఠశాల నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ అమ్మవారి శతకం పట్టు మీదుగా మాధవా స్వామి ఆలయం సమీపంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్దకు చేరుకుంది. అక్కడ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కాలనీ మీదుగా సాగిన ర్యాలీ తిరిగి రేవుపోలవరం పాఠశాల వద్ద ముగిసింది.ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, యువకులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు స్వామి వివేకానంద సూక్తులు ఉచ్ఛరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్. రాయవరం మండలం తెలుగు యువత అధ్యక్షులు కోడలావరాజు, జనసేన నాయకులు సంజీవరావు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు కొవిరి బంగారి, టీడీపీ నాయకులు రమణబాబు,ఆర్ఎస్ఎస్ కార్యకర్త నూకరాజు, జనసేన నాయకులు కారే సూరిబాబు, బొంది బన్ని, యువకులు గనగళ్ళ మధు, శ్రీను, దూడ నూకరాజు, కొమర తాతాజీ, ఎరిపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఈదటం గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ



పాయకరావుపేట, జనవరి 9, మేజర్‌న్యూస్: మండలంలోని ఈదటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సొంత నిధులతో అందించిన సైకిళ్లను కూటమి పార్టీల నాయకులు పంపిణీ చేశారు. పాఠశాలలో 26 మంది విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసినట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఘనసాల పద్మావతి, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నేమాల సత్యనారాయణ, బూత్ కమిటీ కన్వీనర్ అల్లు తాతబాబు, నేమాల లోవరాజు, స్కూల్ కమిటీ చైర్మన్ నేమాల సత్యనారాయణ, గ్రామ పెద్దలు కిల్లాడ చిన్నబ్బాయి, నేమాల సత్తిబాబు, పిల్లి దేవుళ్ళు, గంపల రాంబాబు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ




పాయకరావుపేట, జనవరి 9, మేజర్‌న్యూస్: రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సొంత నిధులతో సైకిళ్ళు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల,మంగవరం,సత్యవరం, ఎస్.నరసాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హెూంమంత్రి అనిత అందించిన సైకిళ్ళను నాయకులు చేతుల మీదగా అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు, మజ్జూరి నారాయణరావు,పెదిరెడ్డి శ్రీను,జూరెడ్డి ప్రసాద్,మండల తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,చింతకాయల రాంబాబు, వేములపూడి అప్పారావు,కట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన పథకం కార్మికులకు జీతాలు చెల్లించాలి, సిఐటియు



అచ్యుతాపురం, జనవరి 9, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కమ్మనైన వంటలు వండి వడ్డిస్తున్న వంటలమ్మలకు గత నాలుగు నెలలుగా బిల్లులు, జీతాలు అందక నానా ఇబ్బందులు పడుతున్నారు వీరికి వెంటనే బిల్లులు, జీతాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము తెలిపారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా వడ్డీలకు అప్పులు తెచ్చి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వండి వడ్డిస్తున్న మధ్యాహ్నం భోజన పథకం కార్మికులకు బిల్లులు, జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వలన వంటలు వండడం భారంగా మారింది వెంటనే బిల్లులు ,జీతాలు చెల్లించి పండక్కి ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది వీటితోపాటు ప్రభుత్వం వంట గ్యాస్ పాత్రలు సరఫరా చేయాలని కార్మికులుగా గుర్తించి వేతనాలు పెంచాలని ప్రతినెల బిల్లులు, జీతాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరుగుల గున్న, ఆర్. సత్యవతి ,,అందే రాము, లాలం సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



కసింకోట/ మునగపాక, జనవరి 9, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కసింకోట రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు, మన ఆంధ్ర రాష్ట్ర ముఖ్య పండగ అయిన సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ రోజు ఆర్.ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో సంబరాలు జరుపుకున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఉమా శంకర్ తెలియచేశారు. సంబరాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది అంతా సాంప్రదాయ వస్త్రధారణతో విచ్చేశారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు, పతంగులు ఎగురవేయుట, ఉట్టి కొట్టుట పోటీలు నిర్వహించామని, మలబారు గోల్డు అండ్ డైమండ్స్ వారు విజేతలకు బహుమతులు అందచేశారని తెలియచేశారు. విద్యార్థులకు, సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంబరాలలో అసోసియేట్ ప్రిన్సిపాల్ కర్రి శివ , విభాగాధిపతులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు పోరంబోకు భూమిని కబ్జా చేసిన వ్యక్తిని చర్యలు తీసుకోవాలి

### - తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన సిపిఐ నాయకులు అమర్



పాడేరు, జనవరి 09, మేజర్‌న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో సర్వేనెంబర్ 54 లో ఓ గిరిజనేతరుడు ముఖేష్ అనే వ్యక్తి రోడ్డు పోరంబోకు భూమిని కబ్జా చేశారని పాడేరు తాసిల్దార్ కార్యాలయంలో సిపిఐ పార్టీ నాయకులు అమర్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని దీన్ని కట్టడి చేయాల్సిన అధికారులు పై బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి భవంతులు నిర్మాణాలు చేపడుతుంటే దీన్ని కట్టడి చేయాల్సిన అధికారులు ఏం పట్టనట్టున్నారు. ముకేశ్ అనే వ్యక్తి ప్రభుత్వ భూమి కబ్జా చేసి నిర్మాణం చేపట్టడని దాని తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అతనిపై ఎల్.టి.ఆర్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులు భూమి పై కావాలని కోరుకోవటం చట్ట వ్యతిరేకమని అన్నారు. ముకేష్ అను వ్యక్తి రోడ్ పోరంబోకు భూమిలో ముకేష్ ఫ్యాన్సీ ఉన్నదని మండల తహసీల్దార్ వారే చెప్పారు.కానీ వారిపై ప్రభుత్వ భూమి ఆక్రమణ కేసులు ఎందుకు నమోదు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూమి ఆక్రమించి అనుభవిస్తున్న అక్రమదారులపై చట్టపరమైనచర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**అరకులోయ, జనవరి 9, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు నేతృత్వంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నిర్వాహకులు, విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు ఈ సంబరాల్లో పాల్గొని వేడుకను వైభవంగా జరుపుకున్నారు. ప్రకృతికి, పంటలకు కృతజ్ఞతలు తెలిపేందుకు.శీతాకాలం ముగిసి ఉత్తరాయణం ఆరంభం అయిందని సూచించడానికి జరుపుకునే ఈభోగి, సంక్రాంతి, కనుమ పండగలకు సంబంధించిన సంక్రాంతి సంబరాలను విద్యార్థినీల కోలాహలం నడుమ ముందస్తు సంక్రాంతి సంబరాలు కన్నుల పండువగా జరిగాయి.ముందస్తు సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని విద్యార్థినీలు ప్రదర్శించిన డిస్నా నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.వేడుకల్లో భాగంగా అరకులోయ తహసిల్దార్ కె.కుమారస్వామి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు,అధ్యాపకులు, మహిళా అధ్యాపకులంతా కలిసి పూజలు నిర్వహించి భోగి మంటలు వేశారు. అనంతరం ఆటపాటలు, కేరింతలతో కళాశాల ప్రాంగణం ఒక్కసారిగా సందడే సందడిగా మారింది.ఈ సందర్భంగా నిర్వాహకులు విద్యాశాఖ ఉద్యోగులు, ఈ ప్రాంతీయులు, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దారు కె.కుమారస్వామి,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పట్టాసి. శంకరరావు,ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ సుందరి రాణి,డాక్టర్ స్వర్ణలత,డాక్టర్ సుభాన్, డాక్టర్ బలరాం, డాక్టర్ మురళీకృష్ణ, నాగబాబు, వై. విజయలక్ష్మి, జ్యోతి రక్షిత, అన్నపూర్ణ, ప్రణీత, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దూకులపాడు పాఠశాలలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు..





**నరసన్నపేట, జనవరి 9, మేజర్‌న్యూస్:** దూకులపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల పి అప్పలనాయుడు ప్రసంగం ఆకర్షించింది. తన తొలిపలుకులుతో వేడుకలను ప్రారంభించారు. సంక్రాంతి పండుగ వెనుక ఉన్న సామాజిక, సాంస్కృతిక ప్రాధాన్యతను ఆయన వివరించారు. కార్యక్రమ ముగింపులో ఆయన చేసిన 'మలిపలుకులు' సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతూ, పండుగ విశిష్టతను రక్షిత్తించే రీతిలో ఆయన చేసిన ప్రసంగానికి అందరూ మంత్రముగ్ధులయ్యారు. మన సంప్రదాయాలను గౌరవించడం ద్వారానే ఉన్నతమైన విలువలు అలవడతాయని ఆయన ఉద్ఘాటించారు.వేడుకల విశేషాలు: ముగ్గుల సందడి: పాఠశాల ప్రాంగణమంతా విద్యార్థినులు వేసిన రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో కళకళలాడింది. వేషధారణలు: తెలుగుదనం ఉట్టిపడేలా విద్యార్థులు ధరించిన సంప్రదాయ వస్త్రధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కారానికి జనతా వారధి

## - బిజెపి జనతా వారధి జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్



**రణస్థలం, జనవరి 9, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆలోచన మేరకు రాష్ట్రం లో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి గా పనిచేసి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టి పరిష్కారం అయ్యేలా బిజెపి పార్టీ తన వంతు పాత్ర పోషించడానికి ఉద్దేశించిన కార్యక్రమం జనతా వారధి. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఆదేశాలు మేరకు విశాఖపట్నం జిల్లా బిజెపి కార్యాలయం లో జనతా వారధి జోనల్ ఆఫీసు ను ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ప్రారంభించారు. తదుపరి ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు పరుశరామ్ రాజు, రాష్ట్ర కార్యదర్శి ఉమ్మిడి సుజాత, పొలిమేర శ్రీనివాస్, దాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట హైస్కూల్లో అంబరాన్ని అంటిన సంక్రాంతి వేడుకలు



**రావికమతం, జనవరి 9, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోట జిల్లా పరిషత్ హై స్కూల్ లో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. శనివారం నుంచి సంక్రాంతి సెలవులు కావడంతో విద్యార్థులు అనాదిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం భోగి మంటలు వేసి రంగవల్లులతో పాఠశాల ఆవరణ అలంకరించారు.. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సినిమా గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ రాను రాను సంక్రాంతి వైభవం తగ్గుతుందన్నారు. విద్యార్థులకు పాఠశాలలో సంక్రాంతి సాంప్రదాయం గుర్తు చేయడం వల్ల మళ్లీ సంక్రాంతి సంబరాలు చిగురుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ చిరంజీవి ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు లు మంజూరు చేసిన 20 లక్షల రూపాయలు నిధులతో నిర్మాణం కానున్న వాకింగ్ ట్రాక్ కు ఎమ్మెల్యే రాజు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పి వీఎస్ ఎన్ రాజు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన్న కొండ నాయుడు , నియోజకవర్గ తెలుగు మహిళ కోట నిలవేణి, మాజీ ఎంపీటీసీ బంటు శీను తదితరులు పాల్గొన్నారు.

## మెళియాపుట్టిలో మండల బడ్జెట్ ఆమోదం



**మెళియాపుట్టి, జనవరి 9, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి ఎంపీడీఓ కార్యాలయంలో 2026-27 మండల పరిషత్ అంచనా బడ్జెట్పై శుక్రవారం సమావేశం జరిగింది. ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ అధ్యక్షతన బడ్జెట్ వివరాలను ఎంపీడీఓ పి.నరసింహ ప్రసాద్ 2025-26 సంవత్సరాల, 2026-27 సంవత్సరాల అంచనా బడ్జెట్ను ప్రవేశపెట్టారు. సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు పాడి అప్పారావు, ఎస్. ఆది నాయుడు, ఎంపీటీసీలు .తదితరులు పాల్గొన్నారు.

# జూదమాడుతున్న ఆరుగురు అరెస్ట్...



**నరసన్నపేట, జనవరి 9, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం కోమర్తి గ్రామంలో జూదమాడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు నరసన్నపేట పోలీసులు తెలియజేశారు. వీరు వద్ద నుండి 19660 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై 2 శేఖర్ రావు తెలియజేశారు. సంక్రాంతి సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో జూదము, కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# ఐటీడీఏ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్



**అరకులోయ, జనవరి 9, మేజర్‌న్యూస్:** పాడేరు ఐటిడిఎ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది.వారపు సంత రోజు శుక్రవారం నాడిక్కడి గిరిజన సంస్కృతి మ్యూజియం ప్రవేశ ద్వారం ముంగిట భోజన విరామ సమయంలో తమ న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన సంస్కృతి మ్యూజియంలో దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న గిరిజన కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు.చట్ట ప్రకారం కార్మికులకు కనీస వేతనం 26,000 రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.చట్ట ప్రకారం పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలు అమలు చేయకుండా ఐటిడిఏ అధికారులు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలో ఈ విషయంపై పిఎఫ్ ఈఎస్ఐ ప్రధాన కార్యాలయాలకు ఫిర్యాదు చేశామన్నారు. పద్మాపురం,కొత్తవలస హెచ్ ఎన్ టి సి కార్మికులకు 2010- 11వ సంవత్సరం పిఎఫ్ కార్మికుల వాటా జీతాల్లో కటింగ్ చేసి పిఎఫ్ ఖాతాకు జమ చేయలేదని ఆయన గుర్తు చేస్తూ జమ చేయకుండా ఆఫీస్ వద్ద ఉంచుకున్న వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అనేకసార్లు పిఎఫ్ సమస్యపై ప్రభుత్వ ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లామని,గ్రీవెన్స్ డే సందర్భంగా ఫిర్యాదు చేసిన విలువ లేకుండా పోయిందని ఆయన తెలిపారు.ఇప్పటికైన కనీస వేతనం 26,000 రూపాయల వంతున కార్మికులకు చెల్లించాలన్నారు. కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ రేయింబవళ్లు కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం చెల్లించడంలో మాత్రం అధికారులు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆయన విమర్శించారు.గిరిజన సంస్కృతి మ్యూజియం ఆదాయం ఇతరత్ర కార్యకలాపాలకు వెచ్చించడంలో చూపుతున్న శ్రద్ధ అక్కడే పని చేస్తున్న కార్మికులకు చట్టప్రకారం వేతనాలు చెల్లించడంలో, పిఎఫ్ సమస్యను పరిష్కరించడంలో చూపడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్మికులు సమ్మె బాట పట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఇప్పటికే వినతిపత్రం రూపంలో సంబంధీకులకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని వి ఉమామహేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మికుల సంక్షమ సంఘం ప్రతినిధులు దాడి రాజు, బృంద, కమల, వంతల. రాజు, జయరాజు తదితరు పాల్గొన్నారు.

## హెరిటేజ్ పాడి రైతులకు సంక్రాంతి బోనస్ మరియు హెరిటేజ్ డైరీ క్యాలెండర్లు పంపిణీ



**అచ్చుతాపురం, జనవరి 9, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామంలో హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు గ్రామ సర్పంచ్ శరగడం శివ బాబు నాయుడు చేతుల సంక్రాంతి బోనస్ 1.35 మీదగా పంపిణీ చేయడం జరిగింది హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ లో పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడి రైతుకు కృత్రిమ గర్భధారణ రాయితీ పైన రూపాయలు 50/లకే చెయ్యబడును అదేవిధంగా కృత్రిమ గర్భధారణ (ఆడ దూడ పోట్టేటందుకు) రాయితీ పైన 500 రూపాయలు లకు చెయ్యబడును హెరిటేజ్ డైరీ అన్ని విధాలుగా రైతు కష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ లో సభ్యత్వం ఉన్న పాడిరైతుకు యాక్సిడెంట్లో మరణించినట్లయితే రెండు లక్షల రూపాయలు అదేవిధంగా సహజం సహజంగా మరణిస్తే అయితే 50 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమములో కె శ్రీనివాసరావు బి అప్పారావు ఎస్ రామ నాయుడు ఎస్ శ్రీరామ్ మూర్తి కే నాగు ఏ రాము ఎస్ నారాయణమూర్తి పి పారు నాయుడు కే నాగు కే ధర్మరాజు మొదలైన రైతులు పాల్గొన్నారు.

## మినర్వా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**నర్సీపట్నం, జనవరి 9, మేజర్‌న్యూస్:** స్థానిక శారదా నగర్ లో గల మినర్వా పాఠశాల లో యాజమాన్యం స్కూల్ ఆవరణలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు ఎంతో కన్నుల పండుగ జరిగాయి. గ్రామీణ నేపథ్యంలో సందడిగా జరుపుకునే భోగి సంక్రాంతి కనుమ పండుగ విశేషాలను వాటి చారిత్రిక సాంస్కృతిక ప్రాధాన్యతను ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ జహీదా విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో వచ్చి చూపురులను ఎంతో అలరించారు. పూర్వ ప్రాథమిక విద్యార్థులకు భోగిపళ్ళు ను ఉపాధ్యాయులు నిర్వహించారు. హరిదాసు వేషధారణతో చిన్నారులు భోగి సంక్రాంతి కనుమ విశేషాలను తెలియజేశారు. రంగోలి ముగ్గుల పోటీలు గాలిపటాలు ఎగురవేయడం వంటి పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కూడా పాఠశాల నిర్వహకులు ముత్యాలమురళీకృష్ణ బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను చిన్నారులకు పాఠశాలల్లో నిర్వహించే ఈ ముందస్తు సంక్రాంతి సంబరాల ద్వారా తెలియజేసే అవకాశం కలుగుతోందని తద్వారా ఉత్తమ భావిభారత పౌరులను తయారు చేసే అవకాశం తమకు కలుగుతోందని చెప్పారు. ముందస్తు సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పారిపిల్లమ్మ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

- రెండు రౌండ్లు చోడపల్లి ఘనవిజయం - మ్యాచ్ గా 48 పరుగులు చేసిన గెంజి అర్జున్ - ఆరు ఓవర్లకే 105 పరుగులు చేసిన చోడపల్లి టీము - పరుగులు చేసిన గెంజి అర్జున్‌కు - గుర్రాల శివ చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందించారు



**అచ్చుతాపురం, జనవరి 9, మేజర్‌న్యూస్:** మండలంలో చీమలాపల్లి లో పారిపిల్లమ్మ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బుధవారం జరిగింది సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని ఈ టోర్నమెంట్ నిర్వహించారు చోడపల్లి వెంకటాపురం మధ్య జరిగిన మ్యాచ్లో చోడపల్లి టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసి నిర్ణయించిన ఆరు ఓవర్ లో 105 పరుగులు పరుగులు చేశారు వెంకటాపురం టీం 77 పరుగులకే వెన్న తిరిగింది ఈ మ్యాచ్ 7సిక్స్ లు 2ఫోర్లు48 పరుగులు చేయడంతో మేన్ అఫ్ ది మ్యాచ్ గంజి అర్జున్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది కి తూర్పు కాపు సంఘం. తెలుగుదేశం పార్టీ చెములపల్లి యువ నాయకులు గుర్రం శివ చేతుల మీదుగా మేన్ అఫ్ ది మ్యాచ్ సీల్డ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వహణ సభ్యులు గుర్రాల శివ, పారిపల్లి శ్రీను, మామిడి వంశీ,గుర్రాల శీను, పెయ్యల మోహన్ పారిపల్లి గణేష్, కంఠం రెడ్డి ఉపేంద్ర కంఠం రెడ్డి ఉపేంద్ర, నగిరెడ్డి శంకర్ పరువులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మునగపాక ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం





**మునగపాక, జనవరి 9, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల పరిషత్ అధ్యక్షులు మల్ల జయలక్ష్మి పై శుక్రవారం వైసిపి ఎంపిటిసిల బృందం శుక్రవారం అవిశ్వాస తీర్మానం నోటీసు ఎంపీడీవో ఏం ఉషారాణి కి అందజేశారు, ఈ సందర్భంగా వైసీపీ ఎంపీటీసీలు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఫ్యాన్ గుర్తుపై కలిసి అప్పుడు వైసిపి ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు ( కన్నబాబు), రాష్ట్ర వైసీపీ కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, తదితరు పెద్దలు అందరూ కూర్చొని మల్ల జయలక్ష్మని ఎంపీపీగా ప్రపోజల్ చేసినాము, అయితే మాతో కలవకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం, జరిగిన పార్టీ ఆదేశాల మేరకు మేము పట్టించుకోలేదు, మొన్న స్థానిక ప్రజా ప్రతినిధుల కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా వైసీపీ ఎంపీటీసీలకు చెప్పకుండా జనసేనలో పార్టీలో జాయిన్ అయ్యారు,ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఏకగ్రీవం కావడంతో, మళ్లీ జనసేన ఒక సంవత్సరం పాటు ఉండి, మళ్లీ జనసేన పార్టీకి రాజీనామా చేసి, మళ్లీ మా వైసీపీ ఎంపీటీసీలు చెప్పకుండా వైసీపీలో జాయిన్ అయ్యారు, కనీసం మాకు ఒక మాట అయినా కూడా చెప్పకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం, రాష్ట్ర వైసీపీ పార్టీ ఆదేశాలు, పాటించకపోవడం, మొన్న మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్ లో ఉంచడం, వంటి ధర్నాలు,నిరాహార దీక్షలో పాల్గొనకుండా ఉండడం వంటి నిర్ణయాలతో మేము ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగిందని వైసీపీ ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, మద్దాల వీరు నాయుడు, కాండ్రేగుల కిరణ్, మల్ల కాశి సురేష్, మొల్లేటి కృష్ణవేణి, బొడ్డెడ హైమావతి, కాండ్రేగుల వెంకటలక్ష్మి, ఇల్లా శిరీష, కర్రి సంజీవి, శరగడం అప్పలనర్స, తదితరులు సంతకాలతో కూడిన తీర్మానాన్ని ఎంపీడీవో ఎం ఉషారాణి సమర్పించారు, అనకాపల్లి ఆర్డీవో అయ్యేషా నకు కూడా ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం అందజేశారు, ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇల్లా నాగేశ్వరరావు, మొల్లేటి నారాయణరావు, బొడ్డేడ బుజ్జి,పల్లి అప్పలనాయుడు, మొల్లేటి శంకర్, శరగడం జగన్నాథరావు,కర్రి మురళి,శ్రీపతి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభత్సహాలు చేసిన మాడుగుల శాసనసభ్యులు

**: బండారు సత్యనారాయణమూర్తి**



**విమాడుగుల, జనవరి 9, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలంలో నాలుగు కోట్ల 34 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు ఈ కార్యక్రమంలో గాదిరాయి లో విశాఖ డైరీ పాడి రైతులకు పండగ బోనస్ పంపిణీ పెద్దేరు కాలువ కాంగ్రెట్ పనులు ప్రారంభోత్సవం చేశారు తిరువాడ ఎంపియుపి స్కూల్ ప్రహరి గోడ ప్రారంభోత్సవం పంచాయితీ అనుకురులో ఎంపీయుపి స్కూల్ ప్రహరి గోడ ప్రారంభించారు జాలంపల్లి లో కూటి కొండమ్మ అమ్మవారు గుడి నుండి పాతజాలం పల్లి వరకు 55 లక్షలురోడ్డుకు శంకుస్థాపన మేడ వీధి నుండి చిన్న పిట్ట గడ్డ వరకు 55 లక్షలతో రోడ్డకుశంకుస్థాపన గొప్పల పాలెం లో వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం గొప్పూరు వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం శంకుస్థాపన వమ్మలి గ్రామంలో వాటర్ ట్యాంక్ అంగన్వాడి బిల్డింగ్ రైతు సేవ కేంద్రం ప్రారంభోత్సవం గాదిరాయిగ్రామం లో గోకుల్ షెడ్ ప్రారంభోత్సవం ఎం కృష్ణాపురం లో కాంపౌండ్ వారి ప్రారంభించడం మ్యాజిక్ డ్రైనేజ్ ప్రారంభోత్సవం సుమారుగా నాలుగు కోట్ల 34 లక్షలతో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి చేశారు ఈ కార్యక్రమంలో పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దిపల్లి జగ్గారావు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ జడ్పిటిసి కిమిడి రమణమ్మ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉండూరు దేముడు జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గట్రెడ్డి శివాజీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు క్లస్టర్ ఇంచార్జ్ వడ్డీ రాజకుమార్ బీసెట్టి విజయలక్ష్మి ఆర్ఎంసి వన్ చైర్మన్ పల్లా శ్రీనివాసరావు జాలంపల్ సర్పంచ్ జి దారా మల్లేశ్వరి చిన్ని వమ్మలి సర్పంచ్ సుంకరి సింహాచలం నాయుడు కింతలి ఎంపీటీసీ మై చర్ల సన్యాసినాయుడు ఆవురువాడ సర్పంచ్ కిమిడి త్రిమూర్తులు దొర ఎంపిటిసి చదలకృష్ణ దొర మాజీ ఎంపీటీసీ కళ్యాణ్ చక్రవర్తి జాలంపల్లి మాజీ ఎంపీటీసీ టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు బాణం భీమన్న దొర మరువాడ ఈశ్వరరావు వై సత్య రావు గండి పడాల సంతోష్ ఆర్డబ్ల్యూఎస్ డిఇ ప్రకాష్ ఏ శ్రీనివాసరావు ఎంఈఓ దేముడమ్మ ఈశ్వరరావు ఐసిడిఎస్ పిఓ ఐసిడిఎస్ సూపర్వైజర్ కాంట్రాక్టర్ పతి సురేష్ జనసేన బిజెపి కూటమి నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ముగిసిన ఎల్. వి. ఆర్ డిగ్రీ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ సేవా శిభిరం



**నరసన్నపేట, జనవరి 9, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఎల్వీఆర్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవలు భాగంగా శుక్రవారం ముగింపు సందర్భంగా మెగా మెగా రక్తదాన శిబిరం గవర్నమెంట్ హాస్పిటల్ రిమ్స్ శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ ఆరంగి మురళి ప్రారంభించి రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలు కాపాడేవారు మీరు అవుతారని అందరూ రక్తారం చేయడం ద్వారా ప్రాణాలు నిలపడంతో పాటు మీరు ఆరోగ్యంగా ఉంటారని ప్రస్తుతం రక్తదానం ప్రతి ఒక్కరు కూడా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ సుమారు 30 మంది రక్తదానం చేశారు అనంతరం వాలంటరీస్ అందరికీ సర్టిఫికెట్స్ అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. ప్రసాద్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. మోహన్ రావు మరియు అధ్యాపకు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవ శిబిరం ముగింపు కార్యక్రమం జరిగినది.

## ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ ను కలిసిన పెందుర్తి వైసీపీ నాయకులు

**పరవాడ, డిసెంబర్ 9, మేజర్‌న్యూస్:** కాకినాడ జిల్లా లో ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు ని వారి స్వగృహం లో పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ , పెందుర్తి



ముఖ్య వైసీపీ నాయకులు , వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి , మాడుగుల మరియు పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలికులు పైల శ్రీనివాసరావు దుశ్శాలువ తో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కన్నబాబు కి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెందుర్తి నియోజకవర్గంలో పలు విభాగాలలో కొత్తగా నియమించిన నాయకులను, కార్యకర్తలు ను ఆయనకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా మాడుగుల మరియు పాయకరావుపేట నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి, నియామక కమిటీలు గురించి వారితో చర్చించారు.ఈ కార్యక్రమంలో పరవాడ జడ్పిటిసి పైల సన్యాసిరాజు, రాష్ట్ర కార్యదర్శి గండి రవి, వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, పరవాడ మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కోనరామారావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, పెదమూషిడివాడ సర్పంచ్ పల్లా అప్పారావు నాగమణి, రాష్ట్ర సోషల్ మీడియా అధికార ప్రతినిధి కర్రి నరసింగరావు, జీవీఎంసీ 85వ వార్డు వైసీపీ ఉపాధ్యక్షుడు గంజి సురేష్, వై.సి.పి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు ఉన్నత పాఠశాల లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**– ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మామిడి**



**కొత్తూరు, జనవరి 09, మేజర్‌న్యూస్:** కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ యం వై గోవిందరావు అధ్యక్షతన ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలా పాఠశాల లో సంక్రాంతి సంబరాలు జరుపు కోవడం సంతోషం గా ఉందన్నారు. సంక్రాంతి సంబరాలు నిర్వహణ కోసం ఎమ్మెల్యే 15 వేల రూపాయలు విరాళం గా యం ఇ ఓ గోవిందరావు కు అందజేశారు. విద్యార్థినుల చేత రంగవల్లుల ముగ్గులు పోటీలు నిర్వహించారు. కార్యక్రమం లో హెచ్ యం వై గోవిందరావు, యం ఇ ఓ గోవిందరావు, మండల దేశం నేతలు ఆగతముడి మాధవరావు, మాతల గాంధీ, టోంపల తిరుపతిరావు,వై గోపాలదాసు నాయుడు, చింతాడ కోటేశ్వరరావు, అరుబోలు దశరథరావు, లోతుగెడ్డ తాతాబాబు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు డిగ్రీ విద్యార్థినీలు



**అరకులోయ, జనవరి 9, మేజర్‌న్యూస్:** తమ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీలు జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్టు స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు తెలిపారు. కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించిన ఆయన విలేకరులతో శుక్రవారం మాట్లాడుతూ కాకినాడలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా మైదానంలో ఈ నెల 8వ తేదీన నిర్వహించిన ఓపెన్ కేటగిరి విభాగంలో ఇండియా ట్రైబ ల్ గేమ్స్ లో జాతీయ స్థాయిలో ఖేలో ఇండియా పోటీలకు విద్యార్థినీలు ఎంపికయ్యారన్నారు.పిడి ఎల్.జ్యోతి శిక్షణలో జావలిన్ త్రో లో టి.జ్యోతిక (బీకాం సెకండ్ ఇయర్) ప్రథమ స్థానం, డిస్కస్ త్రోలో టి.జ్యోతిక (బీకాం సెకండ్ ఇయర్) ప్రథమ స్థానం,పి.నీలవేణి (బిఎస్సీ మ్యాచ్ ఫస్ట్ ఇయర్) ద్వితీయ స్థానంలో, 5 కిలోమీటర్ల పరుగు పందెంలో బి.శ్రావణి కుమారి (బిఎస్సి జువాలజీ ఫస్ట్ ఇయర్) ద్వితీయ స్థానం నిలిచినట్టు ఆయన వివరించారు. క్రీడా పోటీల్లో విజయం సాధించిన ఈ విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## విజ్ఞాను లో అలరించిన ముందస్తు సంక్రాంతి సందడి





**నరసన్నపేట, జనవరి 9, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని విజ్ఞాన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆకర్షనీయంగా తయారయ్యారు. చిన్నారులు ప్రదర్శించిన హరిదాసు వేషధారణ అమితంగా ఆకర్షించింది. విద్యార్థులు పాఠశాల ఆవరణలో ప్రదర్శించిన రంగవల్లులు పలువురిని ఆకర్షించాయి. అద్భుతమైన ముగ్గులతో సంక్రాంతి శోభను విద్యార్థులు తీసుకొచ్చారు. రంగవల్లుల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పాఠశాల యాజమాన్యం అందించింది. అనంతరము పాఠశాల ఆవరణలో ముందస్తు భోగి సంబరాలు నిర్వహించారు. పాఠశాలలో సంక్రాంతి సందడి నెలకొంది. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం ఆనందోత్సాహాలతో సంక్రాంతి పండుగను ఆహ్వానించారు. రాబోయే భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా ఆనందంగా, జరుపుకోవాలని పాఠశాల యాజమాన్య ప్రతినిధులు బాడన నారాయణరావు, పంగ సత్యం, కలివరపు రామకృష్ణ, ఇప్పిలి రవికుమార్ సంక్రాంతి శుభాకాంక్షలు విజ్ఞప్తి చేశారు.

## భట్లపూడిలో పంచాయతీ భవనం ప్రారంభం

**– రూ.39 లక్షల మండల నిధులతో నిర్మాణం పూర్తి**

**– సుమారు 20 ఏళ్ళ గ్రామస్థుల కల సాకారం**



**అనకాపల్లి, జనవరి 9, మేజర్‌న్యూస్:** మండలంలోని భట్లపూడి గ్రామంలో 20 ఏళ్లుగా అసంపూర్ణంగా పునాదులకే పరిమితం అయిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం గ్రామ ఎంపీటీసీ సభ్యులు ముమ్మన అప్పలనాయుడు కృషితో ఎంపీపీ గొర్లి సూరిబాబు చొరవతో రూ.39 లక్షల మండల నిధులతో ఎట్టకేలకు నిర్మాణం పూర్తయి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు, జిల్లా పరిషత్ వైస్ చర్చ పర్సన్ బీశెట్టి వెంకట సత్యవతి, ఎంపీపీ గొర్లి సూరిబాబు, ఎంపీడీఓ పి.ఆశాజ్యోతి, గ్రామ సర్పంచ్ గొంతిన సాజావతి సత్యరావు, ఎంపీటీసీ సభ్యులు ముమ్మన అప్పలనాయుడు, ఉప సర్పంచ్ దొడ్డి నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు నోట్ల శంకర్ శేఖరరావు, ముమ్మన వెంకట వర గణేష్, మాజీ ఎంపీటీసీ జెర్రిపోతుల ఉమా మహేశ్వరీ, వార్డు నెంబర్ గోపాలపిల్లి కన్నారావు, గండిబోయిన సత్యనారాయణ, పందూరి రఘు, శంకరరావు, గిడుతూరి నవీన్, బాదంపప్పు శ్రీనివాస్, తాచుపల్లి శ్యామ్, కూటమి నాయకులు చదరం నాగేశ్వరరావు, కర్రి బాబి, కోన శ్రీనివాసరావు, నందారపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలి

**: మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**

**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 9, మేజర్‌న్యూస్:** సంక్షభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షమం, అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న ఘనత కూటమిదేలి పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే కొణతాల అన్నారు. శుక్రవారం మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతుల మీదగా అనకాపల్లి నియోజకవర్గ, అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెం, కోడూరు గ్రామ సాలాపు సన్యాసమ్మ, తిర్రి రవణ అప్పారావు, నీలి నానాజీ ముగ్గురు లబ్ధిదారుకు గాను 1,23,094/- రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కును లబ్ధిదారుని ఇంటి వద్దకు వెళ్లి ఏపీయూ ఎఫ్ఐడిసి చైర్మన్ పీలా గోవింద సత్య నారాయణ కలిసి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ఆపరేషన్లు చేయించుకోలేని నిరుపేదలకు, ఖరీదైన వైద్యం పొందలేని రోగులకు కొండంత అండగా, అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడం కోసమే సీఎం సహాయ నిధి అని అన్నారు. ఈ 18 నెలలకాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో వందల మందికి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ సహాయం కొనసాగుతుందని తెలిపారు. సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అనకాపల్లి మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కొణతాల రామకృష్ణ అందించిన

## మూలపేటలో వీధిలైట్లు ఏర్పాటు



మునగపాక, జనవరి 9, మేజర్ న్యూస్: మండలంలో మూల పేట గ్రామంలో మెయిన్ రోడ్డు మొత్తం మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సర్పంచ్ బిసెట్టి గంగ అప్పల నాయుడు మరియు పంచాయతీ పాలకవర్గం సభ్యులు దగ్గరుండి ఎల్ఈడి బిమాక్స్ లైట్లు వేయించడం జరిగింది మా పంచాయతీ పాలకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఈరోజు వరకు గ్రామం తో పాటు పాక దిబ్బలకుకూడా విద్యుత్తు వెలుగులు కు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు పారిశుధ్య మరియు త్రాగునీటిపై మా పంచాయతీ పాలకవర్గం ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ఆడారి సత్యనారాయణ తో పాటు ఎల్లపు నాగేశ్వరరావు బొడ్డేడ ఆదికుమార్ పాల్గొన్నారు.

## ఎర్రవరంలో గ్రామసభ కొత్త పట్టా దారి పాస్ పుస్తకాలు పంపిణీ



అచ్యుతాపురం, జనవరి 9, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనవరి 2, 2026న ప్రారంభించిన రాష్ట్ర చిహ్నంతో (రాజముద్రతో) కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, అచ్యుతాపురం మండలం, ఎర్రవరం గ్రామంలో గ్రామసభ నిర్వహించి పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమ ముఖ్యాంశాలు: ప్రభుత్వ ఆదేశాలు: ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జరిగింది. భూ రికార్డుల్లోని తప్పులను సరిదిద్దడం, రైతులకు స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించడం దీని ముఖ్య లక్ష్యం. గ్రామసభ నిర్వహణ: గ్రామ రెవెన్యూ అధికారులు డిప్యూటీ తాసిల్దారు శ్యామ్ , వి ఆర్ ఓ జగన్ గారు) గ్రామ స్థానిక కూటమి నాయకులు గుడేల కనకారావు , అగ్గాల భాస్కరరావు , అగ్గాల హనుమంతరావు , గ్రామ పెద్దలు కలిసి గ్రామసభలో లబ్ధిదారులకు నేరుగా పాసుపుస్తకాలను అందించారు.

## మునగపాకలో టిడిపి ప్రజా దర్బార్



మునగపాక, జనవరి 9, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మునగపాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ మరియుమండల తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది. . ఈ ప్రజా దర్బార్ లో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి లాలం భవాని భాస్కర్,నియోజకవర్గ పరిశీలకులు బోండా జగన్నాథం ,రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెంటకోట విజయ్,పీలా తులసీరామ్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ దొక్కా నాగభూషణం, శ్రీకాళహస్తి డైరెక్టర్ బిలా ప్రవంతి, మండల టిడిపి నాయకులు మల్ల వరహా నర్సింగరావు, ఆడారి ఆనంద సన్యాసినాయుడు, ఆడారి జగన్నాథరావు, మల్ల శేషు, ఆడారి యోగేశ్వరరావు, మునగపాక గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడు, దాడి శివ, ఆడారి బాలాజీ ,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా అనురాధ



అచ్యుతాపురం, జనవరి 9, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా నునపర్తి గ్రామ సర్పంచ్ చుక్కా అనురాధ ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు గురువారం ఉత్తర్వులు అందజేశారు. వైసీపీ నుండి వచ్చిన ఆమె గత కొన్నాళ్లుగా బీజేపీలో చురుగ్గా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి, ప్రజల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న అనురాధని జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా అవకాశం కల్పించారు. అధిష్ఠానం, స్థానిక బీజేపీ నేతలు తనపై పెట్టిన నమ్మకానికి తగినట్టుగా పార్టీకి సేవలందిస్తానని ఈ సందర్భంగా అనురాధ పేర్కొన్నారు.

## సంక్రాంతికి విశాఖ డెయిరీ పాల రైతులకు రూ.27 లక్షల బోనస్

### - రైతుల సంక్షమమే విశాఖ డెయిరీ లక్ష్యం పాల సంఘం అధ్యక్షుడు శనివాడ జగన్నాథరావు



అచ్యుతాపురం, జనవరి 9, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మడుతూరులో విశాఖ డెయిరీ పాల రైతులకు రూ. 27.1. లక్షల బోనస్ను విడుదల చేసినట్లు పాల సంఘం అధ్యక్షులు శనివాడ జగన్నాథరావు తెలిపారు. విశాఖ డెయిరీ పాడి రైతులకు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తూ, వారి సంక్షమం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధికి విశాఖ డెయిరీ గణనీయంగా సహకరిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా ట్రస్టు ద్వారా పాడి రైతులకు వైద్య సదుపాయాలు, వారి పిల్లలకు ఉపకార వేతనాలు, పశువులకు ఇన్సూరెన్స్, పశువుల దాణా సబ్సిడీ వంటి పలు సంక్షమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీవేణి, శనివాడ చిన్ని, పాల సంఘం డైరెక్టర్లు జనపరెడ్డి సత్యారావు, పారిపల్లి బుచ్చిబాబు, నూనె అప్పారావు, జమ్ముల రాంబాబు, ఇందల సూరిబాబు, శనివాడ సత్తిబాబు, పారిపల్లి కోటేశ్వరరావు, మోటూరు నూకరాజు, మోటూరు రమణ, జేఓ పడాల గురునాథరావు, సూపర్వైజర్ శ్రీను, వేతన కార్యదర్శి మోటూరు చిన్న రమణ తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పటిష్ట నిఘా

### - పండగల పేరుతో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం : డీఎస్పీ శ్రీనివాసరావు



అనకాపల్లి , జనవరి 9, మేజర్‌న్యూస్: శుక్రవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, నర్సీపట్నం సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ పి. శ్రీనివాసరావు , నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి రేవతమ్మ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కలిసి నర్సీపట్నం మండల పరిధిలోని దవునూరు చెక్ పోస్ట్, ఏటి గైరంపేట , రావణపల్లి, గబ్బడ మరియు పాకలపాడు గ్రామాల్లో డ్రోన్ కెమెరాలసహాయంతో విస్తృత సర్వే మరియు తనిఖీలు చేయడం జరిగిందని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. అనుమానిత వాహనాలు ప్రాంతాలను వ్యక్తులను పరిశీలించామని తెలిపారు. ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆయా గ్రామాల్లో ఎటువంటి అక్రమ కార్యకలాపాలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, అలాగే రానున్న పండగల నేపథ్యంలో పేకాట, కోడిపందాలు, గంజాయి రవాణా నిల్వ మరియు విక్రయాలు వంటి నిషేధిత కార్యక్రమాలు జరగకుండా అరికట్టడమే ధ్యేయంగా తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తూ, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించి శాంతియుతంగా పండగలను జరుపుకోవాలని ప్రజలను కోరారు.

## ఎన్టిపిసిల్లో బాలికలకు రత్నం వింటర్ వర్క్షాప్ కార్యక్రమం



పరవాడ, జనవరి 9, మేజర్‌న్యూస్: సింహాద్రి ఎన్టిపిసి సింహాద్రి రత్నం వింటర్ వర్క్షాప్ 2026 ఎన్టీపీసీలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ను ప్రాజెక్ట్ హెడ్ అయోస్కాంటా జెనా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రత్నం వింటర్ వర్క్షాప్ వంటివాటి లో పాల్గొనే వారి సంభావ్య మరియు పండితులైన నాయకత్వ లక్షణాలను గుర్తించడానికి పాల్గొనేవారిని ప్రేరేపించడం. ఎన్టిపిసి సింహాద్రి యొక్క ప్రధాన సిఎస్ఆర్ చొరవని అన్నారు. రత్నం వింటర్ వర్క్షాప్, యువతుల మధ్య నాయకత్వం, విశ్వాసం మరియు సంపూర్ణ అభివృద్ధిని ప్రోత్సహించడానికి రూపొందించబడింది, భవిష్యత్తులో మార్పు తయారీదారులుగా మారడానికి వాటిని సాధికారికంగా. వర్క్షాప్ 118 మంది బాలికల నుండి 188 మంది బాలికలను ప్రాతినిధ్యం వహిస్తున్న 118 మంది బాలికల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు పాల్గొన్నారు. రోజు ఒక వ్యక్తి యొక్క అభివృద్ధి నిపుణుడు నేతృత్వంలోని ఒక ఆకర్షణీయమైన మరియు ఇంటరాక్టివ్ సెషన్ను కలిగి ఉంది, స్వీయ-విశ్వాసం, పునరావాసం, సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు స్వీయ-విలువ యొక్క బలమైన భావం. నిర్మాణాత్మక కార్యకలాపాలు మరియు చర్చల ద్వారా, పాల్గొనేవారిలో వ్యక్తిగత అభివృద్ధి మరియు నాయకత్వం అభివృద్ధికి బలమైన పునాది వేయడానికి ఉద్దేశించిన సెషన్. రత్నం వింటర్ వర్క్షాప్ వంటి కార్యక్రమాల ద్వారా, ఎన్టిపిసి సింహాద్రి దాని నిబద్ధత మరియు విద్య మరియు నైపుణ్యం-భవనం జోక్యాల ద్వారా యువతుల సాధికారతకు దాని నిబద్ధతను పునర్నిర్మించడం కొనసాగిస్తుందని తెలిపారు.

## మాజీ జడ్పీటీసీ తెంటు సూర్యనారాయణ మృతి



బాడంగి, జనవరి 9 (మేజర్ న్యూస్) : మండలంలోని ముగడ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యులు తెంటు సూర్యనారాయణ గురువారం రాత్రి (తెల్లవారితే శుక్రవారం) రాత్రి 1.30 గంటలకు అనారోగ్య కారణాలతో కన్ను మూశారు. కీర్తిశేషులు, గౌరవ మాజీ శాసనసభ్యులు తెంటు జయప్రకాష్ సహోదరుడిగా, అలాగే బొబ్బిలి బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు చిన్నాన్నగా ఉన్న తెంటు సూర్యనారాయణ మృతి స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. గతంలో ఆయన జడ్పీటీసీగా, ఏఎంసీ చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తించి, బాడంగి మండల అభివృద్ధికి విశేష సేవలు అందించారు. ప్రజలకు అందు బాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. మృతదేహాన్ని శుక్రవారం ఉదయం 6 గంటలకు విశాఖపట్నం నుంచి ముగడ న్యూ కాలనీలోని స్వగ్రామ నివాసానికి తరలించగా, అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. తెంటు సూర్యనారా యణ మృతికి ఎమ్మెల్యే బేబీ నాయనతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఓదార్పు కలగాలని ప్రార్థించారు. అంత్యక్రియల సందర్భంగా బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు స్వయంగా పర్యవేక్షిస్తూ, విచ్చేసిన బంధుమిత్రులను పలకరిస్తూ ఏర్పాట్లు చేశారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి




బాడంగి, జనవరి9, మేజర్ న్యూస్ : మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశం శుక్రవారం బాడంగి వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీడీ డాక్టర్ రత్నాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల సమాఖ్యలో ఉన్న మహిళలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళలు తీసు కున్న రుణాలను పూర్తిగా ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకే వినియోగించు కోవాలని సూచించారు. చిన్న, సన్న కారు రైతులు లాభదాయక పంటల వైపు దృష్టి సారించేలా ప్రభుత్వం సరికొత్త విధానాలను రూపొందిస్తోందని తెలిపారు. రైతులు ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపేలా 250 నుంచి 300 కుటుంబాలను కలుపుకొని ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎం ఏ. రత్న కుమార్, సీసీలు, వీవోలు, గ్రామ సంఘాల ఓబీలు పాల్గొన్నారు.

## 'అడపా' మృతిపై సమగ్ర దర్యాప్తు చెయ్యండి : ఎమ్మెల్యే



చీపురుపల్లి జనవరి 9 మేజర్ న్యూస్ : గరివిడి మండలం కోడూరు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అడపా సూర్యనారాయణ మృతి పట్ల కుట్ర కోణం ఏమైనా ఉంటే సమగ్ర దర్యాప్తు చేయాలని పోలీస్ అధికారులకు శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు ఆదేశించారు. గత రెండు రోజులు కిందట అదృశ్య మైన మాజీ సర్పంచ్ సూర్యనారాయణ శుక్రవారం కోడూరు గ్రామ పొలిమేర చెరువులో శవమై తేలిన సూర్యనారాయణ మృతదేహాన్ని శుక్రవారం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సూర్యనారాయణ మృతి పట్ల అనుమానాస్పద కుట్ర కోణం ఏదైనా దాగి ఉంటే దర్యాప్తు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మాట్లాడుతూ సూర్యనారాయణ లాంటి సీనియర్ నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని కళా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, గరివిడి మండల పార్టీ అధ్యక్షులు సారేపాక సురేష్, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు, పైల బలరాం, మెరకముడిదాం, గుర్ల మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కస్తూరి పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ



మెరకముడిదాం జనవరి 9 మేజర్ న్యూస్ : మండలంలో గల కస్తూరి బా గాంధీ పాఠశాల విద్యార్థులకు, బాల మిత్ర ఫౌండేషన్ హైదరాబాదు వారు 3000 రూపాయలు విలువగల దుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. వీటిని మండల విద్యాశాఖాధికారులు ఎం . చంద్ర శేఖర్, టి.ధర్మ శ్రీను లు చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. అలాగే మరో స్వచ్ఛంద సంస్థ అయిన ఎమ్మార్ ఫౌండేషన్ సహకారంతో బుదరాయవలస పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు ఎం.రమణ 2000 రూపాయలు విలువగల దుస్తులను ఉచితంగా సింగిల్ పేరెంట్స్ విద్యార్థులు కు అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్, ధర్మ శ్రీనులు మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరని అన్నారు. ఈ పాఠశాల ప్రిన్సిపాల్, సహచర ఉపాధ్యాయులు కృషి ఫలితం వలనే ఈ పాఠశాల కు మంచి గుర్తుంపు వచ్చిందని అన్నారు. ప్రిన్సిపాల్ గౌస్య బేగం, మరియు పాఠశాల విద్యార్థులు దుస్తులు పంపిణీ చేసిన బాల మిత్ర ఫౌండేషన్ హైదరాబాదు వారికి, ఎమ్మార్ ఫౌండేషన్ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

## పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశం



విజయనగరం, జనవరి 9, మేజర్ న్యూస్ : జిల్లాలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయం నుండి జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, తహసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శనివారం సాయంత్రానికి జిల్లావ్యాప్తంగా కనీసం 80 శాతం పాసుపుస్తకాల పంపిణీ లక్ష్యాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రెవెన్యూ డివిజన్ల వారీగా పంపిణీ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, క్షేత్రస్థాయిలో ఏవైనా సాంకేతిక లేదా ఇతర సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి రైతులకు పుస్తకాలు అందేలా చూడాలన్నారు. జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రైతులందరికీ పార దర్శకంగా, వేగంగా పాసుపుస్తకాలు అందజే యడంలో తహసీల్దార్లు చొరవ చూపాలని, నిర్దేశించిన గడువులోగా పని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, ఆర్డీవోలు కీర్తి, సత్యవాణి, రామ్మోహన్ మరియు జిల్లాలోని వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొని, తమ పరిధిలో జరుగుతున్న పంపిణీ వివరాలను కలెక్టర్కు వివరించారు.

# చినబంటుపల్లి ఎంపియుపిలో సంక్రాంతి సంబరాలు



మెరకముడిదాం జనవరి 9 మేజర్ న్యూస్ : చినబంటుపల్లి ఎంపియుపి స్కూల్లో పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు ఆర్. రాంబాబు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్ర దాయబద్ధంగా తెలుగు ప్రజలు జరుపుకునే మూడు రోజుల పండగ సంక్రాంతి అని అన్నారు. భోగ భాగ్యములతో వెలసిల్లాలని భోగి పండుగ జరుపుకుంటారని, పండుగ పంటలు ఇండ్లకు వచ్చిన సందర్భంగా సంక్రాంతి జరుపుకుంటూ సంప్రదాయ బద్ధంగా పెద్దలకు తల్లిదండ్రులకు పూజరికాలు నిర్వహించుకుంటారని తెలిపారు . మూడవ రోజైన కనుమ పండుగ నాడు గోమాతలను పశు సంబంధమైన ఎద్దులు మొదలైన వాటిని పూజించి పండగ జరుపుకుంటారని అన్నారు. ఈ సంక్రాంతి గ్రామ ప్రజలకు అదేవిధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు రఘునాథరాజు, ఆంగ్ల ఉపాధ్యాయులు అప్పలనాయుడు, బయోసైన్స్ ఉపాధ్యాయిని ప్రసన్నకుమారి, తెలుగు ఉపాధ్యాయులు గోపాల్, ఎస్జీటీలు శ్రీదేవి, సూర్యకుమారి, ఎంటిఎస్ కబీర్, ఎస్జిటి గౌరీశ్వరరావు, అంగనవాడి ఆయా అశ్విని పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంక్రాంతిగా గ్రామాలను తీర్చి దిద్దాలి : డిపిఓ మల్లిఖార్జునరావు



బొబ్బిలి, జనవరి 09: మేజర్ న్యూస్ : రానున్న సంక్రాంతి సందర్భంగా గ్రామంలో శానిటేషన్ పనులను చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి(డిపిఓ) డి.వి.మల్లిఖార్జునరావు తెలిపారు.ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో సంబంధించిన పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వమిత్వ, స్వర్ణ పంచాయతీ, హౌస్ టాక్స్ కలెక్షన్, స్వచ్ఛ సంక్రాంతి శానిటేషన్ పై తగు సూచనలు జారీ చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి.రవికుమార్, డిప్యూటీ ఎంపిడిఓ అల్లు భాస్కరరావు, సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో హుండీ చోరీ



నెల్లిమర్ల, జనవరి 9, మేజర్ న్యూస్ : నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధిలో ఉన్న వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం అర్ధరాత్రి సమయంలో దుండగలు హుండీ చోరీకి పాల్పడినట్లు ఎస్ఐ బి.గణేష్ వెల్లడించారు. గురువారం రాత్రి 2 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు హుండీ పగులుగొట్టి అందులో నగదు అపహరించుకు పోయారని చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. సంఘటనా స్థలానికి క్లూస్ టీం వెళ్లినట్లు చెప్పారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో నిందితుల కదలికలు నమోదయ్యాయని వెల్లడించారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని చెప్పారు. గత ఏడాది ఈ ఆలయంలో హుండీ చోరీకి పాల్పడిన నిందితులను పట్టుకున్నామని చెప్పారు.

# పోరాటం చేయనిదే ఏ హక్కులు సాధించుకోలేము "కామేశ్వరరావు"



**గుర్ల, జనవరి 9 మేజర్ న్యూస్ :** పోరాటం చేయలేనిది ఏ హక్కులు సాధించుకోలేమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ కామేశ్వరరావు అన్నారు.శుక్రవారం స్థానిక డిసిసిబి కార్యాలయం ఎదురుగా సహకార సంఘాల ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలో పాల్గొని ఆయన సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి స్వాతంత్ర్యం నుండి నేటి పాలకుల పాలన వరకు పోరాటాలు చేయనిదే ఏ హక్కులు సాధించుకోలేమని అన్నారు.2019లో ఇదే ప్రభుత్వహయాంలో జీవో నెంబర్ 36 ను తీసుకొచ్చిందని గుర్తు చేశారు.నేటి వరకు అదే అమలు చేయకుండా నీరుగారిస్తున్నారని దీనివలన ఉద్యోగులకు భద్రత లేకుండా పోతుందని ఆయన తెలిపారు.ప్రాథమిక సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

గతంలో కూడా హక్కుల కోసం నిరసనలు చేపట్టారని ప్రభుత్వం స్పందించలేదని మరల గత ఐదు రోజులుగా సొసైటీ ఉద్యోగులున్యాయమైన హక్కుల సాధన కోసం నిరసన తెలియజేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని దారుణమన్నారు.ప్రభుత్వ విధానాలలో మార్పు రావాలని రైతులకు కోసం పనిచేస్తున్న సహకార సంఘాల ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ ఖజానాపై భారం పడని సహకార సంఘాల ఉద్యోగుల దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేదంటే ఉద్యోగ సంఘాలు ఐక్యవేదిక ద్వారా పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.పిఏసిఎస్ రాష్ట్ర కార్యదర్శి బెల్లాన రామునాయుడు మాట్లాడుతూ పాక్స్ రంగంలో ఉన్న ఉన్న రెండు సంఘాలు ఒక్కటై జరుగుతున్న పరిణామాలపై జాయింట్ కమిషన్ గా ఏర్పడి దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, తమ డిమాండ్లు నెరవేరేవరకు మా పోరాటం ఆగదని ప్రభుత్వ వెంటనే స్పందించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమాలు గుర్ల,నెల్లిమర్ల పిఏసిఎస్ ఉద్యోగుల సభ్యులు పాల్గొన్నారు.

### సహకార సంఘాల ఉద్యోగుల

# నిరసనకు వైసీపీ సంఘీభావం



**చీపురుపల్లి జనవరి 9 మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా రిలే నిరాహార దీక్షలతో నిరసన తెలుపుతున్న సహకార సంఘాల ఉద్యోగులకు వైసీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. స్థానిక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద నిరసన తెలుపుతున్న సహకార సంఘాల ఉద్యోగుల వద్దకు మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వైసీపీ నాయకులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, ఇప్పిలి అనంతం, మీసాల వరహాల నాయుడు శుక్రవారం చేరుకొని వారికి మద్దతు తెలిపారు. సహకార ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగులు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. గత కొన్నేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కీలక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 2019, 2024 సంవత్సరాల పెండింగ్ వేతనాల విడుదల, గ్రామ సహకార సంఘ సిబ్బందికి గ్రాట్యూటీ పెంపు, ఆరోగ్య బీమా సౌకర్యాల మెరుగుదల, పదోన్నతులు, అదే విధముగా డిఎల్ఎస్ఎఫ్ ద్వారా ఉద్యోగ భర్తీలు వంటి అంశాలను ప్రభుత్వము పరిశీలించాలని కోరారు. ఉద్యోగుల కష్టాలను పరిగణనలోకి తీసుకోకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని యూనియన్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గవిడి సురేష్, సత్తిబాబు, సొసైటీ కార్యదర్శులు బెల్లాన గోపాలం, చందక దినేష్ కుమార్, జగదీష్, పి.సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలి



**నెల్లిమర్ల, జనవరి 9, మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులను ఆదుకోవడా నికి దాతలు ముందుకు రావాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యం నాయుడు వెల్లడించారు. మండలంలో రామతీర్థం ఉన్నత పాఠశాల హెచ్ ఎం నగేష్ కుమార్, ఉపాధ్యాయులు సమకూర్చిన నూతన దుస్తులను డిఇఒ శుక్రవారం అందజేశారు. అలాగే డిఇఒ కూడా నలుగు పేదవిద్యార్థులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పేద విద్యార్థులకు సహాయ సహకారాలందించి వారి ఉన్నతకి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన లక్ష్మణరావు మృతి



**గుర్ల,జనవరి 9మేజర్ న్యూస్ :** మండలంలో గూడెం జంక్షన్ పాల వలస గ్రామ రహదారి మధ్యలోఈ నెల ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్త ఇద్దరు రోడ్డు ప్రమాదానికి ప్రమాదానికి గురవుగా భర్త పరిస్థితి విషమంగా ఉండగా భార్యకు తీవ్ర గాయాలు పాలయ్యిం దన్న వార్త విదితమే. పున్నపరెడ్డి పేట గ్రామానికి చెందిన పత్తి గిల్లి లక్ష్మణరావు,పుష్ప భార్యాభర్తలు ఇద్దరు ద్విచక్ర వాహనంపై గూడెం జంక్షన్ వరకు వస్తుండగా గూడెం జంక్షన్ పాలవలస గ్రామం రోడ్లో రాయచెరువు వద్ద ఎదురుగా వస్తున్న టాటా మ్యాజిక్ వ్యాన్ అదుపుతప్పి ద్విచక్ర వాహనంపై వస్తున్నా వారిని బలంగా ఢీ కొంది, ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన లక్ష్మణరావు (42) విశాఖపట్నం కేజీ హెచ్ కు తరలిం చారు. మృత్యువుతో పోరాడుతూ శుక్రవారం తుది శ్వాస విడిచాడు. మృతుడికి భార్య పుష్ప ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం వీధిన పడింది.విషయం తెలిసిన గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.గుర్ల ఎస్సై నారాయణ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కొత్తవలస ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు



**కొత్తవలస జనవరి 9 మేజర్ న్యూస్ :** మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. జడ్పీహెచ్ స్కూల్ ఆదర్శ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలును ఘనంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్ర దాయబద్ధంగా తెలుగు ప్రజలు జరుపుకునే మూడు రోజుల పండగ సంక్రాంతి అని అన్నారు. భోగ భాగ్యములతో వెలసిల్లాలని భోగి పండుగ జరుపుకుంటారని, పండుగ పంటలు ఇండ్లకు వచ్చిన సందర్భంగా సంక్రాంతి జరుపుకుంటూ సంప్రదాయ బద్ధంగా పెద్దలకు తల్లిదండ్రులకు పూజారికాలు నిర్వహించుకుంటారని తెలిపారు . మూడవ రోజైన కనుమ పండుగ నాడు గోమాతలను పశు సంబంధమైన ఎద్దులు మొదలైన వాటిని పూజించి పండగ జరుపుకుంటారని అన్నారు. ఆదర్శ పాఠశాలలో స్కూల్ కమిటీ చైర్మన్ మల్ల రాము. వైస్ చైర్మన్ లంక గౌరీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సంబరాలు సంబరాలు తాకయి ఈ సంక్రాంతి గ్రామ ప్రజలకు అదేవిధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు మంచి జరగాలని ఆయన ఆకాంక్షంచారు. సంక్రాంతి సెలవు దినాలు ప్రకటించడంతో చివరి రోజు శుక్రవారం విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు.. చిన్నపిల్లలు హరిదాసు. మరియు ఇతర ఇతర వేషధారణలతో పాల్గొని ఆకట్టుకున్నారు. సంక్రాంతి పండగ ఇప్పుడే వచ్చిందా అన్నట్టుగా పలు సాంస్కృతి కార్యక్రమాలు మరియు సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల విద్యార్థుల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**బాడంగి, జనవరి 9, మేజర్ న్యూస్ :** బాడంగిలోని పీఎం శ్రీ జడ్పీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేందుకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్యతపై ఉపాధ్యాయులు వివరించారు.కార్యక్రమంలో విద్యార్థులు ముగ్గుల పోటీలు, సంప్రదాయ--జాతీయ భావనల వేషధారణలు, జానపద నృత్యాలు, కోలాటం, నాటికలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంప్రదాయ వంటకాలతో పాటు వ్యవసాయ పరికరాల ప్రదర్శనలు, విద్యార్థుల తప్పెటగుళ్ల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ, హెచ్ఎం సత్యన్నారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు హాజరై విద్యార్థులను అభినందించి, వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి రూ.10 వేలు చొప్పున జరిమానా



**నెల్లిమర్ల, జనవరి 9, మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు రూ.10 వేల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్ఐ బి గణేష్ వెల్లడించారు. నెల్లిమర్ల పోలీసు స్టేషన్లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లా డారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి మొయిద జంక్షన్ లో ఇటీవల నిర్వహించిన వాహన తనిఖీల్లో మద్యం తాగి వాహనాలను నడుపుతూ ముగ్గురు పట్టుబడ్డారు. వీరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ జుడిషియల్ ఫస్టు క్లాస్ జడ్జి తీర్పు వెల్లడించారు. అలాగే సంక్రాంతి పేరిట పేకాట ఆడిన, కోడి పందాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడి పందాలు, పేకాట ఆడినా యువత 9121109444 నెంబర్ కి సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

## రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్‌ని కలిసిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జనవరి 09, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్‌ని శుక్రవారం శాసనసభ్యులు ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు(బేబి నాయన) మర్యాదపూర్వకంగా కలిసి నియోజక వర్గంలో ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. వీటిలో బొబ్బిలి మండలం కొత్తపెంట గ్రామంలో అమ్మవారు ఆలయ నిర్మాణం బాడంగి మండలం గూడెపువలస గ్రామంలో ఆలయ నిర్మాణం, అలాగే బొబ్బిలి శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించే రోజులలో బంగారు నగలతో అలంకరణ చేసేందుకు ప్రభుత్వ అనుమతి గురించి చర్చించారు. అందుకు సానుకూలంగా స్పందించిన దేవాదాయ శాఖ కమిషనర్, ప్రభుత్వం తరపున అది అమలుచేసేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు



లక్కవరపుకోట జనవరి 9 (మేజర్ న్యూస్) : మండలంలోని పలు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు సంక్రాంతి సందర్భంగా ధరించి నూతన వస్త్రాలు ధరించి పాఠశాలకు చేరుకొని భోగి మంటలు వేసి సంక్రాంతి ముగ్గులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కొట్యాడ పాఠశాలలో హెచ్ఎం జామి అప్పలనాయుడు ఆధ్వర్యంలో సంక్రాతి సంబరాలలో భాగంగా కోలాటం ఆట ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది మహాత్మా జ్యోతిబా స్కూల్లో ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థినిలు ఉపాధ్యాయులు సంక్రాతి సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అమ్మాయిలు చక్కని వస్త్రధారణ తో పండగ వాతావరణం తీసుకొని వచ్చారు ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలు వివిధ సంస్కృతిక కార్య క్రమాలలో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు తెలుగువారి పండగల్లో ప్రముఖమైనటువంటి సంక్రాంతి పండగ జరపడం ద్వారా తెలుగు సంస్కృతి సంప్రదాయాలు విద్యార్థులకు నేర్పింఛి నట్లు అవుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు ఈ కార్యక్రమం మండలంలోని అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ నెల 10 నుంచి 18 వరకు సెలవులు ప్రకటించిన సందర్భంగా ముందస్తు సంబరాలు నిర్వహించడం జరిగింది ఇటువంటి పండగలు జరుపుకోవడం ద్వారా కుటుంబ వ్యవస్థ వారి మధ్య బంధాలు స్నేహాలు బలపడతాయనేది పెద్దల నమ్మకం.



# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి





బాడంగి, జనవరి 9 (మేజర్ న్యూస్) : బాడంగి మండలంలోని గొల్లాది గ్రామానికి చెందిన గిరడ శ్రీను (సుమారు 50) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంగా మండల కేంద్రానికి సమీపంలోని ఎత్తు బ్రిడ్జి వద్ద శుక్రవారం ఉదయం తలకు తీవ్ర గాయాలతో ఒక వ్యక్తి పడివున్నట్లు స్థానికులు గమనించారు. వెంటనే అతడిని స్థానిక సీహెచ్‌సీకి తరలించారు. మృతుడి వద్ద లభించిన మొబైల్ ఫోన్ ద్వారా పెద్ద కుమార్తెకు సమాచారం అందించారు. ఆసుపత్రిలో కొన ఊపిరితో చికిత్స పొందుతూ శ్రీను మృతి చెందాడు.పని నిమిత్తం బొబ్బిలికి వెళ్లినట్లు, మరుసటి రోజు తిరిగి వస్తానని గురువారం ఉదయం ఇంట్లో చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలో కూడా పని కోసం వెళ్లినప్పుడు ఒకరోజు ఆలస్యంగా వచ్చేవాడని తెలిపారు. గురువారం రాత్రి సమయంలో కాలు జారి పడిపోయాడా? లేక మరేదైనా కారణం ఉందా? అనే అనుమానాలతో మృతుడి భార్య గిరడ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ త్రినాథ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటన స్థలాన్ని బొబ్బిలి డీఎస్పీ భవ్య రెడ్డి, బాడంగి పోలీసులు పరిశీలించారు. మృతుడి తలపై గాయాలు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు, ప్రాథమిక విచారణలో మద్యం మత్తులో పడి తలకు గాయం అయ్యిందా? లేదా మరేదైనా ప్రమాదం జరిగిందా? అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పెళ్లైన కుమార్తెలు, సుమారు మూడు సంవత్సరాల క్రితం ఆర్మీ ఉద్యోగం పొందిన కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కార్యకర్తలకు అండగా ఉన్న ఏకైక పార్టీ టీడీపీ

**– జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు**

రామభద్రపురం, జనవరి 9(.మేజర్.న్యూస్: కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉన్న పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీయేనని జిల్లా టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు మడక తిరపతినాయుడు అన్నారు. మండల పరిధిలోని మామిడివలస గ్రామంలో తెలుగుదేశం నాయకుడు కుండలీశ్వర సత్యం ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబాన్ని శుక్రవారం పరావ ఎర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామంలో టీడీపీ బలోపేతానికి కృషి చేసిన సత్యం మృతి బాధాకరమని అన్నారు. అలాగే గ్రామంలో వైస్ సర్పంచ్గా గ్రామాభివృద్ధికి ఆయన చేసిన కృషిని మరువలేమని అన్నారు. సత్యం కుటుంబానికి పార్టీ పరంగా సహకారం అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీ కార్యకర్తల సంక్షమానికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో టీడీపీ నాయకులు సువ్వాడ బలరాము, మదాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు



రామభద్రపురం (మేజర్ న్యూస్) : మండలంలోని వివిధ పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాయుడువలస ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వేణు, ఆంగ్లభాష పాఠశాల సహాయకులు జేసి. రాజు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాం ప్రదాయ దుస్తులు ధరించి రంగవల్లులు వేసి ప్రదర్శనలు చేశారు. అనంతరం పాఠశాలలో భోగి మంటలు వేసి దాని చుట్టూ ప్రదక్షిణ చేస్తూ బాలికలు నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జేసి. రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 10 నుంచి సంక్రాంతి సెలవులు ఇవ్వడంతో ముందుగానే విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సంక్రాంతి సంబరాలు నిర్వహించామని తెలిపారు. మూడు రోజులపాటు ఈ సంక్రాంతి పర్వదిన విశేషాలను విద్యార్థులకు వివరించారు. అలాగే స్థానిక గ్లోబల్ వ్యూ పాఠశాలలో కూడా సంక్రాంతి సంబరాలు పల ఎవురిని అలరించాయి. ఎడ్లబండ్లతో కలియతిరిగారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు చంద్రమోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహమ్మారి.. మాయావల

## గజానికో రేటు గూబలదిరేలా ఘాటు

## భోగాపురం రిజిస్ట్రార్ కార్యాలయంలో అనుచరులదే హవా





భోగాపురం, జనవరి 10: మేజర్ న్యూస్ : భోగాపురం రిజిస్ట్రార్ కార్యాలయంలో అనుచరులహవ పెచ్చురేగు తుంది. రిజిస్ట్రేషన్ కు వచ్చే రైతులకు గజానికో రేటు చెప్పి బయటే వారిపై వేటు వేస్తున్న పరిస్థితులు మితిమీరుతు న్నాయి. ఇటీవల ఏసీబీ దాడులతో కార్యాలయం కొన్నాళ్లపాటు వెలవెలబోగా శుక్రవారం రిజిస్ట్రేషన్ల కోసం బారులు తీరిన రైతులు, వ్యాపారులతో కార్యాలయమంతా కిటకిటలాడింది. ఇదే అదును చూసుకుని ప్రైవేటు వ్యక్తులదే రాజ్యమైంది. వారిని ప్రోత్సహిస్తూ నేరుగా అధికారుల సీట్లలోనే కూర్చుని చలామణి చేయడంపై అక్కడికి వచ్చిన పలువురు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఉద్యోగ వేళల్లో ప్రభుత్వ అధికారుల సీట్లలో బయట వ్యక్తులు కూర్చుని పనులు చేసేలా ప్రోత్సహిస్తున్న సంబంధిత అధికారుల తీరును ఏమనాలో అర్థం కావడం లేదు. సంబంధిత కార్యాలయ ఉద్యోగులు సెలవుల్లో ఉండటబట్టి తప్పనిసరి పరిస్థితుల్లో ఇలా చేయడం జరిగిందని అధికారులే తప్పును కప్పిపుచ్చుకుంటున్నారు. గత రెండు రోజులుగా సర్వర్ పని చేయకపోవడంతో కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారంతా వెనుతిరిగిన పరిస్థితి కనిపించింది. శుక్రవారం తిరిగి యధావిధిగా రిజిస్ట్రేషన్ అవడంతో పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారంతా బారులు తీరారు. కొందరు లేఖరులే నేరుగా వెళ్లి కార్యాలయంలో ఉన్న కంప్యూటర్ల లో ఆపరేటింగ్ చేయడం వంటి కార్యకలాపాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఏసీబీ దాడులతో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మరో మారు ఇలా జరగడంపై ఏమనాలో అర్థం కావడం లేదు. అక్కడ దృశ్యాలు సైతం ఉన్నతాధికారులకు ఫోటోలు వీడియోల రూపంలో వెళ్లడంపై వారు ఎలా స్పందిస్తారో చూడాల్సిందే.

# అధిక ధరలకు బస్సు టిక్కెట్లు విక్రయిస్తే చర్యలు



విజయనగరం, జనవరి 9, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ జరుపుకునేందుకు దూర ప్రాంతాల నుంచి స్వంత ప్రాంతాలకు అధిక సంఖ్యలో ప్రజలు ప్రయాణిం చడం వలన ఏర్పడే అధిక డిమాండ్ నేపథ్యంలో; ప్రైవేట్ బస్సు యజమానులు అధిక ధరలకు టికెట్స్ అమ్మ కుండా తగిన చర్యలు తీసుకుంటు న్నామని రవాణా కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా తెలియ జేశారు. ఇందులో భాగంగా ఈ రోజు అన్ని జిల్లాల రవాణా శాఖ అధికారులు ఆయా జిల్లాలో ఉన్న ప్రైవేట్ బస్సు యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ నిర్దేశించిన ధరల కంటే 50 శాతం మాత్రమే గరిష్ట ధర గా నిర్ణయించి, అంత కంటే ఎక్కువ ధరలకు టికెట్స్ అమ్మే ప్రైవేట్ బస్సు యాజమాన్యాలపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ నిర్ణయించింది. ఆర్ టి జి ఎస్ ద్వారా, జిల్లాలో గల రవాణా అధికారులు అభిబస్, రెడ్ బస్ వంటి యాప్‌ల ద్వారా బస్ ధరలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అధిక ధరలు వసూలు చేసే బస్ యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతీ ప్రైవేట్ బస్సు లోనూ రవాణా శాఖ హెల్ప్ లైన్ నెంబర్ 92816 07001 ను డిస్ప్లే చేయాలని బస్ యజమానులను ఆదేశించారు. ఈ రోజు నుండి జనవరి 18 వరకు అన్ని జిల్లాలో గల రవాణా అధికారులు ప్రైవేట్ బస్సుల పై ఎన్ఫోర్స్మెంట్ చేస్తారని రవాణా కమిషనర్ తెలియజేశారు.

## సంక్రాంతి సందర్భంగా ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేపట్టిన కఠిన చర్యలు తప్పవు : బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు



**రామభద్రపురం జనవరి 09: మేజర్ న్యూస్ :** ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, ఎవరైనా చట్ట వ్యతిరేకంగా పేకాట క్లబ్బులను నిర్వహించినా, కోళ్ల పందాలు మరియు పొట్టేళ్ల పందాలు నిర్వహించినా, ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా,వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొని,వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, బొబ్బిలి రూరల్ సీఐ కె నారాయణరావు హెచ్చరించడం జరిగింది. మంచి వాతావరణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా, భోగి,సంక్రాంతి మరియు కనుమ పండుగలు సరదాగాజరుపుకోవాలని ప్రజలందరికీ సూచించారు. పండగ సమయంలో పోలీస్ వారి ప్రత్యేక నిఘా ఉంటుందని తెలియజేశారు. ఈ మేరకు ప్రజలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలు త్వరగా పరిష్కరించాలి





**రామభద్రపురం, జనవరి 9 (మేజర్ న్యూస్) :** గ్రామపంచాయతీలోని సచివాలయంకు వచ్చే సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో రత్నం సూచించారు. మండల పరిధిలోని పాతరేగ గ్రామ పంచాయతీని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంకు సంబంధించి రికార్డులు, పీజీఆర్ఎస్లో వచ్చిన గ్రీవెన్సును అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచడానికి అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే తాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని తెలిపారు. గ్రామంలో జరుగుతున్న ఉ పాధిహామీ పథకం పనులు కూడా పరిశీలించి మస్తరు వివరాలు, హాజరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దూరులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం



**గరుగుబిల్లి, అక్టోబర్ 22, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచా యతీలో శుక్రవారం పెద్ద ఎత్తున పారిశుధ్యం మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.అదే విధంగా పరిసరాలు పరి శుభ్రతకు గ్రామ పంచాయతీ సర్పంచ్ మత్స నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడుల ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టా రు.ప్రస్తుత సీజన్ లో గ్రామ పంచా యతీలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేలా ఇప్పటికే గ్రామంలో పెద్ద ఎత్తున పారిశుధ్యం మెరుగు పరచడం జరిగింది.గ్రామ పంచాయ తీ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ప్రధాన వీధితో పాటు ఆయా వీధులలో చెత్త చెదారం రహదారిపై లేకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉపసర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు లు తెలిపారు.ప్రస్తుతం గ్రామంలోని ఆయా వీధులలో పరిసరాలు పరి శుభ్రం చేసిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్ ,ఫినాయిలు వేయించడం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ పంచా యతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగించి చేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో పలు చోట్ల ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి చేందుకు చర్యలు చేపడుతున్నా మని ఉప సర్పంచ్ ఎల్లమునాయుడు తెలిపారు.గ్రామ పంచా యతీలో పూర్తిస్థాయిలో పారిశుధ్య మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు తెలిపారు.గ్రామ పంచాయతీలోని ఆయా వీధులలో ఎక్కడ చెత్త లేకుండా ఉండేలా పరిసరాలు పరిశుభ్రం చేయడం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు వెల్లడించారు.

# అభివృద్ధి పథంలో "సంతోషపురం" గ్రామ పంచాయతీ

**- సర్పంచ్ అంబటి రాంబాబు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు - ప్రజా సహకారంతో పెద్ద ఎత్తున గ్రామ పంచాయతీ అభివృద్ధి**

**- పంచాయతీ సర్పంచ్‌గా ప్రజా భిమానం చూరగొన్న అంబటి రాంబాబు**





**గరుగుబిల్లి, జనవరి 9, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన నాటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ ప్రభుత్వం నుంచి మంజూరు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు...తనకు ఎన్ని పనులు ఉన్నా వాటిని పక్కన పెట్టి గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజా సహ కారముతో పలు కార్యక్రమాలు విజయవంతం చేయడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నారు మండల పరిధిలోని సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు).గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక మరియు సేవా కార్యక్ర మాలను చేపడుతూ ప్రజాభిమానశీ మును చూర గొన్నారనడంలో అతి శయోక్తి లేదు.గ్రామ పంచాయతీ సర్పంచ్ గా అంబటి తవిటినాయుడు (రాంబాబు)ను ప్రజలు ఎన్ను కున్న అనంతరము ముందుగా గ్రామంలోని సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి తన వంతు కృషి చేశారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో అవసరమైన చోట కల్వర్టులు నిర్మాణం, సిమెంట్ రహదారులు నిర్మాణం చేపట్టడంతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేలా ఎప్పటి కప్పుడు పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి రాంబాబు.ఈసందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రజల సహకారంతో గ్రామ పంచాయితీ అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు.పంచాయతీలో అవసరమైన చోట స్లాబ్ కల్వర్టులు నిర్మాణం చేప ట్టడంతో పాటు సిమెంట్ రహదారులు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి తన ధ్యేయమని సర్పంచ్ అంబటి రాంబాబు తెలిపారు.

# గర్భిణీల ఆరోగ్యం పట్ల నిరంతర పర్యవేక్షణ ఉండాలి

**- వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ - గర్భిణీలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి..డాక్టర్ తిరుమలప్రసాద్**



**గరుగుబిల్లి, జనవరి 9, మేజర్ న్యూస్ :** గర్భిణీల ఆరోగ్యం పట్ల నిరంతర పర్యవేక్షణ ఉండాలని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె.తిరుమలప్రసాద్ ఆశ వర్కర్లకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు తనిఖీలు నిర్వహించడంతోపాటు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ మాట్లాడుతూ గర్భిణీల ఆరోగ్య శ్రేయస్సుకై వైద్య సిబ్బంది అంకిత భావంతో వైద్యసేవలు అందించాలని పేర్కొన్నారు.అదే విధంగా గర్భిణీల్లో రక్తహీనత, హైరిస్క్ సమస్యలు తలెత్తకుండా ఉండేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు.మాతా శిశు సంరక్షణ కార్డుల్లో ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలు పరిశీలించి నివేదికలు హెచ్చు, తగ్గులు గుర్తించి గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గర్భిణీల్లో జ్వర లక్షణాలు గుర్తిస్తే హైరిస్క్ గా పరిగణించి సత్వరమే సమాచారం ఇవ్వాల న్నారు.డీహైడ్రేషన్ కు గురికాకుండా ఎక్కువగా నీరు, ద్రవరూప ఆహారాన్ని తీసుకోవాలని గర్భిణీలకు సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రస వాలు జరిగేలా వైద్య సిబ్బంది చర్య లు చేపట్టాలని డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ పేర్కొన్నారు.గర్భిణీలు రక్తహీనత, హైరిస్క్ సమస్యలకు గురికాకుండా వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ఎన్ జగదీశ్వరి, హెల్త్ విజిటర్ చింతాడ ఉదయకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ పొన్నగంటి శ్రీనువాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణీలకు అన్నప్రసాద వితరణ

**బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు సహకారంతో... శ్రీషిరిడిసాయి దేవసంస్థానం ఆధ్వర్యంలో కార్యక్రమం**



గరుగుబిల్లి, డిసెంబర్ 9, మేజర్ న్యూస్:ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ప్రతినెల తనిఖీలు నిమిత్తం ఆయా గ్రామాల నుంచి వచ్చే గర్భిణీలకు బురదవెంకటాపురం (బివిపురం) గ్రామానికి చెందిన బొత్స శ్రీహరి రావు ,ఇంద్రాణి దంపతులు సహకారంతో శుక్రవారం అన్న ప్రసాదమును ఏర్పాటు చేశారు.పి ఎం ఎస్ ఎం ఎ పథకశీ కింద ప్రతినెల మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు తనిఖీలు నిర్వహిస్తున్నారు.అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి తనిఖీలు నిమిత్తం ఆశ వర్కర్లు, గర్భిణీలను తీసుకు వస్తుంటా రు.తనిఖీలు నిమిత్తం వచ్చిన గర్భిణీలు తిరిగి ఇంటికి వెళ్ళేందుకు సుమారు మధ్యాహ్నం మూడు గంటలు అవుతోంది.ఈ విషయం తెలుసుకున్న మండల పరిధిలోని బురదవెంకటాపురం గ్రామానికి చెందిన బొత్స శివున్నాయుడు, గౌరమ్మ మరియు బొత్స శ్రీహరి రావు,ఇంద్రాణి దంపతులు ఆయా గ్రామాలనుంచి తనిఖీలు నిమిత్తం వచ్చే గర్భిణీలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించ చేందుకు ముందుకు వచ్చారు. ఈమేరకు మండల కేంద్రం లోని శ్రీషిరిడి సాయి దేవసంస్థానశీ ఆధ్వ ర్యంలో అన్నప్రసాద వితరణ కార్య క్రమం నిర్వహించారు.ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తనిఖీలు నిమిత్తం పలు గ్రామాల నుంచి వస్తు న్న గర్భిణీలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించేందుకు దాత బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంప తులు ముందుకు రావడం అభినంద నీయమని వైద్య సిబ్బంది పేర్కొ న్నారు.అదే విధంగా దాత బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతుల సహకారంతో శ్రీషిరిడి సాయిదేవ సంస్థానశీ ఆధ్వర్యంలో ఈకార్య క్రమం నిర్వహించడం పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ అభినందించారు.

# గీతంలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమం



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 9, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్ని మాపక సేవల విభాగం ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం దంత కళాశాల ప్రాంగణంలో అగ్ని ప్రమాదాలు, విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై గీత మూడు రోజులుగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు శుక్రవారం ముగిశాయి. ఈ కార్యక్రమం ద్వారా అగ్ని ప్రమాదాల పై అవగాహన కల్పించడం, ప్రాధమిక అగ్ని మాపక చర్యల పై శిక్షణ ఇవ్వడంతో పాటు అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితులలో అధునాతన అగ్నిమాపక సాంకేతికతల వినియోగంపై ప్రత్యక్ష అవగాహన కలిగించారు. విద్యాసంస్థలు మరియు ప్రజా ప్రదేశాల్లో అగ్ని భద్రత, విపత్తు, నిర్వహణపై ప్రాయోగిక జ్ఞానం మరియు సన్నద్ధితను పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని గీతం సేఫ్టి అధికారి కె.పి.చక్రదర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి ఎస్.రేణుకేష్, ఇతర సహాయ అధికారులు ఎమ్.వరప్రసాద్, కె.వి.టి.ప్రసాద్, ఎన్.గోపికృష్ణ, గీతం కేంపస్ లైఫ్ సహాయ డీన్ అరుణ్‌కార్తిక్, గీతం సెక్యూరిటి డైరక్టర్ కె.మధు, విజిలెన్స్ అధికారి ఆర్.గోపికుమార్ విద్యార్థులు సందేహాలను నివృత్తిచేశారు.

# సహజ వనరుల స్థిర వినియోగమే సమిష్టి భవిష్యత్తుకు మార్గం

: ప్రొఫెసర్ వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్




**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 9, మేజర్‌న్యూస్:** ప్రస్తుతంతో పాటు రాబోయే తరాల భవిష్యత్తును సురక్షతంగా, ఆరోగ్యకరంగా నిలబెట్టేందుకు సహజ వనరుల స్థిర వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వడం అత్యవసరమని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ ఐ ఐ పి ఈ వ్యవస్థాపక డైరెక్టర్ ప్రొఫెసర్ వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ అన్నారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా పి ఆర్ ఎస్ ఐ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని "మెరుగైన పర్యావరణం కోసం వ్యర్థాల నుంచి సంపద" అనే అంశంపై ప్రసంగించారు. స్థిరత్వం (సస్టైనబిలిటీ) అనే భావనను అర్థం చేసుకోవడం, దాని ప్రాముఖ్యతను గుర్తించడం, దానికి సంబంధించిన సవాళ్లను ఎదుర్కొనడం ద్వారా మెరుగైన ప్రపంచానికి దారి సుగమమవుతుందని ఆయన తెలిపారు. స్థిరమైన వనరుల నిర్వహణ వలన వ్యర్థాలు, కాలుష్యం తగ్గడమే కాకుండా ఉత్పత్తులకు అవసరమైన వనరులు నిరంతరం అందుబాటులో ఉండటం ద్వారా ఆర్థిక వృద్ధికి కూడా దోహదపడుతుందని ఆయన చెప్పారు. కాగితం, ప్లాస్టిక్, గాజు, ఈ-వ్యర్థాల రీసైక్లింగ్ వంటి బలమైన పునర్వినియోగ కార్యక్రమాలు వ్యర్థాల తగ్గింపులో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ రంగంలోనూ బాధ్యతాయుత చర్యలు పెరుగుతున్నాయని, ఆహారం, దుస్తులు, ఎలక్ట్రానిక్స్, వజ్రాలు వంటి ఉత్పత్తులు నైతికంగా, స్థిరంగా సేకరించేందుకు సంస్థలు చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. స్థిరత్వం కేవలం సంస్థల బాధ్యత మాత్రమే కాకుండా వ్యక్తులు కూడా వనరుల సంరక్షణలో కీలక పాత్ర పోషించాలన్నారు. వ్యక్తిగత స్థాయిలో రీసైక్లింగ్ చేయడం, విద్యుత్‌ను ఆదా చేసే లైటింగ్ ఉపయోగించడం, మళ్లీ ఉపయోగించగల వస్తువులను ఎంచుకోవడం, రీసైకిల్ చేయలేని ప్యాకేజింగ్‌ను నివారించడం, ఇంట్లో విద్యుత్, నీటి వినియోగాన్ని తగ్గించడం, నడక, సైక్లింగ్, కార్‌పూలింగ్ లేదా ప్రజా రవాణా వంటి స్థిరమైన రవాణా మార్గాలను ఎంచుకోవడం వంటి చిన్న చర్యలు పెద్ద మార్పుకు దారితీస్తాయని ఆయన సూచించారు. నగర ప్రాంతాల్లో వాహనాల కాలుష్యం ప్రధాన సమస్యగా మారిందని, ఇది వీధి స్థాయిలో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ప్రొఫెసర్ ప్రసాద్ అన్నారు. రోడ్లపై కాలుష్యాన్ని తగ్గించడంలో ఎలక్ట్రిక్ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే అణు విద్యుత్ కేంద్రాలు కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు దేశంలోని పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో సహాయపడతాయని చెప్పారు. డేటా సెంటర్ల విషయానికొస్తే, నీరు మరియు శక్తి వినియోగంపై సరైన ప్రణాళిక అవసరమని, అప్పుడే వాటి చుట్టుపక్కల నివసించే ప్రజల్లో ఉన్న ఆందోళనలు తొలగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఎస్ ఐ విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ ఎం.కే.వి.ఎల్. నరసింహం, వైస్ చైర్మన్ ఆర్.పీ. శర్మ, కార్యదర్శి ఎ. గోవిందరావు, డెహ్రాడూన్ చాప్టర్ కార్యదర్శి అనిల్ సాథి తో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు చెందిన సీనియర్ పీఆర్ నిపుణులు పాల్గొన్నారు.

# నీ ప్రవర్తనే నీ భవిష్యత్తు



**శృంగవరపుకోట, జనవరి 9, మేజర్‌న్యూస్:** జూనియర్ సివిల్ జడ్జి కుమారి బి.కనకలక్ష్మ మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో శృంగవరపుకోట జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి బి. కనకలక్ష్మ అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులందరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. విద్యార్థి దశలోని ప్రవర్తనే భవిష్యత్తు జీవితాన్ని నిర్ణయిస్తుందన్నారు. మైనర్లు అయినా నేరం చేసినట్లయితే వారికి కూడా చట్ట ప్రకారము తీవ్రమైన శిక్షలు ఉన్నాయని వాటి ద్వారా జీవితం నాశనం అవుతుందని అన్నారు. ఇటీవల కాలంలో ఎక్కువగా మైనర్ పిల్లలు, పాఠశాల మరియు కళాశాలకు చెందిన విద్యార్థులను గంజాయికి సంబంధించిన వ్యవహారాలలో ఇరికించడం జరుగుతుంది. దీని ద్వారా ఆ పిల్లలకు తెలియకుండానే ఆ వ్యవహారాలలో తల దూర్చడం వలన వాళ్ళ భవిష్యత్తు అంధకారంగా మారుతుందన్నారు. అపరిచితులు కొందరు పొట్లాలను లేదా పార్సిల్లను ఇచ్చి వాటిని ఒక ప్రదేశం నుండి వేరొక ప్రదేశానికి మార్చమని కొంత డబ్బులు ముట్ట జెప్పి ప్రలోభానికి గురిచేసి పిల్లలను నేరాలలోకి లాగడం జరుగుతుందని కావున ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల కార్యకలాపాలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. సహాయక ప్రభుత్వ న్యాయవాది టీవీ రమణమూర్తి, న్యాయవాదులు బి.సత్యనారాయణ, వి.ఈశ్వరరావు, ఎం. అనురాధ, శివ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.జగదీశ్వర్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోస్తని నదిలో గుర్తుతెలియని మృతదేహం



**శృంగవరపుకోట, జనవరి 9, మేజర్‌న్యూస్:** మండలంలోని కొట్టం గ్రామం వద్ద ప్రవహిస్తున్న గోస్తని నదిలో శుక్రవారం గుర్తుతెలియని మృతదేహం కనిపించిందని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు ఆయన తెలిపిన వివరాలు ప్రకారం కొట్టం గ్రామం వద్ద గల గోస్తనీ నదిలో మృతదేహం ఉందని గ్రామ ప్రజలు గ్రామ పెద్దల ద్వారా ఫోలీసులకు, రెవిన్యూ అధికారులకు సమాచారం అందించారని అక్కడికి చేరుకొని మృతదేహాన్ని బయటికి తీయించి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించామని మృతుడు నలుపు రంగు జుట్టు ఉండి, నలుపు మరియు ఎరుపు రంగు ఆఫ్ హాండ్స్ టీషర్ట్ మరియు సిమెంట్ కలర్ జీన్ ప్యాంట్ ధరించి ఉన్నాడని వయసు సుమారు 30 నుండి 35 సంవత్సరాలు ఉంటుందని ఎస్సై తెలిపారు.

## వ్యవసాయ పాస్ పుస్తకాలు పంపిణీ

### పిఎసిఎస్ చైర్మన్ రైతు నాగరాజు



**ఆనందపురం, జనవరి 9, మేజర్‌న్యూస్:** ఆనందపురం వేములవలస రెవెన్యూ పరిధి సచివాలయంలో వ్యవసాయ పాస్ పుస్తకాలు ను శుక్రవారం సాయంత్రం రైతులకు అ రెవెన్యూ గ్రామసభ లో భాగంగా అందజేశారు. లబ్ధిదారులు అయిన ప్రతి ఒక్క రైతుకు రాజముద్రతో పుస్తకాలు పంపిణీ చేస్తామని రైతులందరూ కూడా వేలిముద్ర ద్వారా పుస్తకాలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, బశీటుపల్లి కల్లాలు నాయకులు బశీటుపల్లి గోవిందరావు, వెన్ని అప్పలరాజు, సూర్యనారాయణ, వీఆర్వోలు పుష్పలత, రంభ, చంద్రమ్మ, సర్వేర్లు నరేష్, రోహిత్, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మధురవాడ, జనవరి 09, మేజర్‌న్యూస్:** కార్ షెడ్ జంక్షన్ జాతీయ రహదారిపై గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో విజయనగరం జిల్లా కొరప కృష్ణాపురం గ్రామానికి చెందిన ముగడ సింహాచలం వయసు 65 ధర్మపురి కాలనీ మధురవాడ లో నివాసం ఉంటు వాచ్ మాన్ గా పని చేస్తున్న వ్యక్తిగా పీఎంపాలెం పోలీసులు గుర్తించారు. కాలినడకన రోడ్డు దాటుతుండగా ఆటో డీకొనటంతో సింహాచలం మృతి చెందాడని పోలీసులు తెలిపారు. సింహాచలం మృతి చెందినట్లు తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా సింహాచలం భార్య ముగడ అప్పలనారాయణ పీఎంపాలెం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పీఎంపాలెం పోలీసులు వెల్లడించారు.

## వాగ్దేవి పాఠశాలలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు




**అనందపురం, జనవరి 9, మేజర్‌న్యూస్:** అనందపురం మండలం గంభీరం లో గల వాగ్దేవి విద్యా మందిరం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు పాఠశాల కరస్పాండెంట్ రామినేని రాధాకృష్ణ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి తెలుగుదనం ఉట్టిపడేలా సంక్రాంతి ప్రతిమలు పాఠశాలలో ఏర్పాటు చేశారు ఈ ఆకృతులు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పలువురిని ఆకట్టుకున్నాయి. ఆటపాటలతో సంక్రాంతి గేయాలతో తెలుగుదనం ఉట్టిపడేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనందపురం మండలం విద్యాశాఖ అధికారులు జోగేంద్రనాథ్,గంగరాజు, అయ్యారు. భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా విద్యార్థులు కోలాటం ,రంగవల్లులు, ముగ్గులు, డుడు బసవన్న, సోది చెబుతున్నట్టు విద్యార్థిని వేషధారణ అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఉన్నతమైన విద్యతోపాటు విద్యార్థులకు అవసరమైన క్రీడలు, అలాగే భారత దేశ సాంప్రదాయాలు కు నిలయంగా ఈ సంక్రాంతి సంబరాలు ప్రతి ఏటలాగే కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వశిష్ట స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**పద్మనాభం, జనవరి 09, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో వశిష్ట స్కూల్ లో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలలో విద్యార్థులు ప్రత్యేకమైన సంక్రాంతి దుస్తులు ధరించి ఈ సంబరాలలో పాల్గొన్నారు.అలాగే వశిష్ట స్కూల్ యాజమాన్యం సాంప్రదాయకంగా సంక్రాంతి సంబరాలలో భాగంగా సంక్రాంతి ముగ్గులు పోటీలను నిర్వహించారు. పోటీలలో ప్రత్యేకంగా ఆకర్షణీయంగా ఉన్న ముగ్గులను సెలెక్ట్ చేసి వారికి బహుమతులు అందజేశారు.అలాగే వశిష్ట స్కూల్లో ముందుగానే సంక్రాంతి వచ్చిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.అన్ని తరగతుల విద్యార్థులు ఈ సంక్రాంతి సంబరాల భాగంలో గాలి పటాలు ఎగరవేశారు.విద్యార్థినీలు కోలాటాలుతో ఆకట్టుకున్నారు.స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి ఎల్కేజీ యూకేజీ పిల్లలకు భోగి పళ్ళు పోసి,భోగిమంటను వెలిగించారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో హాజరై వారు మాట్లాడుతూ వశిష్ట స్కూల్ ఇంత బాగా సంక్రాంతి సంబరాలు నిర్వహించినందుకు చాలా ఆనందపడుతున్నామని తెలియజేశారు. వశిష్ట స్కూల్ అధినేత కె సంతోష్ విద్యార్థులకు విద్యార్థులు తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి ఈ ఏడాదంతా ఎంతో ఆనందంగా గడపాలని, తమ పిల్లల భవిష్యత్తు భోగి మంటల వలె ప్రకాశించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వశిష్ట స్కూల్ యాజమాన్యం విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఈ సి క్యాంపస్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**మధురవాడ, జనవరి 09, మేజర్‌న్యూస్:** ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ ఎమ్ టీ ఎస్. దీపికా దాస్ నాయకత్వంలో ఎన్ వి పి లా కాలేజ్, సిమ్స్ కాలేజ్ మరియు సీఎంటి బి స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన ప్రీ-సంక్రాంతి ఫెస్టివల్ సందర్భంగా ఏ ఈ సి క్యాంపస్ ఉత్సాహభరితమైన రంగులు, సాంప్రదాయ స్ఫూర్తి మరియు ఆనందకరమైన వేడుకలతో సహజంగా మారింది.భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడానికి మరియు జరుపుకోవడానికి విద్యార్థులను ప్రోత్సహం తో సిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ యు. లారెన్స్, సిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వి. సాయి ప్రశాంత్, ఎన్ వి పి లా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అలక్ చంద్రుడు మరియు సీఎంటి - బి స్కూల్ డైరెక్టర్ డాక్టర్ డి. అర్చన ఈ వేడుకలకు హాజరు అయ్యారు. విద్యార్థులు అందరూ ఉత్సాహంగా రంగోలి పోటీలో పాల్గొన్నారు, శ్రేయస్సు మరియు ఆనందాన్ని సూచించే రంగురంగుల మరియు సృజనాత్మక డిజైన్లతో క్యాంపస్ను నింపారు. సంక్రాంతి యొక్క నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ గాలిపటాల ఉత్సవం ఉత్సాహభరితమైన వాతావరణాన్ని జోడించింది. ప్రకృతి దీవెనలకు సమృద్ధి మరియు కృతజ్ఞతను సూచిస్తూ సాంప్రదాయకంగా ఒక కుండలో బియ్యం వండటం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణ. విద్యార్థులు మరియు అధ్యాపకులు కలిసి వేడుకలో పాల్గొనడంతో తాజాగా వండిన పొంగల్ సువాసన గాలిని నింపింది. బోగి అగ్ని చుట్టూ వేడుకలు కొనసాగాయి, అక్కడ అందరూ సంతోషంగా సాంప్రదాయ నృత్యాలలో పాల్గొన్నారు, పాతదాన్ని విస్మరించి కొత్త ప్రారంభాలను స్వాగతించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ, విద్యార్థులలో ఐక్యత, సానుకూలత మరియు స్వంతం అనే భావాన్ని బలోపేతం చేయడంలో సాంస్కృతిక వేడుకల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఏ ఈ సి క్యాంపస్లో జరిగిన సంక్రాంతికి ముందు వేడుకలు విజయవంతంగా కలిసికట్టుగా, సాంస్కృతిక గర్వం మరియు పండుగ ఉత్సాహంతో కూడిన వాతావరణాన్ని సృష్టించాయి, ప్రతి ఒక్కరికీ చిరస్మరణీయమైన క్షణాలు మరియు ఆనందకరమైన హృదయాలను మిగిల్చాయి.

## జె. కె హైస్కూల్ లో సంక్రాంతి సంబరాలు

### - ప్రిన్సిపల్ ఆర్.వి జయకుమార్




**ఆరిలోవ, జనవరి 9, మేజర్‌న్యూస్:** జె.కె.హైస్కూల్ సెక్టార్ -7 నందు సంక్రాంతి సంబరాలు లో భాగంగా పాఠశాల విద్యార్థినులచే ముగ్గుల పోటీ పాఠశాల ఆవరణం నందు యాజమాన్యం వారు ఘనంగా నిర్వహించారు . విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులతో హాజరై ఉత్సాహంగా పోటీలో పాల్గొని ముగ్గుల ప్రాధాన్యతను వివరిస్తూ , ప్రత్యేకంగా భౌతిక శాస్త్ర , గణిత శాస్త్ర సాంకేతికాలు , సూత్రాలను రంగు , రంగు డిజైన్లతో ముగ్గులు వేసి అబ్బుర పరచి అందరినీ ఆకట్టుకున్న విధముగా ముగ్గులు వేసి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.వి. జయకుమార్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు సి.జ్యోతి , ఎన్. కృష్ణకుమారి , ఎ. సత్యశ్రీ,, డి. సెల్వీ , ఎస్ . పద్మ , కె. అనిల్ కుమార్ , టి. సాయికుమార్ , కె . లక్ష్మణ్ పాల్గొన్నారు .మొదటి బహుమతి : బి. దేవిశ్రీ , బి. డిషితరెండవ బహుమతి : కె. వర్షిణి, అందవరపు శృతి, పి. నవదీపిక , మూడవ బహుమతి : ఎస్. యశస్వి, పి. వరలక్ష్మి, వి. లక్ష్మిప్రణతి, పి. సాహితి కన్సోలేషన్ : పి . భవ్య, అమర శృతి స్పెషల్ ప్రైజ్ విన్నెర్స్ : ప్రాథమిక తరగతుల నుండి ఎం. రుద్రాణి, పి .లహరి, జి . షణ్ముఖి, ఐ. శివతేజస్విని, ఎస్. పూర్ణిక, ఎస్. మోక్షత మొదలగువారిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## విద్యుత్ సరఫరా నిలుపుదలపై కాలనీ ప్రజలు ఆగ్రహం

### - హౌసింగ్ కాలనీకి నిలిపివేసిన విద్యుత్ వెంటనే ఇవ్వాలి



**ఆరిలోవ, జనవరి 9, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13 వ వార్డు పరిధిలో గల హుద్‌హుద్ సైక్లోన్ హౌసింగ్, శ్రీ వరహాల లక్ష్మి నరసింహ హుదూద్ కాలనీ సంక్షమ సంఘం, ముడసర్లోవ లేఔట్ లో నివసిస్తున్న ప్రజలకు సంబంధించి విద్యుత్ సరఫరా నిలిపివేత జరుగుతుందన్న వార్తలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ కాలనీలోని గృహాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా ప్రభుత్వ పథకాల కింద మంజూరైనవే. మొత్తం సుమారు 320 గృహాల్లో, 2014--2019 మధ్య తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో 240 గృహాలు, 2019--2024 మధ్య వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో 78 గృహాలు మంజూరు అయ్యాయి. అలాగే 2019 తర్వాత కోవిడ్-19 బాధితుల కోసం తాత్కాలికంగా వసతి కల్పించిన గృహాలను అనంతరం వైయస్సార్ హౌసింగ్ స్కీం - కింద లబ్ధిదారులకు కేటాయించారు. ఈ అన్ని వివరాలు ప్రభుత్వ ఆన్లైన్ రికార్డుల్లో నమోదు అయ్యాయి. కాలనీ వాసుల వద్ద పట్టాలు, హ్యాండ్ ఓవర్ సర్టిఫికేట్లు, హౌస్ టాక్స్ రశీదులు, చెల్లుబాటు అయ్యే కరెంట్ బిల్లులు ఉన్నాయి. అవసరమైన అన్ని డాక్యుమెంట్లు అధికారులకు సమర్పించడానికి కాలనీ వాసులు సిద్ధంగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వర్క్. వర్క్. W.P No.35352 శీట 2025గా పెండింగ్‌లో ఉంది. హైకోర్టు తీర్పుల ప్రకారం విద్యుత్ సరఫరా జీవన హక్కులో భాగం కాగా, ప్రభుత్వ గృహ పథకాల లబ్ధిదారులపై పరిపాలనా కారణాలతో కరెంట్ కట్ చేయడం చట్టవిరుద్ధం. G.O.Ms.No.75, ఎమ్, ఎ, అండ్ యు. డి శాఖ, 2017 ప్రకారం ఒకే ప్రాంతానికి చెందిన వారికే గృహాలు ఇవ్వాలనే నిబంధన ఎక్కడా లేదు. ఈ నేపథ్యంలో, హుద్‌హుద్ కాలనీ వాసులకు ఎలాంటి విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా చూడాలని, సంబంధిత అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని హుద్‌హుద్ కాలనీ సంక్షమ సంఘం డిమాండ్ చేస్తోంది. కోర్టు తుది ఉత్తర్వులు వచ్చే వరకు ఎటువంటి బలవంతపు చర్యలు చేపట్టకూడదని స్పష్టంగా కోరారు.

# క్రికెట్ బెట్టింగ్ కేసులో మరో ఇద్దరి అరెస్టు..

- విశాఖలో సైబర్ క్రైం పోలీసుల పంజా
- నిందితుల నుంచి ఎలక్ట్రానిక్ పరికరాల స్వాధీనం

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)



విశాఖ నగరంలో ఇటీవల సంచలనం సృష్టించిన క్రికెట్ బెట్టింగ్ కేసులో మరో ఇద్దరు నిందితులను సైబర్ క్రైం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు క్షత్రస్థాయిలో సమాచారం సేకరించిన సైబర్ క్రైం పోలీసుల బృందం, విశాఖలోని ఎండాడ ప్రాంతంలో ఓ ఇంటిపై దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వెస్ట్ గోదావరి జిల్లా తణుకు మండలం పైడిపర్రు గ్రామానికి చెందిన మాకిరెడ్డి రాంబాబు (40), అలాగే విశాఖలోని సంజయ్ గాంధీ నగర్‌కు చెందిన మోదిని సత్య హేమ సుబ్రహ్మణ్యమూర్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా అక్రమంగా బెట్టింగ్ నిర్వహిస్తూ భారీ మొత్తాల్లో లావాదేవీలు జరిపినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితుల వద్ద నుంచి ఉపయోగించిన సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నామని సైబర్ క్రైం అధికారులు వెల్లడించారు. ఈ పరికరాల్లోని డేటాను ఫోరెన్సిక్ పరిశీలనకు పంపించి, బెట్టింగ్ నెట్‌వర్క్‌కు సంబంధించిన మరిన్ని కీలక ఆధారాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొంతమందిని గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలను ముమ్మరం చేసినట్లు సీపీ శంఖబ్రత బాగ్చీ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన బెట్టింగ్ ముఠాలపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదేవిధంగా, ప్రజలు ఎవ్వరూ కూడా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడకూడదని, ఇటువంటి అక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# నార్త్ సబ్ డివిజన్ పరిధిలో కోడి పందాలు, జూదం ఆడితే కఠిన చర్యలు ఉంటాయి

## నార్త్ ఏసీపీ అప్పలరాజు వెల్లడి



**మధురవాడ, జనవరి 09, మేజర్‌న్యూస్:** నార్త్ సబ్ డివిజన్ పరిధిలో కోడిపందాలు, పేకాట, జూదం వంటి కార్యక్రమాలు నిర్వహణకు అనుమతులు లేవని నార్త్ ఏసీపీ అప్పలరాజు స్పష్టం చేసారు. పందెం రాయులకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. హిందువులకు అతి పెద్ద పండుగ సంక్రాంతి సందర్భంగా పందాలు నిర్వహిస్తుంటారని అటువంటి వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతేకాకుండా బహిరంగంగా పేకాట, గుల్లాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని ఆయన పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా బహిరంగంగా మద్యం సేవించి, రోడ్లపై ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నార్త్ సబ్ డివిజన్ పరిధి రూరల్ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా చక్కని వాతావరణంలో పండగలు జరుపుకోవాలని ఆయన సూచించారు. గ్రామాలలో బెల్ట్ దుకానాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే సిపి ఆదేశాలు మేరకు పండగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్పెషల్ గా టీమ్ లు కూడా వేయడం జరిగిందని తెలియజేశారు. నార్త్ సబ్ డివిజన్ పరిధి నాలుగు పోలీస్ స్టేషన్ లలో పోలీసులు జల్లెడ పడుతున్నారని వెల్లడించారు. పండుగ సందర్భంగా ఊరులు వెళ్ళేవారు ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. వీలైనంతవరకు సీసీ కెమెరాలు అమర్చుకోవాలనిఎక్కువ స్టోరేజ్ వాటిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని సూచించారు.

# ఆనందపురం మండలాల్లో విచ్చలవిడిగా మద్యం!

- దాబా,రెస్టారెంట్లలో ఏరులై పారుతున్న అక్రమ మద్యం!!
- దాబా ల్లో బహిరంగంగా అమ్మకాలు
- అవినీతి మత్తులో,ఎక్సైజ్, లోకల్ పోలీసులు?






**ఆనందపురం, జనవరి 09, మేజర్‌న్యూస్:** విశాఖ పోలీసు కమిషనర్ పదేపదే చెబుతున్న అనందపురం అధికారుల కు చెవ్వికి ఎక్కడాం లేదు. అక్రమ మద్యం,బెల్ట్ దుకాణాల పై చర్యలు తీసుకుమన్న సీపీ ఆదేశాలు బేఖాతర్ చేస్తూ తుంగలోకి తొక్కుతున్నారు. దీనితో మండలం మొత్తం మీద అక్రమ మద్యం తో మందుబాబులకు కిక్కు రేపుతోంది. తాజాగా ఆనందపురం మండలం లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతుండటం చర్చనీయాంసంగా మారింది. మండలంలో ఉన్నటువంటి దాబా, రెస్టారెంట్లలో మద్యం ఏరులై పాడుతుందని స్థానికులు వాపోతున్నారు. మరీ ముఖ్యంగా దాబా, రెస్టారెంట్లలో మద్యం సేవించడానికి అనుమతి లేకపోయినా, పోలీసుల అండదండలతో హెూటల్స్ యజమానులు నచ్చినట్టు వ్యాపారం చేసుకుంటున్నారు. కుటుంబాలతో హెూటల్స్ కి వచ్చి ప్రశాంతంగా భోజనం చేసే వెసులుబాటు కూడా లేకుండా, ఈ మందు బాబులకు పర్మిషన్ ఇవ్వడం వలన ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. కుటుంబాలతో హెూటల్స్ కి వచ్చే వాళ్ళకి తినే సమయంలో ఈ మధ్యం బాటిల్స్ మధ్య తినాలంటే ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంటుంది. అనుమతులు లేకుండా ఇలా దాబా, హెూటల్స్ లో మద్యం సేవించడానికి వెసులుబాటు కల్పిస్తున్న యాజమాన్యాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పోలీసులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డు పక్కన ఎవరైనా ఒక వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా బహిరంగంగా మద్యం సేవిస్తే, కేసులు పెట్టే పోలీసులు ఇంత బహిరంగంగా దాబా, హెూటల్స్ లో మందుబాబులు దర్శనం ఇస్తున్నప్పటికీ పోలీసులు చూసి చూడనట్లు వదిలేయడం ఒక ఇంత ఆశ్చర్యానికి గురయ్యే పరిస్థితి నెలకొంది. ఇలా దాబా హెూటల్స్ లో బహిరంగంగా మద్యం సేవించి, కొన్ని సందర్భాలలో ఒకరిపై ఒకరు దాడి చేసుకొని, హెూటల్స్ కు వస్తున్న సామాన్యులను తీవ్ర భయభ్రాంతులకు గురి చేసే పరిస్థితిని తీసుకొస్తున్నారు. దాబా, హెూటల్స్ లో ఇంత దారుణాలు జరుగుతున్న స్థానిక పోలీసులు మాత్రం కాసులకు కక్కుర్తి పడి కళ్ళు మూసుకొని, చూసి చూడనట్లు వదిలేస్తున్నారని స్థానికంగా ఉన్న ప్రజలు వాపోతున్నారు. ఇలా బహిరంగంగా మద్యం సేవించడం ఒక్కటే కాకుండా, ఆనందపురం మండలంలో ఉన్నటువంటి చివరి ప్రాంతాలలో జరుగుతున్న చాలా అసాంఘిక కార్యకలాపాలను కూడా పోలీసులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. కనీసం రాబోయే పండగ రోజుల్లోనైనా ఆనందపురం పోలీసులు స్థానికంగా ఉన్న దాబా, హెూటల్స్ పై దృష్టి పెట్టి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# గూగుల్ డేటా సెంటర్ భూసేకరణలో ఎస్సీ రైతులకు అన్యాయం

- కలెక్టర్ జోక్యం చేసుకుని తక్షణమే న్యాయం చేయాలి

**- గుండు అప్పలరాజు**



**అనందపురం, జనవరి 09, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం తర్లవాడ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న గూగుల్ డేటా సెంటర్ కోసం జరుగుతున్న భూసేకరణ ప్రక్రియలో పేద ఎస్సీ రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్, విజిల్ బ్లోయర్ గుండు అప్పలరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విశాఖ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తరతరాలుగా అదే భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఎస్సీ రైతులను ఉద్దేశపూర్వకంగా భూసేకరణ ప్రక్రియ నుంచి తప్పిస్తున్నారని ఆరోపించారు. అర్హులైన రైతులను '4సి' రికార్డు హెూల్డర్లుగా గుర్తించకుండా వివక్ష చూపుతున్నారని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు జమాబందీ కార్యక్రమాన్ని నిలిపివేయడం వల్ల రైతుల పేర్లు అధికారిక రికార్డుల్లో నవీకరించబడలేదని, ఇది రైతుల తప్పు కాదని స్పష్టం చేశారు. ఈ పరిపాలనా వైఫల్యాన్ని కారణంగా చూపి పేద రైతులకు పరిహారం నిరాకరించడం తీవ్ర అన్యాయమని ఆయన అన్నారు. సాగులో ఉన్న ప్రతి రైతును గుర్తించి, వారందరినీ '4సి' రికార్డు పరిధిలోకి తీసుకువచ్చి సముచితమైన పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో పేదల హక్కులను కాలరాయడం సరికాదని, సామాజిక న్యాయం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. ప్రభుత్వంపై మరియు జిల్లా యంత్రాంగంపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని కాపాడేందుకు జిల్లా కలెక్టర్ వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని మూడు రోజుల్లోగా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని గుండు అప్పలరాజు విజ్ఞప్తి చేశారు. రైతుల జీవనాధారం ప్రశ్నార్థకంగా మారిన ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించాలని ఆయన కోరారు.

# విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా వివేకానంద జయంతి



**విశాఖపట్నం, జనవరి 09, మేజర్‌న్యూస్:** స్థానిక నరవ విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల(అటానమస్)లో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.వి. ప్రదీప్ వర్మ మాట్లాడుతూ, నేటి యువత స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆయన సిద్ధాంతాలను అనుసరిస్తూ, సమాజం పట్ల బాధ్యత, సామాజిక స్పృహ కలిగి ఉండాలని ఉద్బోధించారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, సామాజిక అంశాలపై కూడా అవగాహన పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా కళాశాల భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (రేంజర్స్ అండ్ రోవర్స్) విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కోఆర్డినేటర్ ఎం. సుదీప్తి ఆధ్వర్యంలో వారు నిర్వహించిన పరేడ్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో సుబ్బరాజు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ప్రసాద్, సీఎస్ఈ విభాగాధిపతి డా. కె. తేజశ్విని, డా. లలిత కుమారి, వివిధ విభాగాల అధిపతులు, ఇంజనీరింగ్,పాలిటెక్నిక్ విద్యార్థినీ విద్యార్థులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.